

కష్టంలో తోడుగా.. నష్టంలో చేదోడుగా..



- తక్కువ సమయంలో వైపరీత్యాన్ని దాటేశాం
- ఏకంగా 15 రోజుల్లోనే పరిహారం అందజేత
- ఈనెల 30లోగా చివరి బాధితుడికీ సాయం
- ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటన

ఈనాడు డిజిటల్, అమరావతి

"భారీ వర్షాలు.. వరదలకు అనేక ప్రాంతాలు నీటమునిగాయి. బుడమేరు ముంచెత్తి.. విజయవాడ అతలాకుతలమైంది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు ఏకమయ్యారు. ఉద్యమంలా అంతా కదిలారు. దీంతో 10 రోజుల్లోనే విపత్తు నుంచి బయటపడగలిగాం."

\- ముఖ్యమంత్రి చంద్రబాబు

ఎన్టీఆర్ కలెక్టరేట్‌లో బుధవారం వరద బాధితులకు పరిహారం విడుదల చేశారు. అనంతరం మీడియాతో చంద్రబాబు మాట్లాడారు. రాష్ట్రంలో అత్యధికంగా 32 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైతే.. ఒక్క విజయవాడలోనే 42 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. బుడమేరు కట్టలన్నీ గత ప్రభుత్వంలో ఆక్రమణలకు గురవడంతో వరద ఉద్ధృతికి గండ్లు పడ్డాయి. ఫలితంగా నగరం నీటమునిగిందన్నారు.

నగరంలోనే అధిక నష్టం..

చరిత్రలో విజయవాడకు ఎప్పుడూ రాని వరద ముంచెత్తింది. బుడమేరుకు గండ్లు పడడంతో నగరంలోనే అధిక నష్టం జరిగింది. అనేక ఇళ్లు, గృహోపకరణాలు, వాహనాలు, వ్యాపార సముదాయాలు, పంటలకు తీవ్రనష్టం వాటిల్లిందన్నారు. వరద తగ్గిన 15 రోజుల్లోనే నష్టాన్ని అంచనా వేసి, పరిహారాన్ని అందించామన్నారు. దేశంలో ఇప్పటి వరకు ఏ ప్రభుత్వమూ ఎన్నడూ ఇవ్వనంత పరిహారాన్ని అందించామన్నారు. స్వచ్ఛంద సంస్థలు, బ్యాంకులు, ప్రైవేటు ఏజెన్సీల ద్వారా బాధితులకు రుణాలు, గృహోపకరణాల మరమ్మతులు, వాహనాల ఇన్సూరెన్సు క్లెయిమ్‌లు చేశామన్నారు. నగరంలో కొత్తగా 18 వేలు దరఖాస్తులు వచ్చాయనీ, వాటిలో 5 వేల దరఖాస్తుల వరకు నకిలీవన్నారు. మిగిలినవి పునఃపరిశీలించి పరిహారాన్ని అందిస్తామన్నారు. చిన్నచిన్న సమస్యలను ఈ నెల 30వ తేదీ లోగా పరిష్కరిస్తామన్నారు.

జిల్లాకు సీఎం విడుదల చేసిన నష్టపరిహారం వివరాలు..

	ఎన్ని	ఒక్కోదానికి (రూ.వేలు)	పరిహారం (రూ.కోట్లు)
మొత్తం ఇళ్లు	78,558		
గ్రౌండ్ ఫ్లోర్	64,799	25	161.99
మొదటి అంతస్తు, ఆపైన	13,759	10	13.76
ద్విచక్ర వాహనాలు	44,402	3	13.22
ఆటోలు	4,348	10	4.34
చనిపోయిన పశుసంపద, మనుషులకు			6.83
వ్యవసాయ పంటలు హెక్టార్లు	1,12,345	25	278
హార్టికల్చర్ (హెక్టార్లు)	9,236	35	32.67
తోపుడు బళ్లు	1,243	20	2.48
కిరాణా షాపులు, హోటళ్లు	5,181	25	12.97
చిన్నతరహా పరిశ్రమలు	2,500	50	12.50
మధ్య తరహా పరిశ్రమలు	469	రూ.లక్ష	4.69
పెద్ద తరహా పరిశ్రమలు	197	1.5లక్ష	2.95



కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు. పక్కన మంత్రులు నాదెండ్ల మనోహర్, అనగాని సత్యప్రసాద్, పొంగూరు నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్, మంత్రులు సత్యకుమార్, పయ్యావుల కేశవ్, వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి



కలెక్టరేట్ వద్ద సీఎం అభివాదం

యంత్రాంగం కృషి భేష్

వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు ప్రభుత్వ పరంగా సేవలందించడంతో జిల్లా యంత్రాంగం సమర్థంగా పని చేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. వరద బాధితులకు నష్టపరిహారం అందించేందుకు జిల్లా కలెక్టరేట్‌కు వచ్చిన ముఖ్యమంత్రి బ్యాంకింగ్, బీమా సంస్థల ప్రతినిధులతో పాటు ఎన్యూమరేషన్‌లో భాగమైన జిల్లా అధికారులతో మాట్లాడారు. అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంగా నష్ట గణన వేసేలా సమర్థంగా పనిచేసిన కలెక్టర్ సృజనను ప్రత్యేకంగా అభినందించారు.

కన్నబిడ్డలా చూసుకున్నారు..

\- సమీరున్నీసా, రామలింగేశ్వర నగర్, విజయవాడ

మేం రామలింగేశ్వర నగర్‌లో ఉంటాం. మా కాలనీకి వరదొచ్చిన మొదటి రోజు చాలా ఇబ్బంది పడ్డాం. రాత్రంతా నిద్రలేకుండా గడిపాం. తర్వాత రోజు పునరావాస కేంద్రానికి తరలించారు. అక్కడ మూడు పూటలా నాణ్యమైన భోజనం పెట్టారు. కన్నబిడ్డలా చూసుకున్నారు. వరదకు ఇంట్లో వస్తువులన్నీ దెబ్బతిన్నాయి. ప్రభుత్వం ప్రకటించిన ఈ రూ.25వేలు ఆర్థిక సహాయంతో వస్తువులన్నీ సమకూర్చుకుంటాం. సీఎంకు రుణపడి ఉంటాం.

మళ్లీ దుకాణం ప్రారంభిస్తా



\- మహ్మద్ రఫీ, కిరాణా షాపు, కండ్రిక

మా ఇంట్లో నలుగురం ఉంటాం. మాకు కిరాణా దుకాణమే జీవనాధారం. రాత్రికి రాత్రి వరద ముంచెత్తింది. ఇల్లు.. దుకాణం నీటమునిగాయి. వరద ఉన్నన్ని రోజులూ.. ఆహారానికి కొరత లేకుండా ఇచ్చారు. పడవపైన సీఎం పర్యటించి మా సమస్యలు తెలుసుకున్నారు. కిరాణా దుకాణానికి రూ.5 వేలు వస్తుందనుకున్నా. ఊహించిన దాని కంటే.. ఎక్కువగా రూ.25 వేలు సాయం చేశారు. దీంతో దుకాణాన్ని మళ్లీ ప్రారంభిస్తాను.

ప్రభుత్వ అన్ని విధాలుగా ఆదుకుంది

\- సాపావతి కుమారి, రామలింగేశ్వరనగర్, విజయవాడ



మా ప్రాంతంలో మూడు రోజులు వరద నిల్వ ఉంది. పడవల ద్వారా ఆహారం, మంచి నీరు సంవృద్ధిగా అందించారు. వరద నుంచి తేరుకున్నాక కూడా బియ్యం, నిత్యావసరాలు పంపిణీ చేశారు. ఇంట్లో సామగ్రి తడిచి పాడయ్యాయి. ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ దృష్టికి మా సమస్యలు తీసుకెళ్లాం. అధికారులు వచ్చి ఇంటిని పరిశీలించారు. రూ.25 వేలు ఇస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించడం ఆనందంగా ఉంది. ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకుంది.

కొండ పైనుంచి దిగే.. మార్గాలు సిద్ధం

- శివాలయం మెట్ల పక్కనే భారీగా తాత్కాలిక ఏర్పాట్లు

ఈనాడు, అమరావతి

ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలకు మరో వారం రోజులే ఉండడంతో.. నిర్వహణ ఏర్పాట్లు త్వరితగతిన సాగుతున్నాయి. భక్తులు కొండ దిగువ నుంచి ఐదు లైన్లలో దర్శనాలకు వెళ్లి.. తిరిగి కిందకు దిగేందుకు రెండు మూడు మార్గాలను ఈసారి వినియోగించాలని భావిస్తున్నారు. ఈసారి శివాలయం మెట్ల మార్గం లేకపోవడంతో.. ప్రధానంగా దిగే మార్గాలపైనే దృష్టిసారించారు. ఈ నేపథ్యంలోనే శివాలయం మెట్ల మార్గం పక్కనే తాత్కాలిక మెట్ల మార్గాన్ని సిద్ధం చేశారు. విశాలంగా ఉండేలా.. భారీ ఇనుప మెట్ల మార్గాన్ని భక్తుల కోసం ఏర్పాటు చేశారు. ఈ మార్గాన్ని నగర పోలీసు కమిషనర్ రాజశేఖరబాబు బుధవారం పరిశీలించి.. సంతృప్తి వ్యక్తం చేశారు. దీనితో పాటు మహామండపం ర్యాంప్, మెట్ల మార్గాలు కూడా భక్తులు దిగేందుకు వాడనున్నట్టు ఈవో రామారావు వెల్లడించారు.

శరవేగంగా...

ఘాట్‌రోడ్డులో ప్రస్తుతం క్యూలైన్ల పనులు చేపడుతున్నారు. టోల్‌గేట్ దాటాక మొదటి మలుపు వద్ద రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తయింది. క్యూలైన్లు, వాటిపైన రెయిన్‌ప్రూఫ్ పైకప్పు, ప్రసాదాలు, టిక్కెట్ కౌంటర్లు, వైద్యారోగ్యశాఖ సహా అన్ని విభాగాలు సేవలు అందించేలా షామియానాల ఏర్పాటు, కేశఖండనశాల, స్నానాల ఘాట్లలో సౌకర్యాలు చేపడుతున్నారు. రాష్ట్ర దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ సత్యనారాయణ దుర్గగుడిలో దసరా ఉత్సవాల ఏర్పాట్లపై బుధవారం సమీక్షించారు. ప్రధానంగా ఇంజినీరింగ్ పనులు, ఘాట్‌రోడ్డులో సౌకర్యాలు, ప్రముఖులు, దివ్యాంగులు, వృద్ధుల దర్శనాలకు ప్రత్యేక సమయం కేటాయింపు, ఉభయదాతలకు వాహనాల ఏర్పాటు, ఆలయ అలంకరణ, లైటింగ్, కౌంటర్లు, ఉచిత ప్రసాదం, అన్నదానం, పది రోజులు భక్తులకు సరిపడా ప్రసాదాల విక్రయాలు, నిరుడు ఇబ్బందులు అధిగమించాల్సిన చర్యలను సమీక్షించారు. పనుల పురోగతిపై.. ఈవో రామారావు, ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఉత్సవాల్లో ఏటా ప్రధానంగా ఎదురయ్యే సమస్య వీఐపీ, వీవీఐపీల రాకపోకలే. పెద్ద సంఖ్యలో కార్లలో ఘాట్ రోడ్డుపైకి ప్రముఖులు అన్ని వేళల్లా వచ్చేస్తుండడంతో సాధారణ భక్తుల దర్శనాలకు తీవ్ర ఆటంకాలు ఎదురవుతున్నాయి. దసరా తొమ్మిది రోజులు. . ప్రధాన ఆలయం చుట్టుపక్కల, మెట్ల మార్గాల్లో సిఫార్సులతో వచ్చేవారు, ప్రముఖుల రద్దీ విపరీతంగా ఉంటుంది. దీంతో సాధారణ క్యూలైన్లలో భక్తుల దర్శనాలు ఆలస్యం అవుతుంటాయి. అందుకే ఈసారి అలా జరగకుండా ప్రముఖులకు ఉదయం 8-10 గంటలు, మధ్యాహ్నం 2-4గంటల మధ్యలోనే దర్శనాలకు రావాలని ప్రత్యేక సమయాన్ని కేటాయిస్తున్నారు. దివ్యాంగులు, వృద్ధులకు కూడా సాయంత్రం 04-05 గంటల మధ్యలోనే ప్రత్యేక దర్శనాలకు అనుమతించాలని ప్రాథమికంగా నిర్ధరించారు. దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాల ముందు నిర్వహించబోయే సమావేశంలో ఈ ప్రత్యేక సమయాలపై తుది నిర్ణయం తీసుకోనున్నారు.



దుర్గాఘాట్‌లో బుధవారం రాత్రి నిర్వహించిన నదీ హారతి

నిత్య హారతుల ట్రయల్ రన్..

దుర్గాఘాట్‌లోనే ఈసారి నదీ హారతులు కొనసాగించనున్నారు. ఇప్పటికే ఘాట్‌లో పంట్‌లపై నవ హారతుల ట్రయల్‌రన్‌ను నిత్యం కొనసాగిస్తున్నారు. నగరానికి సమీపంలోనే ఘాట్ ఉండడంతో ఆలయానికి నిత్యం తరలివచ్చే వేల మంది భక్తులు వీక్షించే వీలుందనీ, ఇక్కడే హారతులను నిర్వహించాలని నిర్ణయించారు. ఇబ్రహీంపట్నం పవిత్ర సంగమం ప్రాంతంలో కృష్ణా, గోదావరి నదులు కలిసే ప్రాంతంలో గతంలో హారతులు వైభవంగా నిర్వహించారు. ఇప్పుడు కూడా అక్కడే నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని తొలుత భావించారు. కానీ.. అక్కడ పూర్తి ఏర్పాట్లు చేసే వరకు దుర్గాఘాట్‌లోనే కొనసాగించాలని నిర్ణయించారు. ఉత్సవాల తొలి రోజున అక్టోబరు 03 నుంచే పూర్తిస్థాయిలో దుర్గాఘాట్‌లో నదీ హారతి ఆరంభం కానుంది. హారతులను తిలకించేందుకు దసరాల్లో భక్తులను అనుమతించాలా? లేదా అనే దానిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.

'విజయ' ఛైర్మన్ చలసానికి పదవీ గండం..!



- రాజీనామా చేయాలని అధిష్ఠానం ఆదేశం
- డెయిరీ పాలకవర్గ సభ్యుల మల్లాగుల్లాలు

ఈనాడు, అమరావతి
\- న్యూస్‌టుడే హనుమాన్ జంక్షన్

కృష్ణా జిల్లా పాల ఉత్పత్తిదారుల సంఘం.. విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులుకు పదవీ గండం ఏర్పడింది. ఆయన స్థానంలో మరొకరికి అవకాశం ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించినట్లు తెలిసింది. దీంతో డెయిరీ ఛైర్మన్ చలసానిని రాజీనామా చేయాలని సూచించినట్లు సమాచారం. అధిష్ఠానం నిర్ణయం ప్రకారం రాజీనామా చేసి పదవి నుంచి వైదొలగాలని ఎంపీ కేశినేని చిన్ని.. చలసానికి తెలియజేశారు. దీంతో విజయ డెయిరీ పాలకవర్గంలో కలకలం రేగింది. దీనిపై బాపులపాడు మండలం వీరవల్లిలోని పాల కర్మాగారంలో బుధవారం పాలకవర్గ అత్యవసర భేటీ నిర్వహించారు. దీనిలో అత్యధిక సభ్యులు సీఎం చంద్రబాబును కలిసి విన్నవించాలనీ, ఆయన నిర్ణయం ప్రకారం ముందుకు వెళదామని నిర్ణయించినట్లు తెలిసింది. ఒక దశలో రాజీనామాకు సిద్ధపడిన ఆంజనేయులును డైరెక్టర్లు వారించినట్లు తెలుస్తుండగా.. అసలు డైరెక్టర్ల మద్దతు ఉన్నందున రాజీనామా చేయాల్సిన పనిలేదని కొందరు పేర్కొన్నట్లు తెలిసింది. విజయ డెయిరీ ఛైర్మన్‌గా చలసాని అయిదేళ్లుగా కొనసాగుతున్నారు. అంతకు ముందు రెండేళ్లు డైరెక్టర్‌గా ఉన్నారు.

ఎమ్మెల్యేతో విభేదాలా..?



ఇటీవల గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఛైర్మన్‌పై ఆరోపణలు చేసిన నేపథ్యంలో ప్రస్తుతం రాజీనామా వ్యవహారం తెదేపాలో చర్చనీయాంశంగా మారింది. తనపై ప్రతికూల వార్తలు రాయించారని (ఈనాడులో కాదు) చలసానిపై ఎమ్మెల్యే యార్లగడ్డ పత్రికా సమావేశం పెట్టి మరీ ఆరోపించారు. దీనికి చలసాని సమాధానం ఇస్తూ.. తనకు ఏమాత్రం సంబంధం లేదని వివరణ ఇచ్చారు. ఈ పంచాయతీ అధినేత చంద్రబాబు దృష్టికి వెళ్లింది. యువనేత లోకేశ్ సీరియస్ అయ్యారని తెలిసింది. ఇటీవల ఉమ్మడి కృష్ణా జిల్లా ఎమ్మెల్యేలు ఎంపీ చిన్ని ఇంట సమావేశమై పలు అంశాలతోపాటు.. విజయ డెయిరీ అంశమూ చర్చించినట్లు తెలిసింది. దీనిపై పార్టీకి నివేదించడం ఆ మేరకు పదవి నుంచి వైదొలగాలని ఆదేశాలు రావడం జరిగాయి.



తటస్థంగా ఉండడమేనా..?

గత అయిదేళ్లలో చలసాని తెదేపా కార్యక్రమాలకు దూరంగా ఉంటూ తటస్థంగా వ్యవహరించారనేది ప్రధాన ఆరోపణ. గన్నవరం నియోజకవర్గ నేతగా ఆయన పార్టీ శ్రేణులను నడిపించడంలో క్రియాశీలకంగా వ్యవహరించలేదనే ఫిర్యాదులు ఉన్నాయి. లోకేశ్ పాదయాత్ర గన్నవరం మీదుగా వెళ్లినా.. చలసాని పాల్గొనలేదనేది శ్రేణుల ఫిర్యాదు. చంద్రబాబు సతీమణి భువనేశ్వరిపై ప్రేలాపనల వేళా క్రియాశీలకంగా గళం వినిపించలేదనే ఆరోపణ ఉంది. వీటిని ఆయన ఖండిస్తున్నారు. పార్టీ కోసం పనిచేశాననీ.. అమూల్ సంస్థను ఢీ కొట్టి విజయ డెయిరీని నిలబెట్టానని చెబుతున్నారు. వీరవల్లి వద్ద రూ.200 కోట్లు పెట్టుబడితో కొత్త మిల్క్ ప్రాజెక్టు చేపట్టామనీ, దానికి వైకాపా ప్రభుత్వం నుంచి ఆటంకాలు రాకుండా పోరాడానని చెబుతున్నారు. తాను వచ్చే నాటికి రూ.600 కోట్లు టర్నోవర్ ఉన్న మిల్క్ ప్రాజెక్టును నేడు రూ.వెయ్యి కోట్లకు చేర్చామని అంటున్నారు. మండవ జానకి రామయ్య తర్వాత చలసానికి డెయిరీ ఛైర్మన్‌గా అవకాశం ఇచ్చారు. మండవ రాజీనామా కూడా నాటకీయ పరిణామాల మధ్య జరిగింది.

డైరెక్టర్ల నియామకం..!

పాలకవర్గంలో ఇటీవల ఖాళీ అయిన మూడు డైరెక్టర్ల పదవుల నియామకమూ వివాదస్పదమైంది. ఎన్నిక నిర్వహించగా అధిష్ఠానం సూచన మేరకు ఎవరూ నామినేషన్ వేయకపోవడంతో ఎన్నిక రద్దయింది. అయితే పాలకవర్గ సమావేశం రెండుసార్లు వాయిదా పడింది. మూడోసారి డైరెక్టర్ల నియామకం చేపట్టాలని నూజివీడు, గుడివాడ, పెనమలూరు ఎమ్మెల్యేల సిఫార్సుతో ముగ్గురు తెదేపా నాయకులను డైరెక్టర్లుగా ఎన్నుకొన్నారు. అధిష్ఠానం అనుమతి లేకుండా నియమించారనే ఫిర్యాదు ఉంది. దీనిపై కూడా పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.

దాసరి బాలవర్ధనరావు..?

కొత్త ఛైర్మన్‌గా దాసరి బాలవర్ధనరావుకు అవకాశం ఇవ్వాలని పార్టీ నిర్ణయించినట్లు సమాచారం. అయితే.. సీఎంను కలిసి తననే కొనసాగించాలని చలసాని, పాలకవర్గ సభ్యులు కోరాలని నిర్ణయించారు. సీఎం కరుణిస్తే.. చలసాని కొనసాగుతారు. లేకపోతే డైరెక్టర్లలో ఒకరైన బాలవర్ధనరావుకు అవకాశం లభించనుంది.

బీమా లోక్ అదాలత్

అక్టోబరు 1 నుంచి 7 వరకు నిర్వహణ

ఈనాడు, అమరావతి: వరదలతో దెబ్బతిన్న వాహనాల బీమా క్లెయిమ్‌ల సత్వర పరిష్కారానికి వచ్చే నెల 1 నుంచి 7వ తేదీ వరకు విజయవాడలో బీమా లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి (జిల్లా అండ్ సెషన్స్ జడ్జి) ఎం.బబిత తెలిపారు. రాష్ట్ర సచివాలయం సమీపంలో ఉన్న న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో బీమా కంపెనీలు, ఆటో మొబైల్ బాడీ షాప్స్, ఆటో డ్రైవర్ల సంఘాల ప్రతినిధులతో బుధవారం సమావేశం నిర్వహించారు. బబిత మాట్లాడుతూ.. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ప్యాట్రన్ ఇన్ చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, కార్యనిర్వాహక అధ్యక్షులు జస్టిస్ జి.నరేందర్ ఆదేశాలతో అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విజయవాడలోని న్యాయస్థానాల సముదాయంలో అదాలత్ జరుగుతుందని వెల్లడించారు. బీమా క్లెయిమ్‌లు, వాహన మరమ్మతుల విషయంలో సమస్యలుంటే పరిష్కారానికి జాతీయ టోల్ ఫ్రీ నంబరు 15100కు ఫోన్ చేసి, ఉచిత న్యాయ సేవలు పొందొచ్చని తెలిపారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఉప కార్యదర్శి డాక్టర్ హెచ్.అమర రంగేశ్వరరావు మాట్లాడుతూ బీమా క్లెయిమ్‌ల పరిష్కారానికి లోక్‌అదాలత్ సరైన వేదిక అని తెలిపారు.

అక్టోబరు 3 నుంచి దసరా ప్రత్యేక బస్సులు

13 రోజుల పాటు తిరగనున్న సర్వీసులు ◆ మొత్తం 964 తిప్పేలా ఆర్టీసీ ప్రణాళిక

ఈనాడు, అమరావతి

దసరా ఉత్సవాలకు ఆర్టీసీ సిద్ధమవుతోంది. రద్దీకి తగ్గట్లుగా సర్వీసులు నడిపేందుకు సంస్థ ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసింది. కనకదుర్గమ్మ శరన్నవరాత్రి ఉత్సవాలు వచ్చే నెల 3 నుంచి 12 వరకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో వివిధ ప్రాంతాల నుంచి విజయవాడకు రాకపోకలు సాగించేందుకు.. అమ్మవారి దర్శనార్థం పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. ఇదే సమయంలో పాఠశాలలు, కళాశాలలకు పండగ సెలవులు ఉన్నందున ఊళ్లకు వెళ్లే వారు ఎక్కువగా ఉంటారు. దీంతో పండగకు ఉండే ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అక్టోబరు 3 నుంచి 15 వరకు 13 రోజులపాటు ప్రత్యేక బస్సులు నడపనున్నారు.

విజయవాడ - హైదరాబాద్ అత్యధికం...

ఈ ఏడాది అన్ని మార్గాల్లో కంటే హైదరాబాద్‌కు అత్యధికంగా 353 తిప్పనున్నారు. ఈ రూట్‌లోనే ఎక్కువ డిమాండ్ ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. భాగ్యనగరంలో విద్య, ఉద్యోగాల నిమిత్తం ఉంటున్న జిల్లావాసుల సౌకర్యార్థం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆతర్వాత రాజమహేంద్రవరం మార్గంలో తిరుగుతాయి. తొలి మూడు రోజులు 37 సర్వీసులు చొప్పున నడుపుతారు. మూలా నక్షత్రం.. 9వ తేదీన అమ్మవారి దర్శనానికి సుమారు 2.5 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా. ఈ నేపథ్యంలో ముందు రోజు నుంచి బస్సుల సంఖ్యను గణనీయంగా పెంచి 9న.. 105, 10న.. 117, 11న.. 128 తిప్పనున్నారు. పండగ తర్వాత రోజు ఆదివారం రావడంతో 13న 128, 14న.. 103 సర్వీసులు నడపాలని నిర్ణయానికి వచ్చారు.

ఈ ఏడాది రూట్ల వారీగా దసరా బస్సుల ప్రణాళిక

మార్గం	బస్సులు
హైదరాబాద్	353
రాజమహేంద్రవరం	241
విశాఖపట్నం	90
బెంగళూరు	14
చెన్నై	22
ఇతర ప్రాంతాలు	244
మొత్తం	964




గత ఏడాది రూ.2.35 కోట్ల ఆదాయం

2023లో దసరా ప్రత్యేక సర్వీసుల ద్వారా రూ.2.35 కోట్ల ఆదాయం సమకూరింది. కొవిడ్ తర్వాత ఇంత ఆదాయం రావడం ఇదే మొదటిసారి. మొత్తం 959 బస్సులు 5.30 లక్షల కి.మీ మేర తిప్పారు. కి.మీకు రూ.44.36 మేర రాబడి వచ్చింది. ఓఆర్ 66 శాతం నమోదైంది. హైదరాబాద్ - విజయవాడ మార్గంలో నడిచిన సర్వీసుల ద్వారా గరిష్ఠంగా రూ.1.08 కోట్ల ఆదాయం దక్కింది. ఆతర్వాత విశాఖపట్నం రూట్‌లో రూ.75.52 లక్షల మేర రాబడి వచ్చింది. 2021లో రూ.1.45 కోట్లు, 2022లో రూ.2.10 కోట్లు ప్రత్యేక సర్వీసుల ద్వారా ఆర్టీసీకి సమకూరింది.

వాహనాల బీమా క్లెయిమ్‌ల పరిష్కారం వేగవంతం

ఈనాడు డిజిటల్, అమరావతి: ముంపు ప్రాంతాల్లో వాహనాల మరమ్మతులు, బీమా క్లెయిమ్‌ల వివరాల గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు.. రవాణా శాఖ కమిషనర్ ఎం.కె.సిన్హాను ఆడిగారు. అధిక శాతం మరమ్మతులు ఇంకా చేయాల్సి ఉండటంతో ఈనెల ఆఖరుకు పూర్తి చేయాలని సూచించారు. దీంతో రవాణా శాఖ అధికారులు ఉరుకులు పరుగులు పెట్టారు. బుధవారం సాయంత్రం నగరంలోని రవాణా శాఖ కార్యాలయంలో బీమా కంపెనీల ప్రతినిధులు, సిబ్బందితో సిన్హా సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకు పరిష్కారం కాని క్లెయిమ్‌లను ఈనెల 29కి పూర్తి చేయాలని ఆదేశించారు.

రవాణారంగ సమస్యలు పరిష్కరించండి


మనీష్‌కుమార్ సిన్హాతో ఎంపీ కేశినేని శివనాథ్, ప్రతినిధులు ఈశ్వరరావు, రాజా, సత్యనారాయణ తదితరులు

సూర్యారావుపేట, విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: రవాణా రంగంలోని సమస్యలు పరిష్కరించి లారీ యజమానులను ఆదుకోవాలని విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని శివనాథ్.. రవాణాశాఖ కమిషనర్ మనీష్‌కుమార్ సిన్హాను కోరారు. బుధవారం ఆయన కమిషనర్ కార్యాలయానికి వెళ్లి, సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. దీనిపై మనీష్‌కుమార్ సిన్హా స్పందించారు. తమ పరిధిలోని సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ఇతర సమస్యలను సంబంధిత శాఖకు పంపిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ లారీ యజమానుల సంఘం ప్రధాన కార్యదర్శి వై.వి.ఈశ్వరరావు, కృష్ణాజిల్లా లారీ యజమానుల సంఘం అధ్యక్షుడు నాగమోతు రాజా, ప్రధాన కార్యదర్శి అల్లాడ వీర వెంకట సత్యనారాయణ, కృష్ణాజిల్లా ట్రైలర్స్ అసోసియేషన్ కార్యదర్శి సూరపనేని సురేష్, ఫౌండేషన్ కోశాధికారి అనుమకొండ హరి వెంకట సురేష్, సహాయ కార్యదర్శి వల్లెవాయి కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

చిరువ్యాపారులకు 30 శాతం నగదు బయానాగా ఇవ్వాలి

ఈనాడు డిజిటల్, అమరావతి: బుడమేరు ముంపు ప్రాంగణంలో విజయవాడలో వందల మంది చిరువ్యాపారులు తీవ్రంగా నష్టపోయారు. వారిని ఆదుకునేందుకు ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ ఇన్సూరెన్స్ కంపెనీల ద్వారా 30 శాతం నగదు అడ్వాన్స్‌గా ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించినట్లు ఎంపీ కేశినేని చిన్ని పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో వరద బాధితులకు సీఎం నష్టపరిహారం విడుదల చేసిన అనంతరం ఆయన ఎంపీ మీడియాతో మాట్లాడారు. చిరువ్యాపారులను ఆదుకునేందుకు ఇన్సూరెన్స్ కంపెనీలు.. బ్యాంకుల అధికారులతో ముఖ్యమంత్రి చర్చలు జరిపారని పేర్కొన్నారు. ఈ నెల 30 తేదీలోపు క్లెయిమ్‌లు, రుణాల రీషెడ్యూల్ త్వరగా పూర్తి చేసి.. బాధితులకు న్యాయం చేయాలని అధికారులను సీఎం ఆదేశించినట్లు తెలిపారు. వరద కారణంగా ఆరు వేల టీవీలు మరమ్మతులకు రాగా.. ప్రభుత్వ ఆధ్వర్యంలో 4,500 టీవీలు బాగు చేసినట్లు వివరించారు. మిగిలిన వారంలోగా బాగు చేస్తామని ఎలక్ట్రానిక్ సంస్థలు తెలిపినట్లు పేర్కొన్నారు. బాధితులను సాధారణ స్థితికి తేవడానికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషికి ప్రజల తరఫున ఎంపీ చిన్ని కృతజ్ఞతలు చెప్పారు.

జనసేనలో ఉదయభాను చేరిక నేడు

జగ్గయ్యపేట: వైకాపాకు రాజీనామా చేసి జనసేనలో చేరుతున్నట్లు ప్రకటించిన మాజీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను గురువారం లాంఛనంగా ఆ ప్రక్రియను పూర్తి చేయబోతున్నారు. జనసేన కేంద్ర కార్యాలయం నుంచి వెలువడిన ప్రకటన మేరకు గురువారం మధ్యాహ్నం 3 గంటలకు మంగళగిరిలోని పవన్‌కల్యాణ్ కార్యాలయంలో ఉదయభాను చేరిక జరగనుంది. ఇప్పటికే ఉదయభాను సమేతంగా పవన్ కల్యాణ్‌ను కలిసి ఆత్మీయ సత్కారంతో కృతజ్ఞతలు తెలిపిన ఉదయభాను పట్టణం నుంచి 12 గంటలకు తన ఇంటి నుంచి జనసేనలో చేరేందుకు బయలుదేరి వెళ్తున్నట్లు ప్రకటించారు.

అర్హత ఉన్న ప్రతి కుటుంబానికీ ఆర్థిక సాయం

కృష్ణలంక, న్యూస్‌టుడే: అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆర్థిక సాయం అందుతుందని.. ఈ నెల 22, 23వ తేదీల్లో వచ్చిన 13 వేల అర్జీలను కూడా ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా పరిశీలించి ఈ నెల 26వ తేదీ సాయంత్రం నాటికి పరిష్కరించి నివేదికను ప్రభుత్వానికి పంపనున్నట్లు కలెక్టర్ జి.సృజన తెలిపారు. ముంపు ప్రాంతాల్లో కుటుంబాలకు జరిగిన నష్టాన్ని 1500 బృందాలతో అంచనా వేశామన్నారు. ఏపీఎస్ అధికారుల పర్యవేక్షణలో ఎన్యూమరేషన్ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో జరిగిందన్నారు. ఏ ఒక్కరికీ అన్యాయం జరగకూడదనే ఉద్దేశంతో జిల్లా స్థాయి అధికారులతో పునః పరిశీలన నిర్వహించామన్నారు. ప్రభుత్వం బుధవారం సాయాన్ని లబ్ధిదారుల ఖాతాలకు విడుదల చేసినట్లు తెలిపారు. అయితే ఇంకా ఏ ఒక్క బాధిత కుటుంబం కూడా ఎన్యూమరేట్ కాకుండా మిగిలిపోకూడదనే ఉద్దేశంతో ఆదివారం, సోమవారం రెండ్రోజులు అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి అర్జీలు స్వీకరించినట్లు చెప్పారు. ప్రతి అర్జీని జీఐఎస్‌లో నమోదు చేశామని, వచ్చిన 13 వేల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరిస్తున్నట్లు ఆమె చెప్పారు. బుధవారం క్షేత్రస్థాయిలో ఏడువేల దరఖాస్తులను పరిశీలించామని, మిగిలిన దరఖాస్తులను గురువారం సాయంత్రం నాటికి పూర్తి చేసి ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు తెలిపారు. అర్హులైన వారికి త్వరితగతిన సాయం అందిస్తామన్నారు. రాని వారికి ఎందుకు రాలేదో చెబుతూ సచివాలయాల్లో జాబితాలు ప్రదర్శించనున్నట్లు కలెక్టర్ వివరించారు.

జగన్నాథ సేవలో కలెక్టర్ కుటుంబం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: విజయవాడలోని కనకదుర్గమ్మను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు వారికి ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేశారు. స్థానాచార్య శివప్రసాదశర్మ, ఏఈవో రమేష్ వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.


సృజనకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న స్థానాచార్య శివప్రసాదశర్మ, ఏఈవో రమేష్

ప్రభుత్వ స్ఫూర్తితో వరద ప్రభావం నుంచి బయటపడదాం

మారిన రాజకీయ సమీకరణాలతో తొలి సమావేశం


అధికారులకు సూచనలిస్తున్న ఛైర్మన్ రాఘవేంద్ర

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: ఇటీవల వచ్చిన వరదలను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకు అండగా నిలిచిన ప్రభుత్వాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని మున్సిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. అదే స్ఫూర్తితో జగ్గయ్యపేట పట్టణంలోనూ వరద ప్రభావం నుంచి బయటపడదామని పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఆయన అధ్యక్షతన జరిగిన అత్యవసర కౌన్సిల్ సమావేశంలో మాట్లాడారు. 8వ వార్డు సభ్యుడు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. తుపాను రిలీఫ్ ఫండ్ విడుదల కాగానే చెరువులోని వాకింగ్ ట్రాక్‌ని పూర్తి చేసి సుందరీకరణ పనులను కొనసాగించాలని సూచించారు. వైస్ ఛైర్మన్ టి.ప్రభాకర్ మాట్లాడుతూ.. అత్యవసర సమావేశపు ఎజెండాల్లో ఎందుకు ఒకే పైపులైన్ల పనిని వివిధ భాగాలుగా చేసి టెండర్లు పిలిచారని ప్రశ్నించారు. ఛైర్మన్ సమాధానమిస్తూ.. త్వరితగతిన పనులు పూర్తి కావడంతో పాటు, అత్యధిక నిధుల అవసరం ఉన్న నేపథ్యంలో ఇలా కేటాయించనట్లు తెలిపారు. కౌన్సిలర్ కె.రామలక్ష్మి మాట్లాడుతూ.. గతంలో లేని విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వరద బాధితులను ఆదుకున్నారన్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి గాలిలో తిరిగి పరిశీలిస్తే చంద్రబాబు పది రోజులు పాటు వరదలోనే పనులను పరిశీలించారని కొనియాడారు. కౌన్సిల్లో బలాబాలాలు మరిన నేపథ్యంలో కోఆప్షన్ సభ్యుడిని తిరిగి ఎన్నుకోవాలని కౌన్సిలర్ సాంబ లేఖను అందించారు. ఇటీవల ఛైర్మన్ రాఘవేంద్ర సహా ముగ్గురు వైకాపా కౌన్సిలర్లు తెదేపాలో చేరడం, మరో 12 మంది వైకాపా కౌన్సిలర్లు ఉదయభానుతో పాటు వైకాపాకు రాజీనామా చేయడంతో బలాబలాలు పూర్తిగా మారిన అనంతరం జరిగిన తొలి సమావేశం కొత్త వాతావరణంలో జరిగింది.

'పాలకుల విధానాలతోనే విద్యుత్తు ఖర్చుల రెట్టింపు'


విద్యుత్తు నియంత్రణ మండలి విచారణలో బాబూరావు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే: విద్యుత్తు ప్లాంట్ల నిర్మాణ ఖర్చు దాదాపుగా రెట్టింపు అవటానికి పాలకుల విధానాలే కారణమని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు సిహెచ్.బాబూరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన కృష్ణపట్నం, ఇబ్రహీంపట్నంలోని థర్మల్ విద్యుత్తు కేంద్రాల అదనపు క్యాపిటల్ వ్యయం, టారిఫ్ అనుమతులపై కర్నూలు నుంచి నిర్వహించిన ఆన్‌లైన్ విచారణకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నూతన ప్లాంట్ల నిర్మాణంలో దశాబ్దంపాటు జాప్యం జరిగిందని విమర్శించారు. దీనివల్ల ఒక్కో మెగావాట్‌కు క్యాపిటల్ వ్యయం రూ.5కోట్ల నుంచి రూ.11 కోట్లకు పెరిగిందన్నారు. ప్రైవేటీకరణ విధానాలతో ప్రభుత్వ విద్యుత్తు ఉత్పత్తి సంస్థలకు నష్టం వచ్చిందన్నారు. సూపర్ క్రిటికల్ టెక్నాలజీతో ప్లాంట్ల నిర్మాణం హర్షణీయమే కానీ.. పాలకుల విధానాలు, కార్పొరేట్ల దోపిడీ, ఉన్నతాధికారుల అవినీతి విద్యుత్తు రంగాన్ని నాశనం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్తు నియంత్రణ మండలి ప్రజలపై భారాలు మోపుతూ అధికారులు చేసే ప్రతిపాదనలను తిరస్కరించాలని విజ్ఞప్తి చేశారు. వరద బాధితులకు ఆగస్టు, సెప్టెంబరు నెల బిల్లులను పూర్తిగా రద్దు చేయాలని కోరారు. వైకాపా ప్రభుత్వం అదానీ కంపెనీతో 7వేల మెగావాట్ల విద్యుత్తు ఒప్పందాలు చేసుకోవటం అన్యాయమని పేర్కొన్నారు. దీర్ఘకాలంలో ప్రజలపై తీరని భారం పడుతుందన్నారు. గతంలో ఈ ఒప్పందాలను వ్యతిరేకించిన తెదేపా.. నేడు మౌనం వహించి వాటిని కొనసాగించటం సరికాదన్నారు. ఏకపక్ష నిర్ణయాలు తగదని బాబూరావు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తండ్రీకొడుకుల దుర్మరణం

ఎ.కొండూరు, న్యూస్‌టుడే: ఎ.కొండూరు అడ్డరోడ్డు సమీప మ్యాంగో యార్డు వద్ద బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో స్థానికంగా కిరాణా దుకాణం నిర్వహిస్తున్న తండ్రీ కుమారులు మామిళ్ల శ్రీనివాస రావు(45), కుమారుడు ప్రసంగి(16) దుర్మరణం చెందారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు..వారిద్దరూ రాత్రి 10 గంటల తర్వాత దుకాణం మూసేసి నడుచుకుంటూ ఇంటి వద్దకు చేరుకుంటుండగా వెనుక నుంచి వచ్చిన గ్యాస్ సిలెండర్లు తరలిస్తున్న లారీ వారిని ఢీకొట్టడంతో ఘటనా స్థలంలోనే వారిద్దరు ప్రాణాలు విడవగా.. లారీ రోడ్డుపై అదుపు తప్పి పల్టీ కొట్టింది. డ్రైవర్‌కు తీవ్రగాయాలవ్వడంతో అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించినట్లు తెలిసింది. ఒకట్రెండు నిమిషాల్లో ఇంట్లోకి అడుగు పెట్టె సమయంలో వారిని మృత్యువు గ్యాస్ లారీ రూపంలో వెంబడించిందని కుటుంబ సభ్యులు విలపిస్తున్నారు. సమాచారం అందడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

జిల్లా స్థాయి యువజనోత్సవాలకు దరఖాస్తులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: వచ్చే నెల 1వ తేదీన స్థానిక పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించే జిల్లా స్థాయి యువజనోత్సవాలకు 15 నుంచి 29 ఏళ్ల లోపు అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని జిల్లా యువజన సంక్షేమాధికారి యు.శ్రీనివాస రావు తెలిపారు. ఆసక్తిగల వారు ఈ నెల 30వ తేదీలోపు ఆన్‌లైన్‌లో గానీ, వచ్చే నెల ఒకటో తేదీ ఉదయం 9 గంటలకు వేదిక వద్దగానీ పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. వివరాలకు ఫోన్ 99495 22694, 90321 15987 నంబర్లపై కార్యాలయ పని వేళల్లో సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ – 1, హైదరాబాద్‌వద్ద
ఎస్.ఎస్.వి.ఎస్.హరికృష్ణ, రికవరీ అధికారి సమక్షంలో
తేది: 30 ఆగస్టు 2024
ఒ.ఎ. నెం.63/2018
లోని
ఆర్.పి. నెం.310/2019

దిగువతెలిపిన వారి మధ్య:
జెఎం ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, (గతంలో జెఎం ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రై.లి., గా పిలువబడేది) జెఎంఎఫ్ఎఆర్‌సి-యాక్సిస్ బ్యాంక్ యొక్క ట్రస్టీగా తన హోదాలో వ్యవహరిస్తున్నది, సిమెంట్ మార్స్, 2015- ట్రస్ట్, 7 వ అంతస్తు, సినర్జీ, అప్పాసాహెబ్ మరాఠి మార్గ్, ప్రభాదేవి, ముంబాయి- 400025 **...సర్టిఫికెట్ హోల్డర్**
మరియు
మెసర్స్ భీమా సిమెంట్స్ లిమిటెడ్ మరియు ఇతరులు **...సర్టిఫికెట్ డెటార్స్**
టు,
1. మెసర్స్ భీమా సిమెంట్స్ లిమిటెడ్
2. శ్రీ ఎస్.ఆర్.బి. రమేశ్ చంద్ర, తండ్రి ఎస్.సుబ్బారావు, ప్లాట్ నెం.949, రోడ్ నెం.47, అంబేడ్కర్ యూనివర్శిటీ సమీపాన, జూబ్లీహిల్స్, హైదరాబాద్- 500033, తెలంగాణ రాష్ట్రం **...సర్టిఫికెట్ డెటార్ నెం.2**
3. శ్రీ ఎస్.చంద్రమోహన్, తండ్రి ఎస్.సుబ్బారావు, ఫ్లాట్ నెం.ఎ-58, రోడ్ నెం.13, ఫిలింనగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్- 500033, టి.ఎస్.
మరొక చిరునామా: 3-6-67/68, ఫ్లాట్ నెం.19, బి.ఎన్. రెడ్డి కాంప్లెక్స్, స్కైలైన్ థియేటర్ ఎదురుగా, బషీర్‌బాగ్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం - 500029.
మరొక చిరునామా: 8-2-293/82, ప్లాట్ నెం.ఎ58, రోడ్ నెం.13, సాయిబాబా గుడి సమీపాన, ఫిలింనగర్, షేక్‌పేట్, జూబ్లీహిల్స్, హైదరాబాద్ - 500033. **...సర్టిఫికెట్ డెటార్ నెం.3**
4. శ్రీ ఎస్.కిషోర్ చంద్ర తండ్రి ఎస్. సుబ్బారావు, నివాసం: 29-28/1-35, కోవలమూరివారి వీధి, సూర్యారావు పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520004.
మరొక చిరునామా: 48-13-3డి, ఫ్లాట్ నం.ఎ1, శ్రీ రామా రెసిడెన్సీ, శ్రీ రామచంద్ర నగర్, ఆయుష్ ఆసుపత్రి ప్రక్కన, విజయవాడ - 520008. **...సర్టిఫికెట్ డెటార్ నెం.4**

నోటీసు
సర్టిఫికెట్ డెటార్స్ నుండి సిఐఆర్‌పి (రెజల్యూషన్ ప్లాన్) క్రింద రావల్సిన మొత్తము **రూ. 83,04,84,505.70 పై. (ఎనభైమూడు కోట్ల నాలుగు లక్షల ఎనభైనాలుగువేల ఐదువందల ఐదు రూపాయల డెబ్బై పైసలు మాత్రమే)** తోపాటు దీనిపై వ్యయాలు మరియు భవిష్యత్ వడ్డీ (మొత్తము **రూ.5,28,67,320/– (ఐదు కోట్ల ఇరవై ఎనిమిది లక్షల అరవై ఏడు వేల మూడువందల ఇరవై రూపాయలు మాత్రమే పోను)**ని రాబట్టుకొనుటకు గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారిచే నెం.310/2019 గల రికవరీ సర్టిఫికెట్ జారీచేయబడినది. తదనుగుణంగా రికవరీ అధికారి రికవరీ ఆఫ్ డెట్స్ అండ్ బ్యాంక్‌రప్టసీ యాక్ట్, 1993 యొక్క సెక్షన్ 28(4ఎ) క్రింద రికవరీ ప్రొసీడింగ్స్‌ను చేపట్టారు.
"ఎవరి మీద సర్టిఫికెట్ ఆఫ్ రికవరీ జారీ చేయబడినదో ఆ వ్యక్తి, కంపెనీ అయిన పక్షంలో దాని అధికార్లను సదరు సర్టిఫికెట్ ఆఫ్ రికవరీ అమలు యొక్క ఏదేని దశలో తన లేదా దీని అసెట్స్ వివరాల అఫిడవిట్‌ను ప్రకటించవల్సిందిగా ఉత్తర్వు ద్వారా రికవరీ అధికారి కోరవచ్చును."
పైవిషయం దృష్ట్యా, ఈ విషయంలో తదుపరి చర్య తీసుకొనుటకు గత మూడేళ్ళ కాలానికి మీ వ్యక్తిగత ఆస్తులు/ అసెట్స్ అనగా చరాస్తులు, స్థిరాస్తులు, వాటాలు, మ్యుచువల్ ఫండ్స్, పెట్టుబడులు మరియు బ్యాంక్ ఖాతా వివరాలు లేదా ప్రమాణం మీద ఏవేని ఇతర పెట్టుబడులతోపాటు ఆదాయ పన్ను రాబడుల గురించి అఫిడవిట్‌పై ప్రకటనను దిగువసంతకందారుకు 27-9-2024 ఉ.10.30 గం.లకు చేయవల్సిందిగా సర్టిఫికెట్ డెటార్స్ 2, 3 మరియు 4 అయిన మీకు ఇందుమూలముగా సూచించడమైనది.
ఈ ట్రిబ్యునల్ ముద్ర మరియు నా చేవ్రాలుతో 30 ఆగస్టు, 2024న ఇవ్వబడినది.
(ఎస్.ఎస్.వి.ఎస్. హరికృష్ణ)
రికవరీ అధికారి

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ – 1, హైదరాబాద్‌వద్ద
ఎస్.ఎస్.వి.ఎస్.హరికృష్ణ, రికవరీ అధికారి సమక్షంలో
తేది: 30 ఆగస్టు 2024
ఒ.ఎ. నెం.121/2018
లోని
ఆర్.పి. నెం.220/2019

దిగువతెలిపిన వారి మధ్య:
జెఎం ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, (గతంలో జెఎం ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రై.లి., గా పిలువబడేది) జెఎంఎఫ్ఎఆర్‌సి-యునైటెడ్ బ్యాంక్ యొక్క ట్రస్టీగా తన హోదాలో వ్యవహరిస్తున్నది, సిమెంట్ మార్స్, 2015- ట్రస్ట్, 7 వ అంతస్తు, సినర్జీ, అప్పాసాహెబ్ మరాఠి మార్గ్, ప్రభాదేవి, ముంబాయి- 400025. **...సర్టిఫికెట్ హోల్డర్**
మరియు
మెసర్స్ భీమా సిమెంట్స్ లిమిటెడ్ మరియు ఇతరులు **...సర్టిఫికెట్ డెటార్స్**
టు,
1. మెసర్స్ భీమా సిమెంట్స్ లిమిటెడ్
2. శ్రీ ఎస్.ఆర్.బి. రమేశ్ చంద్ర, తండ్రి ఎస్.సుబ్బారావు, ప్లాట్ నెం.949, రోడ్ నెం.47, అంబేడ్కర్ యూనివర్శిటీ సమీపాన, జూబ్లీహిల్స్, హైదరాబాద్- 500033, తెలంగాణ రాష్ట్రం **...సర్టిఫికెట్ డెటార్ నెం.2**
3. శ్రీ ఎస్.చంద్రమోహన్, తండ్రి ఎస్.సుబ్బారావు, ప్లాట్ నెం.ఎ-58, రోడ్ నెం.13, ఫిలింనగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్- 500033, టి.ఎస్.
మరొక చిరునామా: 3-6-67/68, ఫ్లాట్ నెం.19, బి.ఎన్. రెడ్డి కాంప్లెక్స్, స్కైలైన్ థియేటర్ ఎదురుగా, బషీర్‌బాగ్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం - 500029.
మరొక చిరునామా: 8-2-293/82, ప్లాట్ నెం.ఎ58, రోడ్ నెం.13, సాయిబాబా గుడి సమీపాన, ఫిలింనగర్, షేక్‌పేట్, జూబ్లీహిల్స్, హైదరాబాద్- 500033. **...సర్టిఫికెట్ డెటార్ నెం.3**
4. శ్రీ ఎస్.కిషోర్ చంద్ర తండ్రి ఎస్. సుబ్బారావు, నివాసం: 29-28/1-35, కోవెలమూరివారి వీధి, సూర్యారావు పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్- 520004.
మరొక చిరునామా: 48-13-3డి, ఫ్లాట్ నం.ఎ1, శ్రీ రామా రెసిడెన్సీ, శ్రీ రామచంద్ర నగర్, ఆయుష్ ఆసుపత్రి ప్రక్కన, విజయవాడ- 520008 **...సర్టిఫికెట్ డెటార్ నెం.4**

నోటీసు
సర్టిఫికెట్ డెటార్స్ నుండి సిఐఆర్‌పి (రెజల్యూషన్ ప్లాన్) క్రింద రావల్సిన మొత్తము **రూ. 98,85,92,254.85 పై. (తొంభై ఎనిమిది కోట్ల ఎనభైఐదు లక్షల తొంభైరెండు వేల రెండు వందల యాభైనాలుగు రూపాయల ఎనభైఐదు పైసలు మాత్రమే)** తోపాటు దీనిపై వ్యయాలు మరియు భవిష్యత్ వడ్డీ **(మొత్తము రూ.6,32,27,028/ (ఆరు కోట్ల ముప్పైరెండు లక్షల ఇరవైఏడు వేల ఇరవైఎనిమిది రూపాయలు మాత్రమే పోను)**ని రాబట్టుకొనుటకు గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారిచే నెం.220/2019గల రికవరీ సర్టిఫికెట్ జారీచేయబడినది. తదనుగుణంగా రికవరీ అధికారి రికవరీ ఆఫ్ డెట్స్ అండ్ బ్యాంక్‌రప్టసీ యాక్ట్, 1993 యొక్క సెక్షన్ 28(4ఎ) క్రింద రికవరీ ప్రొసీడింగ్స్‌ను చేపట్టారు.
"ఎవరి మీద సర్టిఫికెట్ ఆఫ్ రికవరీ జారీ చేయబడినదో ఆ వ్యక్తి, కంపెనీ అయిన పక్షంలో దాని అధికార్లను సదరు సర్టిఫికెట్ ఆఫ్ రికవరీ అమలు యొక్క ఏదేని దశలో తన లేదా దీని అసెట్స్ వివరాల అఫిడవిట్‌ను ప్రకటించవల్సిందిగా ఉత్తర్వు ద్వారా రికవరీ అధికారి కోరవచ్చును."
పైవిషయం దృష్ట్యా, ఈ విషయంలో తదుపరి చర్య తీసుకొనుటకు గత మూడేళ్ళ కాలానికి మీ వ్యక్తిగత ఆస్తులు/ అసెట్స్ అనగా చరాస్తులు, స్థిరాస్తులు, వాటాలు, మ్యుచువల్ ఫండ్స్, పెట్టుబడులు మరియు బ్యాంక్ ఖాతా వివరాలు లేదా ప్రమాణం మీద ఏవేని ఇతర పెట్టుబడులతోపాటు ఆదాయ పన్ను రాబడుల గురించి అఫిడవిట్‌పై ప్రకటనను దిగువసంతకందారుకు 27-9-2024 ఉ.10.30 గం.లకు చేయవల్సిందిగా సర్టిఫికెట్ డెటార్స్ 2, 3 మరియు 4 అయిన మీకు ఇందుమూలముగా సూచించడమైనది.
ఈ ట్రిబ్యునల్ ముద్ర మరియు నా చేవ్రాలుతో 30 ఆగస్టు, 2024న ఇవ్వబడినది.
(ఎస్.ఎస్.వి.ఎస్. హరికృష్ణ)
రికవరీ అధికారి

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ – 1, హైదరాబాద్‌వద్ద
ఎస్.ఎస్.వి.ఎస్.హరికృష్ణ, రికవరీ అధికారి సమక్షంలో
తేది: 30 ఆగస్టు 2024
ఒ.ఎ.నెం. 62/2018
లోని
ఆర్.పి.నెం. 312/2019

దిగువతెలిపిన వారి మధ్య:
జెఎం ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, (గతంలో జెఎం ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రై.లి., గా పిలువబడేది) [illegible] యొక్క ట్రస్టీగా తన హోదాలో వ్యవహరిస్తున్నది, సిమెంట్ మార్స్, 2015- ట్రస్ట్, 7 వ అంతస్తు, సినర్జీ, అప్పాసాహెబ్ మరాఠి మార్గ్, ప్రభాదేవి, ముంబాయి- 400025 **...సర్టిఫికెట్ హోల్డర్**
మరియు
మెసర్స్ భీమా సిమెంట్స్ లిమిటెడ్ మరియు ఇతరులు **...సర్టిఫికెట్ డెటార్స్**
టు,
1. మెసర్స్ భీమా సిమెంట్స్ లిమిటెడ్
2. శ్రీ ఎస్.ఆర్.బి. రమేశ్ చంద్ర, తండ్రి ఎస్.సుబ్బారావు, ప్లాట్ నెం.949, రోడ్ నెం.47, అంబేడ్కర్ యూనివర్శిటీ సమీపాన, జూబ్లీహిల్స్, హైదరాబాద్- 500033, తెలంగాణ రాష్ట్రం **...సర్టిఫికెట్ డెటార్ నెం.2**
3. శ్రీ ఎస్.చంద్రమోహన్, తండ్రి ఎస్.సుబ్బారావు, ప్లాట్ నెం.ఎ-58, రోడ్ నెం.13, ఫిలింనగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్- 500033, టి.ఎస్.
మరొక చిరునామా: 3-6-67/68, ఫ్లాట్ నెం.19, బి.ఎన్. రెడ్డి కాంప్లెక్స్, స్కైలైన్ థియేటర్ ఎదురుగా, బషీర్‌బాగ్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం - 500029.
మరొక చిరునామా: 8-2-293/82, ప్లాట్ నెం.ఎ58, రోడ్ నెం.13, సాయిబాబా గుడి సమీపాన, ఫిలింనగర్, షేక్‌పేట్, జూబ్లీహిల్స్, హైదరాబాద్ - 500033. **...సర్టిఫికెట్ డెటార్ నెం.3**
4. శ్రీ ఎస్.కిషోర్ చంద్ర తండ్రి ఎస్. సుబ్బారావు, నివాసం: 29-28/1-35, కోవలమూరివారి వీధి, సూర్యారావు పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520004.
మరొక చిరునామా: 48-13-3డి, ఫ్లాట్ నం.ఎ1, శ్రీ రామా రెసిడెన్సీ, శ్రీ రామచంద్ర నగర్, ఆయుష్ ఆసుపత్రి ప్రక్కన, విజయవాడ - 520008 **...సర్టిఫికెట్ డెటార్ నెం.4**

నోటీసు
సర్టిఫికెట్ డెటార్స్ నుండి సిఐఆర్‌పి (రెజల్యూషన్ ప్లాన్) క్రింద రావల్సిన మొత్తము **రూ. 25,06,44,760.19 పై.(ఇరవై ఐదు కోట్ల ఆరులక్షల నలభైనాలుగు వేల ఏడువందల అరవై రూపాయల పందొమ్మిది పైసలు మాత్రమే)** తోపాటు దీనిపై వ్యయాలు మరియు భవిష్యత్ వడ్డీ **(మొత్తము రూ.57,55,359/– (యాభై ఏడు లక్షల యాభైఐదు వేల మూడు వందల యాభైతొమ్మిది రూపాయలు మాత్రమే పోను)**ని రాబట్టుకొనుటకు గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారిచే నెం.312/2019గల రికవరీ సర్టిఫికెట్ జారీచేయబడినది. తదనుగుణంగా రికవరీ అధికారి రికవరీ ఆఫ్ డెట్స్ అండ్ బ్యాంక్‌రప్టసీ యాక్ట్, 1993 యొక్క సెక్షన్ 28(4ఎ) క్రింద రికవరీ ప్రొసీడింగ్స్‌ను చేపట్టారు.
"ఎవరి మీద సర్టిఫికెట్ ఆఫ్ రికవరీ జారీ చేయబడినదో ఆ వ్యక్తి, కంపెనీ అయిన పక్షంలో దాని అధికార్లను సదరు సర్టిఫికెట్ ఆఫ్ రికవరీ అమలు యొక్క ఏదేని దశలో తన లేదా దీని అసెట్స్ వివరాల అఫిడవిట్‌ను ప్రకటించవల్సిందిగా ఉత్తర్వు ద్వారా రికవరీ అధికారి కోరవచ్చును."
పైవిషయం దృష్ట్యా, ఈ విషయంలో తదుపరి చర్య తీసుకొనుటకు గత మూడేళ్ళ కాలానికి మీ వ్యక్తిగత ఆస్తులు/ అసెట్స్ అనగా చరాస్తులు, స్థిరాస్తులు, వాటాలు, మ్యుచువల్ ఫండ్స్, పెట్టుబడులు మరియు బ్యాంక్ ఖాతా వివరాలు లేదా ప్రమాణం మీద ఏవేని ఇతర పెట్టుబడులతోపాటు ఆదాయ పన్ను రాబడుల గురించి అఫిడవిట్‌పై ప్రకటనను దిగువసంతకందారుకు 27-9-2024 ఉ.10.30 గం.లకు చేయవల్సిందిగా సర్టిఫికెట్ డెటార్స్ 2, 3 మరియు 4 అయిన మీకు ఇందుమూలముగా సూచించడమైనది.
ఈ ట్రిబ్యునల్ ముద్ర మరియు నా చేవ్రాలుతో 30 ఆగస్టు, 2024న ఇవ్వబడినది.
(ఎస్.ఎస్.వి.ఎస్. హరికృష్ణ)
రికవరీ అధికారి

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ – 1, హైదరాబాద్‌వద్ద
ఎస్.ఎస్.వి.ఎస్.హరికృష్ణ, రికవరీ అధికారి సమక్షంలో
తేది: 30 ఆగస్టు 2024
ఒ.ఎ. నెం.120/2018
లోని
ఆర్.పి. నెం.242/2019

దిగువతెలిపిన వారి మధ్య:
జెఎం ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, (గతంలో జెఎం ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రై.లి., గా పిలువబడేది) [illegible] యొక్క ట్రస్టీగా తన హోదాలో వ్యవహరిస్తున్నది, సిమెంట్ మార్స్, 2015- ట్రస్ట్, 7 వ అంతస్తు, సినర్జీ, అప్పాసాహెబ్ మరాఠి మార్గ్, ప్రభాదేవి, ముంబాయి- 400025 **...సర్టిఫికెట్ హోల్డర్**
మరియు
మెసర్స్ భీమా సిమెంట్స్ లిమిటెడ్ మరియు ఇతరులు **...సర్టిఫికెట్ డెటార్స్**
టు,
1. మెసర్స్ భీమా సిమెంట్స్ లిమిటెడ్
2. శ్రీ ఎస్.ఆర్.బి. రమేశ్ చంద్ర, తండ్రి ఎస్.సుబ్బారావు, ప్లాట్ నెం.949, రోడ్ నెం.47, అంబేడ్కర్ యూనివర్శిటీ సమీపాన, జూబ్లీహిల్స్, హైదరాబాద్- 500033, తెలంగాణ రాష్ట్రం **....సర్టిఫికెట్ డెటార్ నెం.2**
3. శ్రీ ఎస్.చంద్రమోహన్, తండ్రి ఎస్.సుబ్బారావు, ప్లాట్ నెం.ఎ-58, రోడ్ నెం.13, ఫిలింనగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్- 500033, టి.ఎస్.
మరొక చిరునామా: 3-6-67/68, ఫ్లాట్ నెం.19, బి.ఎన్. రెడ్డి కాంప్లెక్స్, స్కైలైన్ థియేటర్ ఎదురుగా, బషీర్‌బాగ్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం- 500029.
మరొక చిరునామా: 8-2-293/82, ప్లాట్ నెం.ఎ58, రోడ్ నెం.13, సాయిబాబా గుడి సమీపాన, ఫిలింనగర్, షేక్‌పేట్, జూబ్లీహిల్స్, హైదరాబాద్- 500033. **...సర్టిఫికెట్ డెటార్ నెం.3**
4. శ్రీ ఎస్.కిషోర్ చంద్ర తండ్రి ఎస్. సుబ్బారావు, నివాసం: 29-28/1-35, కోవలమూరివారి వీధి, సూర్యారావు పేట,విజయవాడ, ఆంధ్రప్రదేశ్- 520004.
మరొక చిరునామా: 48-13-3డి, ఫ్లాట్ నం.ఎ1, శ్రీ రామా రెసిడెన్సీ, శ్రీ రామచంద్ర నగర్, ఆయుష్ ఆసుపత్రి ప్రక్కన, విజయవాడ- 520008 **...సర్టిఫికెట్ డెటార్ నెం.4**

నోటీసు
సర్టిఫికెట్ డెటార్స్ నుండి సిఐఆర్‌పి (రెజల్యూషన్ ప్లాన్) క్రింద రావల్సిన మొత్తము **రూ. 98,56,05,012.77 పై.(తొంభై ఎనిమిది కోట్ల యాభైఆరు లక్షల ఐదు వేల పన్నెండు రూపాయల డెబ్బై ఏడు పైసలు మాత్రమే)** తోపాటు దీనిపై వ్యయాలు మరియు భవిష్యత్ వడ్డీ **(మొత్తము రూ.7,04,29,597.76పై. (ఏడు కోట్ల నాలుగు లక్షల ఇరవైతొమ్మిది వేల ఐదువందల తొంభైఏడు రూపాయల డెబ్బైఆరు పైసలు మాత్రమే పోను)**ని రాబట్టుకొనుటకు గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారిచే నెం.242/2019గల రికవరీ సర్టిఫికెట్ జారీచేయబడినది. తదనుగుణంగా రికవరీ అధికారి రికవరీ ఆఫ్ డెట్స్ అండ్ బ్యాంక్‌రప్టసీ యాక్ట్, 1993 యొక్క సెక్షన్ 28(4ఎ) క్రింద రికవరీ ప్రొసీడింగ్స్‌ను చేపట్టారు.
"ఎవరి మీద సర్టిఫికెట్ ఆఫ్ రికవరీ జారీ చేయబడినదో ఆ వ్యక్తి, కంపెనీ అయిన పక్షంలో దాని అధికార్లను సదరు సర్టిఫికెట్ ఆఫ్ రికవరీ అమలు యొక్క ఏదేని దశలో తన లేదా దీని అసెట్స్ వివరాల అఫిడవిట్‌ను ప్రకటించవల్సిందిగా ఉత్తర్వు ద్వారా రికవరీ అధికారి కోరవచ్చును."
పైవిషయం దృష్ట్యా, ఈ విషయంలో తదుపరి చర్య తీసుకొనుటకు గత మూడేళ్ళ కాలానికి మీ వ్యక్తిగత ఆస్తులు/ అసెట్స్ అనగా చరాస్తులు, స్థిరాస్తులు, వాటాలు, మ్యుచువల్ ఫండ్స్, పెట్టుబడులు మరియు బ్యాంక్ ఖాతా వివరాలు లేదా ప్రమాణం మీద ఏవేని ఇతర పెట్టుబడులతోపాటు ఆదాయ పన్ను రాబడుల గురించి అఫిడవిట్‌పై ప్రకటనను దిగువసంతకందారుకు 27-9-2024 ఉ.10.30 గం.లకు చేయవల్సిందిగా సర్టిఫికెట్ డెటార్స్ 2, 3 మరియు 4 అయిన మీకు ఇందుమూలముగా సూచించడమైనది.
ఈ ట్రిబ్యునల్ ముద్ర మరియు నా చేవ్రాలుతో 30 ఆగస్టు, 2024న ఇవ్వబడినది.
(ఎస్.ఎస్.వి.ఎస్. హరికృష్ణ)
రికవరీ అధికారి

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ – 1, హైదరాబాద్‌వద్ద
MS.B ఉమా మహేశ్వరి, రికవరీ అధికారి సమక్షంలో
తేది: 30 ఆగస్టు 2024
ఒ.ఎ. నెం.61/2018
లోని
ఆర్.పి. నెం.311/2019

దిగువతెలిపిన వారి మధ్య:
జెఎం ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, (గతంలో జెఎం ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రై.లి., గా పిలువబడేది) జెఎంఎఫ్ఎఆర్‌సి- కర్ణాటక బ్యాంక్ యొక్క ట్రస్టీగా తన హోదాలో వ్యవహరిస్తున్నది, సిమెంట్ మార్స్, 2015- ట్రస్ట్, 7 వ అంతస్తు, సినర్జీ, అప్పాసాహెబ్ మరాఠి మార్గ్, ప్రభాదేవి, ముంబాయి - 400025. **...సర్టిఫికెట్ హోల్డర్**
మరియు
మెసర్స్ భీమా సిమెంట్స్ లిమిటెడ్ మరియు ఇతరులు **...సర్టిఫికెట్ డెటార్స్**
టు,
1. మెసర్స్ భీమా సిమెంట్స్ లిమిటెడ్
2. శ్రీ ఎస్.ఆర్.బి. రమేశ్ చంద్ర, తండ్రి ఎస్.సుబ్బారావు, ప్లాట్ నెం.949, రోడ్ నెం.47, అంబేడ్కర్ యూనివర్శిటీ సమీపాన, జూబ్లీహిల్స్, హైదరాబాద్- 500033, తెలంగాణ రాష్ట్రం. **...సర్టిఫికెట్ డెటార్ నెం.2**
3. శ్రీ ఎస్.చంద్రమోహన్, తండ్రి ఎస్.సుబ్బారావు, ప్లాట్ నెం.ఎ-58, రోడ్ నెం.13, ఫిలింనగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్- 500033, టి.ఎస్.
మరొక చిరునామా: 3-6-67/68, ఫ్లాట్ నెం.19, బి.ఎన్. రెడ్డి కాంప్లెక్స్, స్కైలైన్ థియేటర్ ఎదురుగా, బషీర్‌బాగ్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం - 500029.
మరొక చిరునామా: 8-2-293/82, ప్లాట్ నెం.ఎ58, రోడ్ నెం.13, సాయిబాబా గుడి సమీపాన, ఫిలింనగర్, షేక్‌పేట్, జూబ్లీహిల్స్, హైదరాబాద్ - 500033. **...సర్టిఫికెట్ డెటార్ నెం.3**
4. శ్రీ ఎస్.కిషోర్ చంద్ర తండ్రి ఎస్. సుబ్బారావు, నివాసం: 29-28/1-35, కోవెలమూరివారి వీధి, సూర్యారావు పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520004.
మరొక చిరునామా: 48-13-3డి, ఫ్లాట్ నం.ఎ1, శ్రీ రామా రెసిడెన్సీ, శ్రీ రామచంద్ర నగర్, ఆయుష్ ఆసుపత్రి ప్రక్కన, విజయవాడ- 520008 **...సర్టిఫికెట్ డెటార్ నెం.4**

నోటీసు
సర్టిఫికెట్ డెటార్స్ నుండి సిఐఆర్‌పి (రెజల్యూషన్ ప్లాన్) క్రింద రావల్సిన మొత్తము **రూ. 104,46,16,654.84 పై.(ఒక వంద నాలుగు కోట్ల నలభై ఆరు లక్షల పదహారు వేల ఆరు వందల యాభై నాలుగు రూపాయల ఎనభై నాలుగు పైసలు మాత్రమే)** తోపాటు దీనిపై వ్యయాలు మరియు భవిష్యత్ వడ్డీ **(మొత్తము రూ.5,25,88,175.24/– (ఐదు కోట్ల ఇరవై ఐదు లక్షల ఎనభై ఎనిమిది వేల ఒక వంద డెబ్బై ఐదు రూపాయల ఇరవై నాలుగు పైసలు మాత్రమే పోను)**ని రాబట్టుకొనుటకు గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారిచే నెం.311/2019గల రికవరీ సర్టిఫికెట్ జారీచేయబడినది. తదనుగుణంగా రికవరీ అధికారి రికవరీ ఆఫ్ డెట్స్ అండ్ బ్యాంక్‌రప్టసీ యాక్ట్, 1993 యొక్క సెక్షన్ 28(4ఎ) క్రింద రికవరీ ప్రొసీడింగ్స్‌ను చేపట్టారు.
"ఎవరి మీద సర్టిఫికెట్ ఆఫ్ రికవరీ జారీ చేయబడినదో ఆ వ్యక్తి, కంపెనీ అయిన పక్షంలో దాని అధికార్లను సదరు సర్టిఫికెట్ ఆఫ్ రికవరీ అమలు యొక్క ఏదేని దశలో తన లేదా దీని అసెట్స్ వివరాల అఫిడవిట్‌ను ప్రకటించవల్సిందిగా ఉత్తర్వు ద్వారా రికవరీ అధికారి కోరవచ్చును."
పైవిషయం దృష్ట్యా, ఈ విషయంలో తదుపరి చర్య తీసుకొనుటకు గత మూడేళ్ళ కాలానికి మీ వ్యక్తిగత ఆస్తులు/ అసెట్స్ అనగా చరాస్తులు, స్థిరాస్తులు, వాటాలు, మ్యుచువల్ ఫండ్స్, పెట్టుబడులు మరియు బ్యాంక్ ఖాతా వివరాలు లేదా ప్రమాణం మీద ఏవేని ఇతర పెట్టుబడులతోపాటు ఆదాయ పన్ను రాబడుల గురించి అఫిడవిట్‌పై ప్రకటనను దిగువసంతకందారుకు 27-9-2024 ఉ.10.30 గం.లకు చేయవల్సిందిగా సర్టిఫికెట్ డెటార్స్ 2, 3 మరియు 4 అయిన మీకు ఇందుమూలముగా సూచించడమైనది.
ఈ ట్రిబ్యునల్ ముద్ర మరియు నా చేవ్రాలుతో 30 ఆగస్టు, 2024న ఇవ్వబడినది.
(బి. ఉమా మహేశ్వరి)
రికవరీ అధికారి

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ – 1, హైదరాబాద్‌వద్ద
MS.B ఉమా మహేశ్వరి, రికవరీ అధికారి సమక్షంలో
తేది: 30 ఆగస్టు 2024
ఒ.ఎ. నెం. 74/2018
లోని
ఆర్.పి. నెం. 309/2019

దిగువతెలిపిన వారి మధ్య:
జెఎం ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్, (గతంలో జెఎం ఫైనాన్షియల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ ప్రై.లి., గా పిలువబడేది) జెఎంఎఫ్ఎఆర్‌సి- ICICI బ్యాంక్ యొక్క ట్రస్టీగా తన హోదాలో వ్యవహరిస్తున్నది, సిమెంట్ మార్స్, 2015- ట్రస్ట్, 7 వ అంతస్తు, సినర్జీ, అప్పాసాహెబ్ మరాఠి మార్గ్, ప్రభాదేవి, ముంబాయి - 400025 **...సర్టిఫికెట్ హోల్డర్**
మరియు
మెసర్స్ భీమా సిమెంట్స్ లిమిటెడ్ మరియు ఇతరులు **...సర్టిఫికెట్ డెటార్స్**
టు,
1. మెసర్స్ భీమా సిమెంట్స్ లిమిటెడ్
2. శ్రీ ఎస్.ఆర్.బి. రమేశ్ చంద్ర, తండ్రి ఎస్.సుబ్బారావు, ప్లాట్ నెం.949, రోడ్ నెం.47, అంబేడ్కర్ యూనివర్శిటీ సమీపాన, జూబ్లీహిల్స్, హైదరాబాద్- 500033, తెలంగాణ రాష్ట్రం **...సర్టిఫికెట్ డెటార్ నెం.2**
3. శ్రీ ఎస్.చంద్రమోహన్, తండ్రి ఎస్.సుబ్బారావు, ప్లాట్ నెం.ఎ-58, రోడ్ నెం.13, ఫిలింనగర్, జూబ్లీహిల్స్, హైదరాబాద్- 500033, టి.ఎస్.
మరొక చిరునామా: 3-6-67/68, ఫ్లాట్ నెం.19, బి.ఎన్. రెడ్డి కాంప్లెక్స్, స్కైలైన్ థియేటర్ ఎదురుగా, బషీర్‌బాగ్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం- 500029.
మరొక చిరునామా: 8-2-293/82, ప్లాట్ నెం.ఎ58, రోడ్ నెం.13, సాయిబాబా గుడి సమీపాన, ఫిలింనగర్, షేక్‌పేట్, జూబ్లీహిల్స్, హైదరాబాద్- 500033. **...సర్టిఫికెట్ డెటార్ నెం.3**
4. శ్రీ ఎస్.కిషోర్ చంద్ర తండ్రి ఎస్. సుబ్బారావు, నివాసం: 29-28/1-35, కోవెలమూరివారి వీధి, సూర్యారావు పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్- 520004.
మరొక చిరునామా: 48-13-3డి, ఫ్లాట్ నం.ఎ1, శ్రీ రామా రెసిడెన్సీ, శ్రీ రామచంద్ర నగర్, ఆయుష్ ఆసుపత్రి ప్రక్కన, విజయవాడ- 520008 **...సర్టిఫికెట్ డెటార్ నెం.4**

నోటీసు
సర్టిఫికెట్ డెటార్స్ నుండి సిఐఆర్‌పి (రెజల్యూషన్ ప్లాన్) క్రింద రావల్సిన మొత్తము **రూ. 64,09,14,120/– (అరవై నాలుగు కోట్ల తొమ్మిది లక్షల పద్నాలుగు వేల ఒక వంద ఇరవై రూపాయలు మాత్రమే)** తోపాటు దీనిపై వ్యయాలు మరియు భవిష్యత్ వడ్డీ **(మొత్తము రూ.4,13,29,130/– (నాలుగు కోట్ల పదమూడు లక్షల ఇరవై తొమ్మిది వేల ఒక వంద ముప్పై రూపాయలు మాత్రమే పోను)**ని రాబట్టుకొనుటకు గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారిచే నెం.309/2019గల రికవరీ సర్టిఫికెట్ జారీచేయబడినది. తదనుగుణంగా రికవరీ అధికారి రికవరీ ఆఫ్ డెట్స్ అండ్ బ్యాంక్‌రప్టసీ యాక్ట్, 1993 యొక్క సెక్షన్ 28(4ఎ) క్రింద రికవరీ ప్రొసీడింగ్స్‌ను చేపట్టారు.
"ఎవరి మీద సర్టిఫికెట్ ఆఫ్ రికవరీ జారీ చేయబడినదో ఆ వ్యక్తి, కంపెనీ అయిన పక్షంలో దాని అధికార్లను సదరు సర్టిఫికెట్ ఆఫ్ రికవరీ అమలు యొక్క ఏదేని దశలో తన లేదా దీని అసెట్స్ వివరాల అఫిడవిట్‌ను ప్రకటించవల్సిందిగా ఉత్తర్వు ద్వారా రికవరీ అధికారి కోరవచ్చును."
పైవిషయం దృష్ట్యా, ఈ విషయంలో తదుపరి చర్య తీసుకొనుటకు గత మూడేళ్ళ కాలానికి మీ వ్యక్తిగత ఆస్తులు/ అసెట్స్ అనగా చరాస్తులు, స్థిరాస్తులు, వాటాలు, మ్యుచువల్ ఫండ్స్, పెట్టుబడులు మరియు బ్యాంక్ ఖాతా వివరాలు లేదా ప్రమాణం మీద ఏవేని ఇతర పెట్టుబడులతోపాటు ఆదాయ పన్ను రాబడుల గురించి అఫిడవిట్‌పై ప్రకటనను దిగువసంతకందారుకు 27-9-2024 ఉ.10.30 గం.లకు చేయవల్సిందిగా సర్టిఫికెట్ డెటార్స్ 2, 3 మరియు 4 అయిన మీకు ఇందుమూలముగా సూచించడమైనది.
ఈ ట్రిబ్యునల్ ముద్ర మరియు నా చేవ్రాలుతో 30 ఆగస్టు, 2024న ఇవ్వబడినది.
(బి. ఉమా మహేశ్వరి)
రికవరీ అధికారి

మహారాజశ్రీ విజయవాడ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.259/2023
Between:- (1) చలసాని అజిత్‌కుమార్ (2) చలసాని హేమబిందు (1, 2 వారి తరఫున జి.పి.ఎ. హోల్డరు కురసాని అరుణకుమారి) ... వాదులు
మరియు
ఆట్లూరి వెంకట సత్యవరప్రసాద్, S/o ఎ.వి.ఎన్.ఆర్. ఆంజనేయులు, ఫ్లాటు నెం. G1, శ్రీసాయి నిలయమ్ అపార్ట్‌మెంట్స్, డోర్ నెంబరు 56-6-26/1, మారుతినగర్, పటమట, విజయవాడ, ఎన్.టి.ఆర్. జిల్లా ...ప్రతివాది
పై నెంబరు దావాలో ప్రతివాదిని ఈ దావా షెడ్యూలు నుండి ఖాళీ చేయమని, వాదులు దాఖలుచేసినారు, ప్రతివాదికి నోటీసు నిమిత్తము ది. 17-10-2024కు వాయిదా వేయబడినది కనుక ప్రతివాది పై కోర్టులో ది. 17-10-2024వ తేదీన ఉదయం 10-30 ని॥లకు హాజరై తమ ఆక్షేపణలు తెల్పుకొనవలెను. లేనిచో పరోక్షముగా తీర్మానించెదరు.
వాయిదా: 17–10–2024
కె.బి. సుందర్
వాదుల తరఫున అడ్వకేట్
విజయవాడ. సెల్: 97016 96768.

మహా రాజశ్రీ విజయవాడ 1 వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.NO.929 /2021
Between:-
SAKINALA HARENDRANADH - Plaintiff
మరియు
NR'S BRILLIANT JUNIOR COLLEGE & MEDICAL ACADEMY, Rep. by its Director: Komarabathini Nageswara Rao - Defendants
To
1) NR'S BRILLIANT JUNIOR COLLEGE & MEDICAL ACADEMY, Rep. by its Director: Komarabathini Nageswara Rao #11-89, Jyothi Plaza, Near Peddapudi Gudi (Sivalayam) Penamaluru Village & Mandal, Vijayawada.
2) KOMARABATHINI NAGESWARA RAO, Director of NR'S BRILLIANT JUNIOR COLLEGE & MEDICAL ACADEMY, R/o. Sivam's K.R.K. Residency, Flat No.504, Near Bridge Down right Side, Tadigadapa, Vijayawada.
పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు దావా సమన్లు నిమిత్తం ది.04-10-2024వ తేదీన వాయిదా వుండి వున్నది. కనుక ఆ రోజున ఉదయం గం. 10-30 ని॥లకు మీరు స్వయంగా గాని లేక మీ ప్లీడర్ గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపనలు తెలుపుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలిజేయడమైనది.
వాయిదా తేదీ.04-10-2024
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఇట్లు: **డి.పి. రామకృష్ణ**
వాదుల తరపు న్యాయవాది

తిరువూరు
• తిరువూరు • మైలవరం

మళ్లింపు రహదారిపై రాకపోకలకు ఆటంకం

గంపలగూడెం, న్యూస్‌టుడే: మండలంలోని వినగడప సమీప కట్లేరు వంతెన వద్ద బుధవారం మధ్యాహ్నం నుంచి రాకపోకలకు ఆటంకం ఏర్పడింది. ఎగువున కురిసిన వర్షంతో కట్లేరు వరద వంతెన వద్ద మళ్లింపు రోడ్డుపై ప్రవహిస్తోంది. సాయంత్రం ప్రవాహం అంతే ఉండడంతో ద్విచక్ర వాహనదారులు, పాదచారులు అతికష్టంపై రాకపోకలు సాగించారు. ప్రమాదాలకు జరగకుండా రాకపోకలు ఆపేసినట్లు ఎస్సై ఎస్.శ్రీను తెలిపారు.


పాదచారులు, వాహనదారుల అవస్థలు

కొండపల్లి కమిషనర్‌గా పి.శ్రీనివాసరావు

కొండపల్లి, న్యూస్‌టుడే: కొండపల్లి పురపాలికకు కమిషనర్‌గా పి.శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టనున్నారు. ఈయన ఒంగోలులో అసిస్టెంట్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తూ ఇక్కడికి బదిలీ అయ్యారు. ఈ మేరకు రెండు రోజుల కిందట పురపాలిక శాఖ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. విజయవాడ కార్పొరేషన్ జోనల్ కమిషనర్‌గా ఉంటూ కొండపల్లి పురపాలిక కమిషనర్‌గా అదనపు బాధ్యతలు నిర్వహించిన రమ్యకీర్తన తిరిగి ఆమె స్థానంలోనే కొనసాగనున్నారు. కొత్త కమిషనర్‌తో పాటు సహాయక ఇంజినీర్, టీపీవో, అకౌంటెంట్లుగా కొత్తవారు రానున్నారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న ఏఈ సాయిగణేష్ తాడిగడప పురపాలికకు, అకౌంటెంట్ నవీన్ గుడివాడకు బదిలీ అయ్యారు. వీరి స్థానాల్లో కొత్తవారితో పాటు టీపీవో కూడా రానున్నారు.

నులిపురుగుల మాత్రల పంపిణీ


విద్యార్థులకు మందులు వేస్తున్న ఎంపీడీవో బి.వై.విష్ణు ప్రసాద్

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జాతీయ నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నులిపురుగుల మందులు బుధవారం పంపిణీ చేశారు. రెడ్డిగూడెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల్లో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో బి.వై.విష్ణు ప్రసాద్, పీహెచ్‌సీ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కంభంపాడు(ఎ.కొండూరు), న్యూస్‌టుడే: మండలంలోని కంభంపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా ఆరోగ్యశాఖ ఉద్యోగులు విద్యార్థులకు నులిపురుగుల నివారణ బిళ్లలు మింగించారని ఎస్ఎంసీ అధ్యక్షుడు ఎం.ఏలియబాబు తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా డాక్టర్ ప్రవీణ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నేత్ర సంబంధిత పరీక్షలు చేసినట్లు చెప్పారు. తెదేపా గ్రామ శాఖ అధ్యక్షుడు బి.నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మైలవరం, న్యూస్‌టుడే: స్థానిక లీలావతి పబ్లిక్ పాఠశాల్లో జాతీయ నులిపురుగులు నిర్మూలన దినోత్సవంలో భాగంగా బుధవారం పాఠశాల్లో విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేసినట్లు పాఠశాల హెచ్ఎం ఉడుతా లక్ష్మీనారాయణ తెలిపారు. చంద్రాల పీహెచ్‌సీ సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పరిహారం.. ఉపశమనం

ఎ.కొండూరు, గంపలగూడెం, న్యూస్‌టుడే

ఈ నెలలో కురిసిన భారీ వర్షాలతో పంటలు నష్టపోయిన అన్నదాతలకు ప్రభుత్వం అందించనున్న పరిహారం ఉపశమనం కలిగించనుంది. పది రోజులు పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు పత్తి, వరి, పెసర, మినుము, మొక్కజొన్న, ఉద్యాన పంటలు ముంపునకు గురై నాశనమయ్యాయి. బుధవారం నుంచి రైతులు ఖాతాలకు పంట నష్ట పరిహారం సొమ్ములు జమ చేస్తోందని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. సీఎం చంద్రబాబు కూడా భారీ వర్షాలతో హాలికుల కష్టం నీటి పాలైందని గుర్తించి చెల్లించే పరిహారం సొమ్మును పెంచారు. గత వైకాపా ప్రభుత్వంలో ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నష్టపోయిన రైతులకు పత్తి, మిరపకు హెక్టారుకు రూ.17వేలు చెల్లించడం కూడా గగనమైంది. ప్రస్తుత కూటమి ప్రభుత్వం హెక్టార్‌కు పత్తి, మిరపకు రూ.25వేలు, అపరాలకు రూ.15వేలు వరకు మంజూరు చేసి అన్నదాతకు అండగా మేమున్నామని ఆదుకుంటోంది. సీఎం ఆదేశాల మేరకు నష్టపరిహారం రైతుల బ్యాంకు ఖాతాలకు నేరుగా జమకానుంది.


వరద నీటిలో మునిగిన పత్తి మొక్కలు

పంట నష్టపోయిన రైతులు, విస్తీర్ణం, మంజూరు పరిహారం ఇలా

మండలం	రైతులు	విస్తీర్ణం (హెక్టార్లలో)	పరిహారం రూ.లక్షల్లో
గంపలగూడెం	2,741	1,224	3,01,27,753
ఎ.కొండూరు	165	87	17,09,915
తిరువూరు	103	45	10,10,534
విస్సన్నపేట	333	115	26,23,386
మొత్తం	3,342	1,471	3,54,71,588

3,342 మంది రైతులకు రూ.3.54 కోట్లు మంజూరు


ఇటీవల వర్షాలకు నీట మునిగిన వరి

సమస్య ఉంటే సంప్రదించండి

అధిక వర్షాలకు తిరువూరు, గంపలగూడెం, విస్సన్నపేట, ఎ.కొండూరు మండలాల్లో వరి, పత్తి, అపరాలు, ఉద్యాన పంటలు సాగు చేసిన రైతులకు భారీగా పెట్టుబడి నష్టం జరిగింది. వాగుల్లో వరద నీరు పోటెత్తడం, కాల్వలు, చెరువులకు గండ్లు పడడం, రోజుల తరబడి ముంపులో ఉండడం, మేట వేయడంతో పలు గ్రామాల్లో సాగుదారులకు పంటలు చేతికందకుండా పాడైపోయాయి. అప్పటికే ఎకరాకు రూ.వేలల్లో ఖర్చు చేసిన పెట్టుబడి నష్టం జరిగింది. నియోజకవర్గంలో ఎన్ని హెక్టార్లలో పంటకు నష్టం వాటిల్లింది.. ఎంతమంది రైతులు నష్టపోయారు అనే దానిపై సమగ్ర సర్వే చేసిన వ్యవసాయాధికారులు గణన నివేదికను ఉన్నతాధికారులకు పంపించారు. దీంతో బాధిత రైతులకు ప్రభుత్వం పరిహారం మంజూరు చేసింది. సదరు రైతులు బ్యాంకు ఖాతాల్లో సరిచూసుకుని ఏదైనా సమస్య ఉంటే వ్యవసాయాధికారులను సంప్రదించవచ్చు.

తెగుళ్ల నివారణపై అవగాహన

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: వ్యవసాయ, అనుబంధ శాఖల ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని రుద్రవరం, కుదప గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వివిధ పంటల్లో వచ్చే తెగుళ్లు, పురుగుల నివారణ చర్యలు గురించి ఏవో రమేష్ అవగాహన కల్పించారు. ప్రతి రైతు ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు. అనుబంధశాఖ సిబ్బంది చెన్నకేశవ, రాజు, రేణుక, నమ్రత్ పాల్గొన్నారు.


రైతులకు సూచనలు చేస్తున్న ఏవో రమేష్

పత్తికి తడులు అందించాల్సిన తరుణమిదే

గంపలగూడెం, న్యూస్‌టుడే: మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఏడీఏ జె.కెనడీ, ఏవో బి.సాయిశ్రీ పాల్గొని పత్తి పంటలో ప్రస్తుతం తీసుకోవాల్సిన జాగ్రత్తలను సాగుదారులకు వివరించారు. ప్రస్తుతం నీటి తడులు అందించాల్సి ఉందని, పైరులో పిందెలు, రసం పీల్చే పురుగులు గుర్తించినట్లు తెలిపారు. నివారణకు పిచికారీ చేయాల్సిన మందులను వివరించారు. తెదేపా మండలాధ్యక్షుడు ఆర్.వీరారెడ్డి, ఎంపీటీసీ ఈవో జి.ప్రతాప్ పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

గొల్లపూడి, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా గొల్లపూడి సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో గురువారం సరఫరాను రెండు గంటల పాటు నిలిపివేస్తున్నట్లు ఈఈ పి.రవీంద్రబాబు ఓ ప్రకటనలో తెలిపారు. నల్లకుంట, శాంతినగర్, అశోక్‌నగర్, కల్యాణపు స్థలాలు, రాయనపాడు రైల్వేస్టేషన్‌రోడ్డు, రాయనపాడు, పైడూరుపాడు గ్రామాల్లో ఉదయం 8 నుంచి 10గంటల వరకు సరఫరా ఉండదని పేర్కొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

తిరువూరు, న్యూస్‌టుడే: సాంకేతిక పరిజ్ఞానంతో మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏసీపీ వై.ప్రసాదరావు సూచించారు. స్థానిక శ్రీవాహిని ఇంజినీరింగ్ కళాశాలలో 'సైబర్ సిటిజన్ యాప్'పై బుధవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సామాజిక మాధ్యమాల్లో యాప్‌ల ద్వారా వచ్చిన అనుమానాస్పద లింక్‌లను తెరవద్దని సూచించారు. అపరిచిత వ్యక్తులు చేసే ఫోన్ కాల్స్‌కు స్పందించి బ్యాంకు ఖాతా, ఓటీపీ వంటి వివరాలు వెల్లడించవద్దన్నారు. సీఐ కె.గిరిబాబు, ఎస్సై సత్యనారాయణ, కళాశాల కరస్పాండెంట్ పి.నాగేశ్వరరావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.నాగేంద్రబాబు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఏసీపీ ప్రసాదరావు

మహిళల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

ఇబ్రహీంపట్నం(గ్రామీణం), న్యూస్‌టుడే: మహిళలు పనిచేసే ప్రదేశాల్లో ఆయా యాజమాన్యాలు వారి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారిణి సయ్యద్ పర్వీన్ సూచించారు. జూపూడి నిప్పాన్ పార్సిన్ కళాశాలలో బుధవారం జరిగిన మహిళల భద్రత అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ మహిళలపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని.. మహిళల పట్ల ప్రతి ఒక్కరి ఆలోచనలో మార్పులు రావాలన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జనార్దన్, ప్రొఫెసర్ రవికుమార్, దీపారాణి, మహిళా అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

రేపూడి(ఎ.కొండూరు), న్యూస్‌టుడే: మండలంలోని రేపూడిలో అనారోగ్యంతో బాధపడుతున్న తెదేపా కార్యకర్త వెంకటేశ్వరరావుకు ఎన్ఆర్ఐ మాజీ అధ్యక్షుడు అవ్వాల రమేష్‌రెడ్డి బుధవారం రూ.10వేలు, 50కిలోల బియ్యం వితరణగా అందించారు. కుటుంబ సభ్యులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

గొల్లపూడి, న్యూస్‌టుడే: కొత్తూరుతాడేపల్లి గ్రామ ఎస్సీకాలనీకి చెందిన పొన్నూరు సుబ్బమ్మ అనారోగ్యంతో మృతిచెందగా కుటుంబసభ్యులకు రూ.5వేలు ఆర్థిక సాయాన్ని తెదేపా నాయకుడు వేములకొండ నాగరాజు బుధవారం అందజేశారు.

పేదలు..వృద్ధులకు అన్నదానం

గంపలగూడెం, న్యూస్‌టుడే: స్థానిక గ్రామ దేవత ముత్యాలమ్మ గుడిలో పేదలు, వృద్ధులకు బుధవారం దాతలు సీహెచ్.హనుమంతరావు, కరుణ, కె.మోహన్‌రావు, లక్ష్మీ తదితరులు అందించిన వితరణతో అన్నదానం చేసినట్లు నిర్వాహకురాలు కె.కృష్ణకుమారి తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కు వితరణ

మైలవరం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని గణపవరం గ్రామానికి చెందిన గుంటక రాకేష్‌రెడ్డి అనారోగ్యంతో సీఎంఆర్ఎఫ్‌కి దరఖాస్తు చేసుకోగా రూ.30వేలు మంజూరయ్యాయి. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మైలవరం కార్యాలయ ఇన్‌ఛార్జి నాగమల్లేశ్వరరావు, తెదేపా నాయకులు బుధవారం బాధితుడికి చెక్కు అందజేశారు.

సంపూర్ణత అభియాన్ కార్యక్రమం

ఇబ్రహీంపట్నంగ్రామీణం: సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ వైద్య శ్రేయస్సు శిక్షణ వర్క్‌షాపు, ఆర్థిక సాక్షరత శిబిరాన్ని మూలపాడు, కాచవరం గ్రామాలలో బుధవారం మండల పరిషత్తు అధికారులు మూలపాడు రైతుభరోసా కేంద్రంలో నిర్వహించారు. ఇందులో గర్భిణులకు అందించే ప్రాథమిక వైద్య సేవలపై అవగాహన కల్పించారు.

స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్‌పై గ్రామసభలు నేడు

ఎ.కొండూరు, న్యూస్‌టుడే: మండలంలోని 21 గ్రామ పంచాయతీల్లో గురువారం 'స్వర్ణాంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్'పై గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు ఈవోపీఆర్డీ ఎం.శ్రీకృష్ణపరమాత్మ తెలిపారు. పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో నిర్వహించే సభల్లో ఈ కార్యక్రమంపై అవగాహన కల్పించి ప్రజల అభిప్రాయాలను తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొనాలని ఆయన కోరారు.

జవివే ఆధ్వర్యంలో చెకుముకి పోటీలు


పరీక్ష రాస్తున్న విద్యార్థులు

విస్సన్నపేట: స్థానిక శ్రీశ్రీ పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బుధవారం చెకుముకి పరీక్ష నిర్వహించారు. 200 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్రీయ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమాజానికి పనికి వచ్చే పనులు చేస్తూ ఉన్నతికి బాటలు వేసుకోవాలని సూచించారు.

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బుధవారం రెడ్డిగూడెం గీతాంజలి పాఠశాల్లో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 8, 9, 10 తరగతులు చదివే విద్యార్థులకు చెకుముకి పరీక్ష నిర్వహించారు. 982 మంది పాల్గొన్నట్లు జవివే జిల్లా కమిటీ సభ్యుడు జి.మల్లికార్జునరెడ్డి తెలిపారు.

ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

తిరువూరు: తిరువూరు నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక, మట్టి, గ్రావెల్, చౌకబియ్యం అక్రమ రవాణా వార్తలు రాసిన పాత్రికేయులను దుర్భాషలాడుతూ బెదిరింపులకు పాల్పడిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుపై తెదేపా అధిష్ఠానం చర్యలు తీసుకోవాలని ఏపీయూడబ్ల్యూజే, ఏపీఎంపీఏ జిల్లా అధ్యక్షులు యు.వెంకట్రావు, వి.విజయబాబు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వ్యాఖ్యలకు నిరసనగా జర్నలిస్టు సంఘాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం స్థానిక బోసుబొమ్మ సెంటర్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన చేశారు. అనంతరం కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఎమ్మెల్యే చేసిన అనుచిత వ్యాఖ్యలు వెనక్కి తీసుకుంటూ పాత్రికేయులకు క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామన్నారు. సీపీఎం, సీపీఐ, కాంగ్రెస్, బీఎస్పీ, వైకాపా, ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు.


తహసీల్దార్ కార్యాలయం ఎదుట పాత్రికేయుల ధర్నా

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోండి

మైలవరం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద బుధవారం ఎన్ఎస్ఎస్, యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్ల ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవ ప్రతిజ్ఞ చేశారు. వాలంటీర్లు ఇళ్లు పరిసరాలు, కళాశాలలు, ఆరోగ్యకేంద్రాలు, పాఠశాలలు, బస్టాండ్, ప్రజాసంచార ప్రాంతాల్లో పర్యటించి పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ ఇళ్లా రవి, వైస్ ప్రిన్సిపల్ పి.రంగారావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ వి.పవీకుమార్, యూత్ రెడ్‌క్రాస్ కోఆర్డినేటర్ మేజర్ మెన్నే స్వామి, అధ్యాపకులు ఎం.శ్రీనివాసరావు, టి.సాంబశివరావు, నారాయణరావు, వెంకటాద్రి, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.


ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ప్రతిజ్ఞ చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

దీన్ దయాళ్‌కు నివాళి


మైలవరం: దయాళ్ చిత్రపటానికి భాజపా నాయకుల నివాళి

మైలవరం, న్యూస్‌టుడే: స్థానిక భాజపా కార్యాలయంలో బుధవారం పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భాజపా మండలాధ్యక్షుడు తోట నాగేశ్వరరావు, నాయకులు పి.వెంకటేశ్వరరావు, పి.శ్రీనివాసరావు, ఎ.నాగరాజు. రామారావు, కోటేశ్వరరావు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

కొండపల్లి, న్యూస్‌టుడే : కొండపల్లి భాజపా ఆధ్వర్యంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కొండపల్లి పురపాలిక భాజపా అధ్యక్షుడు చల్లా ఆంజనేయులు, బొర్రా ప్రవీణ్, సత్యవతి, మాధురి, స్వాతి, భవాని తదితరులు పాల్గొని దయాళ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

చినుకు పడితే చెరువే

ఇబ్రహీంపట్నంలో బుధవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి ఇబ్రహీంపట్నం -మైలవరం రహదారి వై జంక్షన్ చెరువును తలపించింది. ఈ రోడ్డుకి పక్కన ఏర్పాటు చేసిన డ్రెయినేజీ ఆక్రమణలకు గురవడంతో చిన్నపాటి వర్షానికే నీరు నిలిచిపోతోంది. సమస్య మా పరిధి కాదని పురపాలిక అధికారులు మాట దాటేస్తున్నారని గ్రామస్థులు వాపోతున్నారు. ఆక్రమదారులకు జాతీయరహదారి సంస్థ నోటీసులు ఇచ్చినా వారినుంచి స్పందన లేదని రహదారుల సంస్థ అధికారులు చెబుతున్నారు. దీనిపై జాతీయరహదారుల సహాయక ఇంజినీర్ చరణ్ మాట్లాడుతూ డ్రెయినేజీ ఆక్రమణకు గురైందని తొలగింపునకు ప్రయత్నిస్తే వారి నుంచి ప్రతిఘటన ఎదురవుతోందన్నారు. సమస్యను ఉన్నతాధికారులకు వివరించి సమస్య పరిష్కరిస్తామన్నారు.

- న్యూస్‌టుడే, ఇబ్రహీంపట్నంగ్రామీణం,


వర్షపునీటిలో అవస్థలు పడుతున్న వాహనదారులు

క్రీడాకారులకు అభినందన

జి.కొండూరు, న్యూస్‌టుడే: ఇటీవల జరిగిన మండల స్థాయి 68వ ఎస్‌జీఎఫ్ క్రీడల్లో కవులూరులోని భోగినేని రాజగోపాలరావు పుష్పావతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారులు ఉత్తమ ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా బుధవారం పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయుడు ఒ.నాగేంద్రరావు, ఉపాధ్యాయ సిబ్బంది క్రీడాకారులను శిక్షకులు శ్రీలతకు అభినందనలు తెలియజేశారు.

సీతారాం ఏచూరికి నివాళి

విస్సన్నపేట: స్థానిక కొత్తపేటలో సీపీఎం శాఖ మహాసభ బుధవారం నిర్వహించారు. మండల కమిటీ సభ్యురాలు కె.ధనలక్ష్మి జెండా ఎగరేసిన అనంతరం పార్టీ నాయకులతో కలిసి సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు ఎం.నాగేంద్రప్రసాద్, వి.నాగరాజు, ఎం.జ్ఞానరత్నం, జి.రామకృష్ణ, బి.కిశోర్, లక్ష్మీ పాల్గొన్నారు.

వితరణ అందజేత

కొణిజెర్ల(గంపలగూడెం) కొణిజెర్ల ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రానికి గ్రామానికి చెందిన తెదేపా నాయకులు నంబూరు హరిప్రసాద్, పద్మావతి దంపతులు రూ.15వేలు వితరణగా అందించారు.

ఎన్‌సీసీలోకి విద్యార్థుల ఎంపిక

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : నందిగామ కేవీఆర్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు ఎన్‌సీసీలో ప్రవేశానికి ఎంపిక పరీక్షలు నిర్వహించారు. ఎన్‌సీసీ 17వ ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ జీసీ పాండే ఆధ్వర్యంలో పరుగు, రాత పరీక్షలు నిర్వహించి 32 మందిని ఎంపిక చేశారు.

ద్విచక్ర వాహనాల చోరుడి అరెస్టు

చాట్రాయి, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తున్న నిందితుడిని అరెస్టు చేసినట్లు నూజివీడు గ్రామీణ సీఐ కె.రామకృష్ణ తెలిపారు. చాట్రాయి పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏలూరు జిల్లా చాట్రాయి మండలం పోలవరం గ్రామానికి చెందిన కోట రవి ఇంటి వద్ద పలు ద్విచక్ర వాహనాలు ఉన్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి తనిఖీ చేశామన్నారు. అక్కడ 12 ద్విచక్ర వాహనాలు, ఒక మేకపోతును గుర్తించామన్నారు. దానిపై రవిని విచారించగా.. ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల పరిధిలో చోరీలు చేసినట్లు తెలిసిందన్నారు. తిరువూరు, ఏలూరు, చాట్రాయి పరిధిలోని వాహనాలుగా వాటిని గుర్తించామన్నారు.


జి.కొండూరు: కట్టుబడిపాలెంలో..


విస్సన్నపేటలో ..


ఇబ్రహీంపట్నం గ్రామీణం : కొటికలపూడిలో..

కూటమి పాలనలో అన్ని రంగాల అభివృద్ధి

రెడ్డిగూడెం, జి.కొండూరు, తిరువూరు, ఇబ్రహీంపట్నంగ్రామీణం, న్యూస్‌టుడే : కూటమిపాలనలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయా పార్టీల నాయకులు అన్నారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కూటమి నాయకులు బుధవారం ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు.

? విజయవాడ నుంచి జక్కంపూడికాలనీకి వెళ్లే రహదారి అధ్వానంగా ఉంది. పాదచారులు, వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. **-ప్రకాష్, అజిత్‌సింగ్‌నగర్**

✔ రహదారికి మరమ్మతులు చేపట్టాలని ఆర్అండ్‌బీ అధికారుల దృష్టికి తీసుకువెళ్తా - **స్వరూపరాణి, పంచాయతీ కార్యదర్శి, గొల్లపూడి** - న్యూస్‌టుడే, గొల్లపూడి

మా పంటలు మునుగుతున్నాయ్

వాగు ఆక్రమణలు తొలగించాలని రైతుల వినతి

జి.కొండూరు, న్యూస్‌టుడే: మండలంలోని గంగినేని గ్రామంలో తూర్పు వైపు కొండల్లో నుంచి కురువవాగు ఉద్ధృతంగా ప్రవహిస్తుంది. దీంతో ఆ వాగు నీటితో స్థానికంగా ఎర్రచెరువు నిండి దాదాపు 150 ఎకరాల ఆయకట్టు రైతులు లబ్ధి పొందుతున్నారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన కొందరు రైతులు సహజంగా ప్రవహించే వాగును గత 3 దశాబ్దాలుగా 8 నుంచి 10 ఎకరాల మేర ఆక్రమించుకుని ప్రవాహానికి అడ్డుకట్ట వేశారు. ఫలితంగా ఇటీవల కురిసిన వరదలకు ఈ వాగు ప్రవాహం గతి తప్పి రైతులు పొలాల్లోకి చేరింది. దీంతో ఇసుక మేట వేసిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో స్థానిక తహసీల్దార్‌కు కురువవాగు ఆక్రమణలను తొలగించాలని వినతిపత్రం సమర్పించారు. గతంలో అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయిందని ఆందోళన చెందుతున్నారు. దీనిపై తహసీల్దార్‌ను వివరణ కోరగా మండలంలో సర్వేయర్ లేకపోవడంతో కొలత వేయడంలో జాప్యం జరుగుతోందని, దీనిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు.


గంగినేనిలో కురువవాగు ప్రవాహానికి కొట్టుకుపోయిన తూములు

గ్యాస్ సిలిండర్ల వాహనానికి ప్రమాదం

పామర్రు రూరల్, న్యూస్‌టుడే: గ్యాస్ సిలిండర్లు రవాణా చేసే వాహనం.. ఆగి ఉన్న వాహనాన్ని ఢీకొట్టిన ఘటన మంగళవారం అర్ధరాత్రి పామర్రు జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. మంగళవారం రాత్రి విజయవాడ వైపు నుంచి మచిలీపట్నం పోర్టుకు రాతి బండలు లోడుతో లారీ విజయవాడ-మచిలీపట్నం జాతీయ రహదారిపై ప్రయాణిస్తోంది. పామర్రు బైపాస్‌లో గల రాయల్ హోటల్ సమీపానికి వచ్చే సరికి వాహనానికి గేర్ బాక్సు వద్ద సమస్య తలెత్తి నిలిచిపోయింది. అదే రూటులో కొండపల్లి నుంచి గ్యాస్ సిలిండర్ల లోడుతో మచిలీపట్నం వైపు వెళ్తున్న లారీ ముందు నిలిచి ఉన్న లారీని ఢీకొట్టింది. దీంతో గ్యాస్ సిలిండర్ల వాహనం ముందుభాగం నుజ్జవగా వాహన డ్రైవర్ జి.దుర్గాప్రసాద్(26) క్యాబిన్‌లో ఇరుక్కుపోయాడు. సమాచారం అందుకున్న పామర్రు పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని క్రేన్ సాయంతో డ్రైవర్‌ను బయటకు తీశారు. గాయాలైన అతడిని 108లో మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా గ్యాస్ సిలెండర్లు గల లారీలో దాదాపు 590 నిండు సిలిండర్లు ఉన్నాయి. వాటిలో ఏ ఒక్కటీ దెబ్బతినకపోవడంతో పెనుప్రమాదం తప్పింది.


దెబ్బతిన్న లారీ ముందుభాగం

నందిగామ
• నందిగామ • జగ్గయ్యపేట

శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రాయశ్చిత్త దీక్ష


దీక్షలో మురళీకృష్ణ, నాయకులు

జగ్గయ్యపేట గ్రామీణం: తిరుమలగిరి శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానంలో బుధవారం జనసేన నియోజకవర్గ సమన్వయ కర్త బాడిశ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారు. తిరుమల లడ్డూ ప్రసాదంను అపవిత్రం చేశారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టారని ఆయన తెలిపారు. దీక్షకు సంఘీభావంగా శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని శుద్ధి చేసి మెట్లకు పసుపు, కుంకుమలతో అలంకరించారు. కార్యక్రమంలో నాయకులు ముత్యాల వెంకట శ్రీనివాసరావు, రేగండ్ల వెంకట రామయ్య, బంక బాలు, చిట్టిబాబు, రోషన్, సైదులు పాల్గొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన జాతీయ రహదారి మరమ్మతులు


ఐతవరం వద్ద రహదారిని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

నందిగామ గ్రామీణం: మండలంలోని ఐతవరం వద్ద వరదకు దెబ్బతిన్న విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిని బుధవారం శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పరిశీలించారు. మునేటి వరదకు జాతీయరహదారి మార్జిన్ భారీ కోతకు గురైన విషయం తెలిసిందే. ఎన్‌హెచ్-65 అధికారులు మార్జిన్లో నిలిచిన నీటిని ఇంజిన్లతో తోడిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో వరదలకు ధ్వంసమైన రహదారులకు కూటమి ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేయిస్తోందని చెప్పారు. పంటనష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం విడుదల చేసిందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

? అనుమంచిపల్లిలోని వ్యవసాయ ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి వారం రోజులవుతోంది. విద్యుత్తు సిబ్బంది స్పందించడం లేదు.
- జి.హరీష్, అనుమంచిపల్లి

✔ పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. **- శ్రీనివాస్, ఏడీఈ**

? జగ్గయ్యపేట పట్టణంలోని ముక్త్యాల రోడ్డులో రెండు స్తంభాలకు విద్యుద్దీపాల్లేక నెల రోజులు అవుతున్నా సిబ్బంది పట్టించుకోవడం లేదు. **- గుండా రమేష్, స్థానికుడు**

✔ పరిశీలించి చర్యలు తీసుకుంటాం.
- హనుమంతరావు, మున్సిపల్ ఏఈ

? జగ్గయ్యపేట డాంగేనగర్‌లో మున్సిపల్ సిబ్బంది డ్రెయినేజీ పూడిక పనులు తరచూ చేపట్టకపోవడం వల్ల దుర్వాసన, దోమల బెడద విపరీతంగా ఉంది. **- హుస్సేన్ స్థానికుడు**

✔ తగిన చర్యలు తీసుకుంటాం.
- రాంబాబు, శానిటరి ఇన్‌స్పెక్టర్, జగ్గయ్యపేట

– న్యూస్‌టుడే, జగ్గయ్యపేట

రైతు కుటుంబానికి అండగా ఉంటాం

కొత్తపేట(కంచికచర్ల), న్యూస్‌టుడే : వరదలతో పంట మొత్తం కోల్పోయి తీవ్ర మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్న కొత్తపేట గ్రామానికి చెందిన కౌలు రైతు మందా శివయ్య కుటుంబానికి ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని తెదేపా మండల అధ్యక్షుడు కోగంటి బాబు అన్నారు. ఆత్మహత్యకు పాల్పడిన శివయ్య కుటుంబ సభ్యులను బుధవారం అధికారులతో కలిసి ఆయన పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తహసీల్దారు జాహ్నవి, మండల వ్యవసాయాధికారి విజయ్ మృతుని కుటుంబ సభ్యుల నుంచి పంటకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం కమ్మింది.. ఆహ్లాదం కరవైంది

వైకాపా పాలనలో ఏర్పాటు కాని ఉద్యానం ★ ఉన్నవాటిని పట్టించుకోని వైనం

నందిగామ, న్యూస్‌టుడే


జడ్పీ పాఠశాల ఆవరణలో మినీ ఉద్యానంలో పిచ్చిమొక్కలు


తుప్పుపట్టి పాడైపోయిన ఆట పరికరాలు

నందిగామలో ఉద్యానం లేక ప్రజలకు ఆహ్లాదం కరవైంది. వైకాపా ప్రభుత్వంలో ఉద్యానం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి విస్మరించింది. దీనిపై పురపాలక సంఘంలో తీర్మానాలు చేయించి మరీ అప్పటి వైకాపా ప్రజాప్రతినిధులు విస్తృతంగా ప్రచారం చేసుకున్నారు. చివరికి తెదేపా ప్రభుత్వంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన మినీ ఉద్యానం గురించి కూడా పట్టించుకోకపోవడంతో స్వరూపం కోల్పోయింది. పిల్లలు ఆడుకోవడానికి ఏర్పాటు చేసిన ఆట పరికరాలు తప్పుపట్టి పాడైపోయాయి. కొత్తవి ఏర్పాటు చేయకపోగా కనీసం మరమ్మతులు చేయని దుస్థితి. తిరిగి కూటమి ప్రభుత్వం రావడంతో ఉద్యానంపై ప్రజలు ఆశలు పెట్టుకుంటున్నారు.

నందిగామ పురపాలక సంఘం పరిధిలోని 20 వార్డుల్లో 50 వేలకు పైగా జనాభా ఉంది. పలు ఉన్నత విద్యాసంస్థలు, ప్రైవేట్ వైద్యశాలలు ఏర్పాటు చేశారు. దాదాపు వంద గ్రామాల ప్రజలు నందిగామకు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ప్రతిరోజు వేలాది మంది పట్టణానికి వచ్చి పోతుంటారు. పట్టణంలో అపార్టుమెంట్లు, బహుళ అంతస్థుల భవనాలు, ఇళ్లలో నివసిస్తున్న జనం ఆహ్లాదం కోసం బయటకు వచ్చేందుకు సరైన వేదిక లేదు. కుటుంబంతో కలిసి కొంత సమయం గడిపేందుకు.. పిల్లలు ఆడుకునేందుకు పార్కులు లేవు. దీంతో ఇళ్లలోనే ఉండాల్సిన పరిస్థితి ఉంది.

తెదేపా హయాంలో..

గత తెదేపా ప్రభుత్వం ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలోని కొంత స్థలంలో అప్పట్లో పురపాలక సంఘం, జిల్లా పరిషత్ నిధులతో మినీ ఉద్యానం ఏర్పాటు చేశారు. ఆహ్లాదకరంగా ఉండేలా మొక్కలు పెంచారు. పిల్లలు ఆడుకునేందుకు జారుడు బల్లలు, ఉయ్యాలలు, ఊగుడు బల్లలు తదితర ఆట పరికరాలు ఏర్పాటు చేశారు. వైకాపా ప్రభుత్వం రాగానే పట్టించుకోలేదు. దీంతో పిచ్చిమొక్కలు పెరుగుతున్నాయి. ఆట పరికరాలు తప్పుపట్టాయి. వాటిపై ఆడుకునేందుకు ప్రయత్నిస్తే పిల్లల చేతులకు గాయాలవుతున్నాయి. దీంతో అందరూ ఇబ్బంది పడుతున్నారు. నందిగామలో ఉద్యానం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య దృష్టి సారించాలని, అప్పటి వరకు మినీ ఉద్యానంలో కొత్త ఆటపరికరాలు ఏర్పాటు చేయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

వంద రోజుల పాలనలో ప్రగతికి బాటలు



పెనుగంచిప్రోలు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట గ్రామీణం, జయంతి(వీరులపాడు), నందిగామ, నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వ హయాంలో వంద రోజుల పాలనలో రాష్ట్ర ప్రగతికి బాటలు వేశామని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పేర్కొన్నారు. మండలంలోని శనగపాడులో బుధవారం నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా త్వరలోనే పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచి కీసర సైదులు, తహసీల్దార్ శాంతిలక్ష్మి, తెదేపా మండల అధ్యక్షుడు చిలుకూరి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు. జగ్గయ్యపేట మండలం గౌరవరంలో నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో బుధవారం ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పాల్గొన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు కట్టా వెంకట నరసింహారావు, సర్పంచి, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు. వీరులపాడు మండలం జయంతిలో తెదేపా బీసీ సెల్ నాయకుడు గువ్వల సత్యనారాయణ ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, వంద రోజుల అమలు చేసిన హామీలను వివరించారు. సచివాలయ అధికారులు పాల్గొన్నారు. నందిగామ 14వ వార్డులో నాయకులు ఇంటింటికీ వెళ్లి ఇది మంచి ప్రభుత్వం స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కామసాని సత్యవతి, పార్టీ నాయకులు అమ్మినేని జ్వాలాప్రసాదు, కొండూరు వెంకటట్రావు, వార్డు సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. ఆదివారపుసాదులో తెదేపా మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. కూటమి నాయకులు బండారు రోశయ్య, కొండూరు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.


నందిగామలో స్టిక్కర్లు ప్రదర్శిస్తున్న తెదేపా నాయకులు, సచివాలయ ఉద్యోగులు


వీరులపాడు: జయంతిలో పాల్గొన్న తెదేపా నాయకులు, అధికారులు

విశ్రాంత సార్జంట్ రఘురామిరెడ్డి మృతి


రఘురామిరెడ్డి (పాతచిత్రం)

నందిగామ, న్యూస్‌టుడే: భారత వైమానిక దళ విశ్రాంత సార్జంట్, నందిగామ మాజీ సైనికుల సంఘం ఉపాధ్యక్షుడు బొంతు రఘురామిరెడ్డి(78) అనారోగ్యంతో బుధవారం కన్నుమూశారు. నందిగామలోని తన స్వగృహంలో అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు భార్య రమాదేవి, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. ఆయన వైమానిక దళంలో 24 ఏళ్ల పాటు సేవలందించారు. అనంతరం బ్యాంకు ఉద్యోగిగా సేవలందించి ఉద్యోగ విరమణ చేశారు. నందిగామ మాజీ సైనికుల సంఘం ఉపాధ్యక్షుడిగా సేవలందిస్తున్నారు. బాపట్ల నుంచి ప్రత్యేకంగా వచ్చిన వైమానిక దళ సైనికులు ఆయన భౌతికకాయంపై జాతీయ పతాకం ఉంచి నివాళులర్పించారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు పాపిరెడ్డి ప్రసాద్, మాజీ సైనికులు నివాళులర్పించారు. దేశం కోసం ఆయన చేసిన సేవలను ఎమ్మెల్యే కొనియాడారు. కుటుంబ సభ్యులను సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మాజీ సైనికులు కోటేశ్వరరావు, చావా హరి, నరసింహారావు, ఆరోగ్యనాథం తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మందుల పంపిణీ

నందిగామ గ్రామీణం: లింగాలపాడు పీహెచ్‌సీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం 3,385 మంది విద్యార్థులకు, చందాపురం ఎంపీయూపీ పాఠశాలలో 98 మంది నులిపురుగుల నివారణ మందులు పంపిణీ చేశారు. పీహెచ్‌సీ ఇన్‌ఛార్జి వైద్యుడు ఎస్కే చాంద్‌బాషా పాల్గొన్నారు.

మునేరు ప్రధాన కాల్వకు మరమ్మతులు


ఇసుక మేటలు తొలగిస్తున్న పొక్లెయిన్

వత్సవాయి, న్యూస్‌టుడే: వరదలకు నామరూపాలు కోల్పోయిన మునేరు ప్రధాన కాల్వకు ముమ్మరంగా జరుగుతున్నాయి. పోలంపల్లి డ్యాం ఎగువన భారీ గండి పడింది. దీంతో వరద నీరంతా ప్రధాన కాల్వలో ప్రవహించడంతో పలు చోట్ల కట్టలు తెగిపోయి ఇసుక మేటలు వేసింది. గండ్లు పూడ్చిన అధికారులు నీరు విడుదల చేయగా కాల్వలో ఇసుక మేటలు అడ్డుపడి దిగువకు నీటి సరఫరా సక్రమంగా జరగటం లేదు. దిగువన పూర్తిస్థాయిలో సాగునీరందక రైతులు ఇబ్బంది పడుతున్నారు. రైతుల సమస్యను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య దృష్టికి తీసుకు వెళ్లగా.. ఆయన ఆదేశాల మేరకు అధికారులు పొక్లెయిన్ సాయంతో కాల్వలో పేరుకున్న ఇసుక మేటలను తొలగించే పనులు చేపట్టారు. సత్వరమే పనులు చేపట్టడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

లింగాల వంతెనపై రాకపోకలు

ఈనాడు స్పందన

వత్సవాయి, న్యూస్‌టుడే: వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారిన లింగాల వంతెనకు ఆర్అండ్‌బీ అధికారులు మరమ్మతులు చేశారు. ఈ నెల 17న 'లింగాల వంతెనపై వాహనదారుల వెతలు' శీర్షికతో 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన ఆర్అండ్‌బీ అధికారులు వంతెనపై వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా మరమ్మతులు చేశారు. దీంతో వాహనాల రాకపోకలు ఇబ్బందులు తొలగిపోయాయి.


వంతెనపై వెళ్తున్న వాహనాలు

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

నందిగామ, న్యూస్‌టుడే: మండలంలోని కొండూరు వద్ద మధిర రోడ్డుపై రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఒకరు మృతి చెందారని ఎస్సై శాతకర్ణి తెలిపారు. నందిగామ- మధిర రోడ్డులో మంగళవారం కొండూరు గ్రామ మలుపు వద్ద మధిర నుంచి నందిగామ వైపు వస్తున్న బైక్ మధిర వైపు వెళ్తున్న టీవీఎస్ మోపెడ్‌లు ఢీకొన్నాయి. ప్రమాదంలో నందిగామకు చెందిన కోట గోపీ(33)కి తీవ్రగాయాలయ్యాయి. వెంటనే నందిగామ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అనంతరం విజయవాడలోని వైద్యశాలకు తరలించగా మృతి చెందాడు. మరొకరికి గాయాలయ్యాయి. బుధవారం ఎస్సై కేసు నమోదు చేశారు.

మృతుడి ఆచూకీ గుర్తింపు

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట పట్టణంలోని గూడ్స్ రైల్వే స్టేషన్ సమీపంలో రైలు పట్టాలపై లభ్యమైన మృతదేహం ఆచూకీని రైల్వే పోలీసులు గుర్తించారు. మృతుడు జగ్గయ్యపేటకు వైవై కాలనీకి చెందిన పోలయ్య (18) గుర్తించినట్లు సీఐ జె.రమణ తెలిపారు. యువకుడి కుటుంబం మత్స్యకార వృత్తిలో జీవనం సాగిస్తారని.. ఇటీవల ముక్త్యాలలో పెట్టిన వలలు పోలయ్య అశ్రద్ధ కారణంగా కొట్టుకుపోవడంతో సోమవారం రాత్రి ఇంట్లో జరిగిన ఘర్షణలో తండ్రి అతడిని మందలించాడు. దీంతో క్షణికావేశంలో మంగళవారం రైల్వేపట్టాలపై కూర్చొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రైల్వే ఆసుపత్రిలో శవపరీక్ష అనంతరం మృతదేహాన్ని కుటుంబానికి అప్పటించారు. రైల్వే కార్మికుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రూ. 80 వేల విలువైన టపాసుల స్వాధీనం



చందర్లపాడు, న్యూస్‌టుడే : ముప్పాళ్లలో అక్రమంగా నిల్వ ఉంచిన టపాసులను స్వాధీనం చేసుకున్నట్లు నందిగామ-1 ఎస్సై శాతకర్ణి బుధవారం తెలిపారు. అనుమతి లేకుండా గోడౌన్‌లో నిల్వ చేసిన రూ.80 వేల విలువైన టపాసులను గుర్తించి స్వాధీనం చేసుకున్నామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు. అనుమతులు లేకుండా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనల ప్రకారం అగ్నిమాపక రక్షణ చర్యలు చేపట్టాలన్నారు.

భారీ గణనాథుని నిమజ్జన యాత్ర

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని కోదాడ రోడ్డు విజ్ఞాన్ నగర్‌లో యువత ఏర్పాటు చేసిన భారీ గణపతికి బుధవారం నిమజ్జన యాత్ర నిర్వహించారు. 18 రోజులపాటు సాగిన చవితి పందిరిలో పూజలందుకున్న స్వామి నిమజ్జనంలో ఆ ప్రాంత భక్తులంతా కలిసి పాల్గొన్నారు.

చిన్నారులకు విద్యా సామగ్రి అందజేత

నందిగామ గ్రామీణం: నందిగామ నెహ్రూనగర్‌లోని భవిత డేకేర్ కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల చిన్నారులకు బుధవారం స్థానిక చర్చ్ ఆఫ్ క్రైస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ, డూలాస్ ట్రస్ట్ ఆర్థిక సౌజన్యంతో 30 మంది పిల్లలకు పుస్తకాలు, పలకలు, బ్యాగులు పంపిణీ చేశారు. ఎంఈవో-2 ఎం.పద్మ, ట్రస్ట్ అధ్యక్షుడు పి.దేవసహాయం, కార్యదర్శి పి.మణిఆనంద్, కేవీ.నాగమల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

భూసార పరీక్షల ప్రకారం ఎరువులు వాడాలి

నందిగామ గ్రామీణం: భూసార పరీక్షల ప్రకారం పంటలకు ఎరువులు వాడాలని జిల్లా వనరుల కేంద్రం ఏడీఏ పి.మోనీషా సూచించారు. దాములూరు, సోమవరం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వరి పంటను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ మిశ్రమ ఎరువులను తగ్గించి యూరియా, పొటాష్‌ను దశల వారిగా వేయాలని చెప్పారు. నందిగామ ఏడీఏ ఐకే శ్రీనివాస్, ఏవో ఖాసిం, సర్పంచి వెంకటనారాయణ, నాయకులు తులసీరావు, జి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పట్టణ శివార్లను వీడని వరద నీటి సమస్య

వర్షం వస్తే బిక్కుబిక్కుమంటున్న ప్రజలు


విద్యానగర్ మార్గంలో మోకాళ్ల లోతు నీళ్లతో నిండి ఉన్న రైల్వే అండర్ పాసింగ్

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: గతంలో ఎన్నడూ చూడని వరద ఉద్ధృతిని చూసిన జగ్గయ్యపేట శివారు ప్రాంతాలు మూడు వారాలు దాటినా ఇంకా బురద నీటి సమస్య నుంచి బయట పడలేదు. వరద సమయంలో పట్టణాన్ని చుట్టుముట్టిన నీరు అనేక శివారు ప్రాంతాలను ముంచెత్తింది. ఇంకా కొన్ని ప్రాంతాల్లో మోకాళ్ల లోతు నీళ్లు రాకపోకలకు వీల్లేకుండా చేస్తున్నాయి. విజయవాడ రోడ్డుకు అనుసంధానంగా ఉండే విద్యానగర్ కాలనీ, ధనంబోడు కాలనీలతో పాటు మైట్ ఇంజినీరింగ్ కళాశాల మార్గం కూడా బురదమయంగా ఉంది. ఆ ప్రాంతంలోని రైల్వే అండర్ పాసింగ్ కింద గడిచిన 25 రోజులుగా మోకాళ్ల లోతు నీళ్లు నిలిచి ఉండటంతో ద్విచక్ర వాహన దారులు, పాదచారులు, ఆటోలు వెళ్లి రావడం చాలా కష్టంగా మారుతుంది.

విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు.. పట్టణం నుంచి ప్రత్యామ్నాయ మార్గంలేని ఈ శివారు ప్రాంతాలకు ఏర్పడిన ఈ రహదారి సమస్య రాకపోకలకు వీల్లేకుండా చేస్తుంది. ముఖ్యంగా ఆ ప్రాంత పాఠశాల విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లడం చాలా కష్టంగా ఉంది.

✦ యుద్ధ ప్రాతిపదికన నీటిని మోటార్లతో తోడటంతో పాటు వరద నీరు, బురద నీరు రాకుండా కట్టడి చేయాల్సి ఉంది. అండర్ పాసింగ్‌కు ఉన్న డ్రెయినేజీ వ్యవస్థకు ఇటీవల కొత్తగా కర్మాగారం కోసం ఉన్న ట్రాక్ మట్టి అడ్డుగా పడటంతో సమస్య జఠిలంగా మారింది.

✦ నీళ్లు తోడుతున్నా మళ్లీ మళ్లీ ఊరుతున్నాయని ఆ వార్డు కౌన్సిలర్ అలేఖ్య తెలిపారు. ట్రాక్‌పైన రివిట్‌మెంట్ చేస్తే మట్టి జారకుండా ఉంటుందని పేర్కొన్నారు.

✦ కింద పడిన మట్టిని తొలగించి అప్పుడు నీరు రాకుండా కట్టడి చేయాల్సి ఉంది. ఇప్పటికే ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ద్వారా రైల్వే శాఖకు కూడా లేఖలు పంపామని, తాత్కాలికంగా సమస్యను తీర్చడం కోసం గురువారం అధిక సంఖ్యలో కార్మికులను పంపి అవసరమైన మరమ్మతులు చేపడతామని మున్సిపల్ అధికారులు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి సూర్యదేవర కృషి


నందిగామలో ప్రదర్శన చేస్తున్న నాయకులు ఈశ్వరయ్య, శంకర్, కార్యకర్తలు

నందిగామ, న్యూస్‌టుడే : రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర సీపీఐ క్రమశిక్షణ కమిటీ మాజీ అధ్యక్షుడు సూర్యదేవర నాగేశ్వరరావు కృషి చేశారని రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు గుజ్జుల ఈశ్వరయ్య కొనియాడారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో బుధవారం సూర్యదేవర నాగేశ్వరరావు వర్ధంతి నిర్వహించారు. ఆయన విగ్రహానికి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వరయ్య, జిల్లా సీపీఐ కార్యదర్శి చుండూరు వెంకట సుబ్బారావు, నియోజకవర్గ కార్యదర్శి చుండూరు సుబ్బారావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు ఎర్రజెండాలతో ప్రదర్శన చేశారు. జిల్లా సీపీఐ కార్యదర్శి దోనేపూడి శంకర్, సీపీఐ సీనియర్ నాయకుడు వల్లంకొండ బ్రహ్మం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శాఖమూరు స్వర్ణలత, ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పరుచూరు రాజేంద్రబాబు, జిల్లా అధ్యక్షుడు లంక గోవిందరాజులు, నాయకులు చావా రవి, చుండూరు సుబ్బారావు, ప్రకాష్‌రావు, కట్టా చామంతి తదితరులు పాల్గొన్నారు.

దేవర సినిమా టిక్కెట్లు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

నందిగామ: జూనియర్ ఎన్టీఆర్ హీరోగా నటించిన దేవర సినిమా టిక్కెట్లు అధిక ధరకు విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని తహసీల్దారు నూతక్కి సురేష్ హెచ్చరించారు. ఈ నెల 27న విడుదల కానున్న సినిమా టిక్కెట్లు ఎక్కువ ధరకు విక్రయిస్తున్నట్లు తహసీల్దారుకు ఫిర్యాదులు రావడంతో విచారించారు. ప్రభుత్వం నిర్దేశించిన మేరకే అమ్మాలని స్పష్టం చేశారు. అనంతరం తహసీల్దారు ఆదేశాల మేరకు థియేటర్ వద్ద ఆర్ఐ కోట వేణుకుమారి, వీఆర్వోలు అధిక ధరలకు విక్రయించకుండా చర్యలు చేపట్టారు.

సానుకూల దృక్పథంతో లక్ష్య సాధన


మాట్లాడుతున్న మహాక్రతు దాసా

పరిటాల (కంచికచర్ల), న్యూస్‌టుడే : యువత తమ స్వశక్తిపై నమ్మకం కలిగి ఉన్నప్పుడే జీవితంలో రాణించగలుగుతారని హరే కృష్ణ గోకుల క్షేత్రం యువజన విభాగాధిపతి మహాక్రతు దాసా అన్నారు. పరిటాల శివారు అమిత్ర సాయి ఇంజినీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు బుధవారం నిర్వహించిన స్వీయ నిర్వహణ(సెల్ఫ్ మేనేజ్‌మెంట్) కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.రామ్మోహనరావు, ప్రిన్సిపల్ డా.ఎం.శశిధర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు


మాట్లాడుతున్న న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ ఎం.శోభారాణి

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని ఎస్టీ గురుకుల పాఠశాలలో బుధవారం సాయంత్రం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ ఎం.శోభారాణి విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యలో రాణింపుతో పాటు సామాజిక దృక్పథం అలవర్చుకొని నలుగురికి సేవ చేసే మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. బార్ అధ్యక్షుడు అన్నెపాగ సుందరరావు, ఏజీపీ టీఎల్.నరసింహారావు, న్యాయవాదులు ఎం.విజయకుమారి, దాసరి నాగేశ్వరరావు, వరప్రసాదరావు, ప్రిన్సిపల్ ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.


కోతకు గురైన పంట భూముల వద్ద కౌలు రైతు సంఘం, వ్యకాస నాయకులు

భూముల పరిశీలన

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: వరదల వల్ల కోతకు గురైన పంట భూములను బాగు చేసి రైతులకు అందించాలని కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శులు చేనుమోలు సైదులు, కోటా కల్యాణ్ ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని బలుసుపాడు, అన్నవరం, రెడ్డినాయక్ తండా తదితర గ్రామాల్లో పంట భూములను రైతులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. వరదల వల్ల రైతుల తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. నష్టపరిహారం అందించకపోతే ఈనెల 30న తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామన్నారు.

ఘనంగా దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి


దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న భాజపా నాయకులు

నందిగామ: నందిగామలో ఏకాత్మ మానవతా వాద సిద్ధాంత కర్త, అంత్యోదయ స్ఫూర్తి ప్రదాత పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని ఘనంగా నిర్వహించారు. బుధవారం స్థానిక భాజపా కార్యాలయంలో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ నియోజకవర్గ నియోజకవర్గ కన్వీనర్ తొర్లికొండ సీతారామయ్య, జిల్లా అధికార ప్రతినిధి కేధారేశ్వర శర్మ, ముక్కపాటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

నిమజ్జన యాత్రలపై ఏసీపీ నిఘా

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట ప్రాంతంలో నిమజ్జన యాత్రలపై ఏసీపీ రవికిరణ్ ప్రత్యేక దృష్టి సారించారు. ఇప్పటికే నిర్వాహకులతో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేసిన ఆయన బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో జరిగే నిమజ్జన యాత్రల్లో స్వయంగా పాల్గొని పర్యవేక్షించారు. నిర్వాహకులకు పలు సూచనలు చేస్తూ నిమజ్జన యాత్రలు సజావుగా సాగేలా అవసరమైన సూచనలు చేశారు.

ముగిసిన మండల స్థాయి ఆటల పోటీలు

నందిగామ గ్రామీణం, జగ్గయ్యపేట: నందిగామ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎస్‌జీఎఫ్ మండల స్థాయి ఆటల పోటీలు బుధవారం ముగిశాయి. బాలుర అండర్-14, అండర్-17 విభాగంలో కబడ్డీ, ఖోఖో, షటిల్, చదరంగం, వాలీబాల్, యోగా పోటీలు నిర్వహించి నియోజకవర్గస్థాయి జట్లు ఎంపిక చేశారు. ఈ నెల 26 నుంచి నియోజకవర్గ స్థాయి ఆటల పోటీలు నిర్వహిస్తారు. జగ్గయ్యపేట బాలుర హైస్కూల్ క్రీడా ప్రాంగణంలో ఎన్టీఆర్ జిల్లా గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మండల, నియోజక వర్గ స్థాయి క్రీడాపోటీలను బుధవారం ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య ప్రారంభించారు.


ధర్నా చేస్తున్న గోపాల్, కార్మికులు

మధ్యాహ్న భోజన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: లింగాలపాడు జడ్పీ ఉన్నత పాఠశాల, ఎంపీపీ పాఠశాలల్లో అక్రమంగా తొలగించిన మధ్యాహ్న భోజన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కటారపు గోపాల్ డిమాండు చేశారు. పాఠశాలల్లో తొలగించిన మధ్యాహ్న భోజన కార్మికులతో కలిసి బుధవారం పాఠశాలల వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23 సంవత్సరాలుగా పని చేస్తున్న తొమ్మిది మంది కార్మికులను తొలగించారని.. ఎంఈవో, ప్రధానోపాధ్యాయులు రాజకీయ వేధింపులకు లొంగొద్దని కోరారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు జి.గోపినాయక్, నాయకులు వెంకటేష్, ఖాజా, కార్మికులు వేల్పుల ఏసోబు, కళావతి, సత్యవతి తదితరులున్నారు.

ఎన్‌సీసీకి విద్యార్థుల ఎంపిక


ప్రవేశం పొందిన విద్యార్థులతో ప్రిన్సిపల్ రాయప్ప, పాండే తదితరులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : నందిగామ కేవీఆర్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు ఎన్‌సీసీలో ప్రవేశానికి ఎంపిక పరీక్షలు నిర్వహించారు. ఎన్‌సీసీ 17వ ఆంధ్రా బెటాలియన్ కమాండింగ్ అధికారి లెఫ్టినెంట్ కల్నల్ జీసీ పాండే ఆధ్వర్యంలో పరుగు, రాత పరీక్షలు నిర్వహించి 32 మందిని ఎంపిక చేశారు. ఎన్‌సీసీపై అవగాహన కల్పించారు. ప్రిన్సిపల్ పి.రాయప్ప, కళాశాల ఎన్‌సీసీ అధికారి లెఫ్టినెంట్ పి.రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని రామిరెడ్డిపల్లి, గోళ్లమూడి, కమ్మవారిపాలెం, పల్లగిరి గ్రామాల్లో గత ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన ఉపాధి హామీ పథకం పనులపై సామాజిక తనిఖీ నిర్వహించారు. ఆయా పంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలు నిర్వహించి చేసిన పనుల గురించి చర్చించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీవో శరత్, ఎస్ఆర్పీ సీహెచ్.రాజు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ తూర్పు

స్వచ్ఛతపై విద్యార్థులకు అవగాహన


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఆర్‌ఆర్‌ఆర్ సిబ్బంది

విజయవాడ నగరపాలక సంస్థ: నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు స్వచ్ఛతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సింగ్ నగర్‌లోని ఆర్‌ఆర్‌ఆర్(రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్) కేంద్రం ఆధ్వర్యంలో సింగ్ నగర్ ఎంకే బేగ్ పాఠశాల విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

హిందీ ప్రచార సభ పోటీల్లో ప్రతిభ

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : హిందీ వారం సందర్భంగా ఇటీవల దక్షిణ భారత హిందీ ప్రచార సభ విజయవాడ ఆధ్వర్యంలో మాచవరంలోని కార్యాలయంలో నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో పీబీ సిద్ధార్థ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపి బహుమతులు సాధించారని ప్రిన్సిపల్ చుండి వెంకటేశ్వర్లు తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న చందన్‌సింగ్ ప్రథమ, జూనియర్ ఇంటర్ విద్యార్థి దేవోల్‌కుమార్ ప్రజాపత్ ద్వితీయ బహుమతి సాధించారని పేర్కొన్నారు. వారిని బుధవారం అధ్యాపకులు, ప్రిన్సిపల్ అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80085 74652

స్పందనకు వందనం

✦ 5వ డివిజన్ ఫిలిం కాలనీ మూడో రోడ్డు నుంచి క్రీస్తురాజపురానికి వెళ్లే మార్గంలో భూగర్భ డ్రెయినేజీ మ్యాన్ హోల్, మాచవరం కార్మికనగర్ 32-40/1-14ఎ ఇంటి ఎదురుగా మ్యాన్‌హోల్ పొంగుతోందని స్థానిక నివాసి పరమేశ్వరరావు, బాలాజీలు మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా ఏఈ నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన పూడిక తీయించారు.

? మూడో డివిజన్ కరెన్సీనగర్ కడియాల రామకృష్ణారావు వీధిలో నెల కిందట రోడ్డు వారగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించడం లేదు. **- జనార్దన్**

✔ చెత్త తొలగిస్తాం. **- ఆంథోనీ, శానిటరీ అధికారి**

? పిన్నమనేని పాలీక్లినిక్ రోడ్డు మున్సిపల్ ఎంప్లాయీస్ కాలనీ ఆరో రోడ్డులో భూగర్భ డ్రెయినేజీ పొంగి ఇళ్లల్లోకి వస్తోంది. **- మాధవి**

✔ పూడిక తీయిస్తాం. **- జశ్వంత్, ఏఈ**

– న్యూస్‌టుడే, కరెన్సీనగర్

గర్భకోశ క్యాన్సర్‌పై అవగాహన

మొగల్రాజపురం (విజయవాడ సిటీ): సిద్ధార్థ ఫార్మసీ కళాశాల ఫార్మాస్యూటికల్ ఎనాలసిస్ విభాగం ఆధ్వర్యంలో గర్భకోశ క్యాన్సర్‌పై బుధవారం విద్యార్థులు అవగాహన కల్పించారు. మొగల్రాజపురంలోని మదర్‌థెరెసా, సిద్ధార్థ జంక్షన్, డీవీ మానర్ హోటల్ కూడళ్ల వద్ద విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు. క్యాన్సర్‌కు కారణాలు, లక్షణాల గురించి మహిళలకు వివరించారు. సదరు లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయవద్దని, వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచంటి సునీత, కార్యక్రమం సమన్వయకర్త పి.శ్వేత పాల్గొన్నారు.

వరద బాధితులకు.. బ్యాంకుల భరోసా

ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా రుణాలు
సేవలు వినియోగించుకున్న ముంపు వాసులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

వరదలు ముంచెత్తడంతో నగరంలోని పలు ప్రాంతాల ప్రజలు విలవిల్లాడిపోయారు. ఆస్తి, వాహన ఇలా వివిధ రూపాల్లో వారికి తీవ్ర నష్టం వాటిల్లింది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బాధితులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. దీనికి ప్రభుత్వ జాతీయ బ్యాంకులు స్పందించాయి. తమ దగ్గర రుణాలు తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా భరోసా కల్పించేందుకు బ్యాంకు అధికారులు ముందుకొచ్చారు. ఈ క్రమంలో విజయవాడ సబ్‌కలెక్టరేట్ ప్రాంగణంలోని ఆడిటోరియంలో బ్యాంకింగ్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 13 బ్యాంకులు తమ శిబిరాలను ఏర్పాటు చేసి సేవలందించాయి. ఆయా బ్యాంకుల ప్రతినిధులు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న వారికి రుణాలు ఇవ్వడానికి దరఖాస్తులు స్వీకరించారు.


వివరాలు నమోదు చేస్తున్న బ్యాంకింగ్ సిబ్బంది

సేవలు సద్వినియోగం..

బ్యాంకింగ్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని వరద బాధితులు వినియోగించుకున్నారు. తమ బ్యాంక్‌లో రుణం తీసుకున్న వారికి ఆపద సమయంలో అండగా నిలవాలనే లక్ష్యంతో ఏడాది మారటోరియంతో రుణాలు రీ షెడ్యూల్ చేస్తున్నారు. ముంపు బారిన పడిన గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న కుటుంబాలకు రూ.50 వేలు.. ఆపై అంతస్తులో ఉన్న వారికి రూ.25 వేల చొప్పున రుణాలు మంజూరు చేస్తున్నారు. ఈ కేంద్రాన్ని నాలుగు రోజుల పాటు నిర్వహించారు. ఇప్పటి వరకు 3,136 ఖాతాలకు రూ.175.54 కోట్ల విలువైన బ్యాంకింగ్ సేవలు అందించారు. వాటిలో 2,145 రుణ ఖాతాలకు సంబంధించి రూ.164.95 కోట్లకు రీషెడ్యూలింగ్ చేశారు. కొత్తగా 991 ఖాతాలకు రూ.10.59 కోట్ల మేర రుణాలు మంజూరు చేశారు.

693 క్లెయిమ్‌ల పరిష్కారం..

వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న వాహనాలు, ఇళ్లు, దుకాణాలతో పాటు చిన్న, మధ్యతరహా వ్యాపార సముదాయాలకు సంబంధించిన బీమా క్లెయిమ్‌లు వేగంగా జరుగుతున్నాయి. మోటారు వాహనాలకు సంబంధించి 11,046 బీమా పరిహార దరఖాస్తులు రిజిస్టర్ కాగా 5,399 క్లెయిమ్‌లు పరిష్కరించారు. వాహనేతర విభాగానికి సంబంధించినవి 1,343 రిజిస్టర్ కాగా.. 693 పరిష్కారమయ్యాయి. మిగిలిన క్లెయిమ్‌లు త్వరలోనే పరిష్కారం అవుతాయని జిల్లా అధికారులు చెబుతున్నారు.

ఉపయుక్తంగా ఉంటుంది



వరదల వల్ల వివిధ రూపాల్లో ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. గృహోపకరణాలు, ద్విచక్ర వాహనాలకు మరమ్మతులు చేయించాలంటే చాలా ఖర్చవుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో అప్పు ఇవ్వడానికి కూడా ఆలోచిస్తారు. ఇచ్చిన అధిక వడ్డీలు వల్ల ఆర్థిక భారం పడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న వారికి రుణాలు రీషెడ్యూల్ చేయడం ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది.

- కె.వి.రమణ, రామకృష్ణాపురం

వెసులుబాటు కలుగుతోంది



కొన్నేళ్ల నుంచి ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాను. నాకు రెండు సొంత ఆటోలు ఉన్నాయి. యూనియన్ బ్యాంక్ నుంచి రుణం తీసుకొన్నా. వరదల కారణంగా రెండు వాహనాలు మరమ్మతులకు గురయ్యాయి. బయట రూ.60 వేల వరకు అప్పు తీసుకొని వాటి కోసం ఖర్చు చేశాను. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుతో వరద బాధితులకు బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయని సమాచారం తెలిసింది. వెళ్లి దరఖాస్తు చేశాను. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి వెసులుబాటు ఏర్పడుతుంది.

- ఎం.మన్మథరావు , రాజీవ్‌నగర్

క్రీడా సదుపాయాలన్నీ కల్పిస్తాం


ఆత్మీయ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ఫన్ టైమ్ క్లబ్ సభ్యులు

పటమట, న్యూస్‌టుడే : ఫన్ టైమ్ రిక్రియేషన్ సెంటర్‌ను సంప్రదాయాలతో పాటు ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇస్తూ నిర్వహిస్తున్నారని, ఇక్కడ అన్ని క్రీడా సదుపాయాలు ఉండేలా అభివృద్ధి చేస్తామని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) అన్నారు. బుధవారం పటమటలోని ఫన్ టైమ్ క్లబ్‌లో సభ్యులు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఎంపీ చిన్ని, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు ఎంపీ, ఎమ్మెల్యేలను ఘనంగా సత్కరించారు. అనంతరం క్లబ్‌లోని జిమ్, ఇండోర్ స్టేడియంను వారు సందర్శించారు. ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ క్లబ్ సభ్యులు కోరిన విధంగా షటిల్ కోర్టు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు సహకరిస్తానన్నారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొప్పన భవకుమార్, కార్పొరేటర్లు దేవినేని అపర్ణ, సాంబశివరావు, క్లబ్ అధ్యక్షుడు బొర్రా రాధాకృష్ణ(గాంధీ), ఉపాధ్యక్షురాలు అట్లూరి సుమబిందు, కార్యదర్శి కిలారు వెంకట శివాజీ, కార్యనిర్వాహక కార్యదర్శి కొసరాజు విజయబాబు, కోశాధికారి ముప్పవరపు సతీష్ బాబు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర విచారణ జరిపించాలి

పున్నమ్మతోట (విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : తిరుమలలో జరిగిన అపచారాలు, అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని కోరుతూ కొర్రపోలు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పున్నమ్మతోటలోని తితిదే కల్యాణ మండపం సమీపంలో నిరహార దీక్ష శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. శిబిరాన్ని శివస్వామి సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో నాగలింగం శివాజీ, తిరుమలరావు, చిట్టిబాబు, గణేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఆలయాల్లో అన్యమత ఉద్యోగులను, కాంట్రాక్టర్లను వెంటనే తొలగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.


దీక్షా శిబిరంలో కూర్చున్న శ్రీనివాసరావుకు సంఘీభావం తెలుపుతున్న శివస్వామి, శివాజీ తదితరులు

రాష్ట్ర అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌నకు పీబీ సిద్ధార్థ అథ్లెట్లు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : స్థానిక పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ జూనియర్ కళాశాలకు చెందిన పలువురు అథ్లెట్లు రాష్ట్ర ఛాంపియన్‌షిప్‌నకు అర్హత సాధించారని కళాశాల ప్రిన్సిపల్ చుండి వెంకటేశ్వర్లు తెలిపారు. జిల్లా అథ్లెటిక్స్ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 22న వీపీ సిద్ధార్థ పబ్లిక్ స్కూల్ మైదానంలో నిర్వహించిన జిల్లా జూనియర్ అథ్లెటిక్స్ జట్టు ఎంపిక పోటీల్లో మెరుగైన ప్రతిభ ప్రదర్శించి జట్టులో స్థానం సాధించారని పేర్కొన్నారు. అండర్-20 బాలుర విభాగంలో సీహెచ్ నాగ నరేష్ (జావెలిన్), జి.బాలభాస్కర్ (100మీటర్లు), వి.యశ్వంత్ (5,000మీటర్ల రేస్ వాక్), కె.వినయ్‌కుమార్ (1,500 మీటర్లు)లు వచ్చే నెల 4 నుంచి 6వ తేదీ వరకు రాజమహేంద్రవరంలో జరిగే రాష్ట్ర స్థాయి జూనియర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో తలపడే ఉమ్మడి కృష్ణా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని వివరించారు. అథ్లెట్లను, పీడీ కె.మార్కండేయులును బుధవారం పలువురు అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

స్కూల్ గేమ్స్ సాఫ్ట్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక


జట్టుకు ఎంపికైన క్రీడాకారులతో వి.రవికాంత, ఎంపిక కమిటీ సభ్యులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : స్థానిక పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జిల్లా స్కూల్ గేమ్స్ అండర్-19 బాలబాలికల సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ జట్ల ఎంపిక పోటీలు బుధవారం జరిగాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. పోటీల్లో సుమారు వంద మంది క్రీడాకారులు తలపడ్డారు. వారిలో ప్రతిభగల క్రీడాకారులను ఎంపిక చేశామని జిల్లా స్కూల్ గేమ్స్ అండర్-19 కార్యనిర్వాహక కార్యదర్శి వి.రవికాంత తెలిపారు. ఎంపిక కమిటీ సభ్యులుగా కైలా కిషోర్, వై.శ్యామల, రాయన సురేష్, కె.మార్కండేయులు వ్యవహరించగా.. సీనియర్ పీడీ కేవీ నారాయణరావు పర్యవేక్షించారు. ఎంపికైన జిల్లా సాఫ్ట్‌బాల్ బాలబాలికల జట్లు వచ్చే నెల 2 నుంచి 4వ తేదీ వరకు పెదవేగిలోని రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో తలపడతాయన్నారు. రాష్ట్ర బేస్‌బాల్ పోటీల వేదిక, తేదీలు ఖరారు కాలేదన్నారు.

రూ.లక్ష జమ చేయండి

పిటిషనర్‌కు హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: విజయవాడ గుణదల పరిధిలోని కార్మెల్‌నగర్‌లో ఓ అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్లకు నిబంధనలకు విరుద్ధంగా ఆక్యుపెన్సీ ధ్రువపత్రం ఇచ్చారని, బాధ్యులైన విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పిల్ దాఖలు చేసిన పిటిషనర్‌ను రిజిస్ట్రీ వద్ద రూ.లక్ష జమచేయాలని హైకోర్టు ఆదేశించింది. పిల్ దాఖలు చేయడం వెనుక సదుద్దేశం ఉందా? లేదా? అనే విషయాన్ని తేల్చేందుకు ముందుగా రూ.లక్ష జమకు ఆదేశిస్తున్నట్లు వెల్లడించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసింది.

✦ గుణదల పరిధిలోని కార్మెల్‌నగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన 90 ఫ్లాట్లకు ఆక్యుపెన్సీ ధ్రువపత్రం ఇచ్చిన విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏపీ యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్టీఐ క్యాంపెయిన్ అధ్యక్షుడు ఎన్.సత్యనారాయణ హైకోర్టులో పిల్ వేశారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. వ్యవసాయ భూమిని కన్వర్షన్ చేయకుండా ఫ్లాట్లు నిర్మించారన్నారు. అన్ని అనుమతులు ఉన్నాయా లేవా అనే విషయాన్ని పరిశీలించకుండా అధికారులు ఆక్యుపెన్సీ ధ్రువపత్రం ఇచ్చారన్నారు. బిల్డర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. నిబంధనల మేరకు అనుమతులు పొందామన్నారు. పిటిషనర్ సతీమణి ఫ్లాట్ కొనుగోలు చేసేందుకు ప్రయత్నించారన్నారు. విక్రయించకపోవడంతో పిల్ వేశారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. దీంతో పిటిషనర్‌ను రూ.లక్ష జమచేయాలని ధర్మాసనం ఆదేశించింది. విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి


మాట్లాడుతున్న జి.సమరం

పటమట, న్యూస్‌టుడే : వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకుంటేనే మనిషి జీవన ప్రమాణాలు పెరుగుతాయని స్వచ్ఛ భారత్ వీఎంసీ బ్రాండ్ అంబాసిడర్ జి.సమరం అన్నారు. బుధవారం బెంజ్‌సర్కిల్ సమీపంలోని నాసిక్త కేంద్రంలో ఎన్టీఆర్ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ, వీఎంసీ సంయుక్త ఆధ్వర్యంలో 'స్వచ్ఛ భారత్ వైపు స్వచ్ఛమైన అడుగు' అనే అంశంపై వ్యాస రచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు అక్టోబర్ 1న వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేస్తామని పేర్కొన్నారు. నియంత, రష్మీ, రెడ్ క్రాస్ సిబ్బంది, సభ్యులు పాల్గొన్నారు.

క్షయ నిర్మూలనకు కృషి

పటమట, న్యూస్‌టుడే : క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని డాక్టర్ ఆర్.స్వర్ణలత అన్నారు. బుధవారం వాసవ్య మహిళ మండలి ఆధ్వర్యంలో ప్రపంచ ఊపిరితిత్తుల దినోత్సవం సందర్భంగా ఆటోనగర్‌లోని 6వ రోడ్డులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని సందర్శించిన 8 మంది వద్ద నుంచి కళ్లె సేకరించామన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ కె.శ్రీనివాసరావు, ఫిరోజ్ బాషా, ఫార్మసిస్ట్ ఎం.అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సర్కిల్-I కార్యాలయం వద్ద మెప్మా బజార్

విజయవాడ నగరపాలక సంస్థ: నగరపాలక సంస్థ పరిధిలోని పొదుపు సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకం కోసం ఈ నెల 28, 29 తేదీల్లో సర్కిల్-1 కార్యాలయ ప్రాంగణంలో మెప్మా బజార్ నిర్వహిస్తున్నట్లు సామాజికాభివృద్ధి సంస్థ (యూసీడీ) ప్రాజెక్టు అధికారి వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా పొదుపు సంఘాల మహిళలు తమ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునేందుకు ఏర్పాటు చేస్తున్న మెప్మా బజార్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నగరాన్ని అగ్రస్థానంలో నిలపాలి

విజయవాడ నగరపాలక సంస్థ: నగరాన్ని స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అగ్రస్థానంలో నిలిపేందుకు అధికారులు, ఉద్యోగులు ప్రత్యేక కృషి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ కోరారు. మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అర్బన్ అఫైర్స్ ఆధ్వర్యంలో బుధవారం ప్రధాన కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ శాఖ సంయుక్త కార్యదర్శి రూప మిశ్రా అధికారులకు పలు సూచనలు చేశారు. కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నగరాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పలు విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

లబ్బీపేట(విజయవాడ సిటీ): మొగల్రాజపురం సెక్షన్, లబ్బీపేట విద్యుత్తు ఉపకేంద్రం, 11కేవీ లబ్బీపేట ఫీడర్ పరిధిలో మరమ్మతుల నేపథ్యంలో గురువారం ఉదయం 8.30 నుంచి 9.30 వరకు పిచ్చయ్య వీధి, మసీదు వీధి, దుర్గారైస్ మిల్లు ఏరియా, పైడయ్య వీధి, వెంకటేశ్వరస్వామి ఆలయం రోడ్డు, లబ్బీపేట, పశువుల హాస్పటల్ రోడ్డు, బందరు రోడ్డు ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్నామని ఏపీసీపీడీసీఎల్ ఈఈ పి.రవీంద్రబాబు తెలిపారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

'జగన్‌ను ప్రజలు అసహ్యించుకుంటున్నారు'


'ఇది మంచి ప్రభుత్వం' స్టిక్కర్‌ను గేటుకు అంటిస్తున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

పటమట, న్యూస్‌టుడే : అసత్యాలతో మభ్య పెట్టాలని చూస్తున్న మాజీ సీఎం జగన్‌ను రాష్ట్ర ప్రజలు విమర్శిస్తున్నారని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. తిరుమల లడ్డూను కల్తీ చేయడం, వరద నీటిలోకి బోట్లు పంపి ప్రకాశం బ్యారేజీకి నష్టం చేయాలని చూడటం వంటి చర్యలతో జగన్‌ను ప్రజలు అసహ్యించుకుంటున్నారని తెలిపారు. బుధవారం తూర్పు నియోజకవర్గ పరిధిలోని 12,13 డివిజన్లలో నిర్వహించిన 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఆయన పాల్గొని డివిజన్ ప్రజలతో మాట్లాడి కర పత్రాలు పంపిణీ చేసి, స్టిక్కర్లు అంటించారు. కార్పొరేటర్లు ముమ్మనేని ప్రసాద్, పొట్లూరి సాయిబాబు, నాయకులు గద్దె ప్రసాద్, శాయన బుజ్జి, మహ్మద్ ఖాలీక్, వేములపల్లి శ్రీనివాస్, జక్కుల సుబ్బారావు, తమ్మల శేషుబాబు, మేదరమెట్ల నారాయణ, కామినేని రవి తదితరులు పాల్గొన్నారు.

పటమట, న్యూస్‌టుడే : 12వ డివిజన్ సంజయ్ గాంధీ కాలనీలో సంజీవయ్య ప్రభుత్వ పాఠశాల ఆవరణలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ పంపిణీ చేశారు. వైద్యులు ఎండీ ఉస్మాన్, దత్తాచారి, మోతీబాబు, స్కూల్ హెచ్ఎం ఏకాంబరం, నాయకులు శాయన సత్యనారాయణ, మేదరమెట్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కంప్యూటర్ రంగంలో సమగ్రాభివృద్ధికి తోడ్పాటు


రిసోర్సు పర్సన్ గురుప్రసాద్‌ను సన్మానిస్తున్న సిస్టర్ క్యాండీ తదితరులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : నూతన సాంకేతికతలను అందిపుచ్చుకొని సమగ్ర అభివృద్ధికి పాటుపడాలని కంప్యూటర్ రంగ నిపుణుడు గురుప్రసాద్ అన్నారు. ఆంధ్రా లయోల ఇంజినీరింగ్ కళాశాల ఐటీ, సీఎస్ఈ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో 'బీట్ ఫర్ బిజినెస్ ఇంటెలిజెన్స్' అంశంపై మూడు రోజుల కార్యశాల బుధవారంతో ముగిసింది. కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ సేవలు, యాప్‌లు, క్లౌడ్ ఆధారిత దత్తాంశ సేకరణలు, వాటిని దృశ్యమాలికలో విపులీకరించారు. కళాశాల ఐక్యూఏసీ సమన్వయకర్త సిస్టర్ క్యాండీ డికోజా, ఐటీ విభాగాధిపతి వి.విద్యా సాగర్, సీఎస్ఈ విభాగాధిపతి ఎల్.కన్యాకుమారి పర్యవేక్షించారు.

ఏపీ స్టేట్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌ల వార్షిక సమావేశం

కృష్ణలంక: ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకర్స్ అండ్ క్రెడిట్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్, విజయవాడ 7వ వార్షికోత్సవ సమావేశాన్ని బుధవారం ఎంబీ విజ్ఞాన కేంద్రంలో నిర్వహించింది. సమావేశంలో భాగంగా 2023-24 ఫెడరేషన్ ఆర్థిక కార్యకలాపాల నివేదిక సమర్పించారు. అధ్యక్షుడు చిట్టూరి రవీంద్ర, ఉపాధ్యక్షుడు అబ్దుల్ జిలాని, కార్యదర్శి చలసాని రాఘవేంద్రరావు తదితరులు పాల్గొన్నారు.


అమ్మవార్ల వేషధారణలో విద్యార్థినులు

అలరించిన చిన్నారులు

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : దసరా ఉత్సవాలు సిద్ధార్థ పబ్లిక్ పాఠశాలలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నవరాత్రులలో అమ్మవారు దర్శనమిచ్చే అలంకారాలను విద్యార్థులు ధరించి ఆకట్టుకున్నారు. కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ మేడా సీతారామయ్య పర్యవేక్షించారు.

విజయవాడ పశ్చిమ

స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం



సరకుల కిట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే సుజనాచౌదరి

భవానీపురం, న్యూస్‌టుడే: తోటి వారికి సాయం అందించాలనే మంచి మనసుతో కార్పొరేట్, స్వచ్ఛంద సంస్థలు వరద బాధితులకు సహకారం అందించడం అభినందనీయమని ఎమ్మెల్యే సుజనాచౌదరి పేర్కొన్నారు. ఇన్ఫోసిస్ ఫౌండేషన్, శ్రీరామకృష్ణ సేవా శ్రమ ఆధ్వర్యంలో 2 వేల మందికి ఊర్మిళానగర్‌లోని కల్యాణ మండపంలో వరద బాధితులకు నిత్యావసర సరకులు, దుస్తులు అందించే కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుజనాచౌదరి మాట్లాడుతూ.. వరదల కారణంగా నిరాశ్రయులైన బాధితులను ఆదుకునేందుకు మానవతా దృక్పథంతో ఇన్ఫోసిస్, శ్రీరామకృష్ణ సేవాశ్రమ సరకులు అందించడం అభినందనీయమని తెలిపారు. సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. వరద విపత్తు సమయంలో సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలోనూ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీరామకృష్ణ సేవా శ్రమ ప్రతినిధి స్వామి జపానంద మహరాజ్ మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా అనేక సేవా కార్యక్రమాలను దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భాజపా, తెదేపా, జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ప్రజా ప్రయోజనాలే కూటమి ప్రభుత్వ లక్ష్యం

చిట్టినగర్, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పశ్చిమ ఎమ్మెల్యే సుజనాచౌదరి అన్నారు. 54వ డివిజన్ వించిపేటలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్డీయే 100 రోజుల పాలనలో ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అనేక సంక్షేమ పథకాలను రూపొందించి అందించడం వల్లనే ప్రజలు ఇది మంచి ప్రభుత్వమని చెబుతున్నారని అన్నారు. వరదలో తిరిగి ప్రజల కష్టాలను కళ్లారా చూసి సాయం అందించడం, మంచి పాలనకు నిదర్శనంగా నిలిచాయని అన్నారు. 10 ఏళ్ల మోదీ పాలనలో 35 కోట్ల పేదలను దారిద్ర్య రేఖ నుంచి బయటకు తీసుకు వచ్చారని వివరించారు. ప్రజా ప్రమాణాలు మెరుగుపడేలా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని చెప్పారు. అనంతరం ఇంటింటికి తిరిగి ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్‌మీరా, కార్యనిర్వాహక కార్యదర్శి బేగ్, బొమ్మసాని సుబ్బారావు, అర్షద్, ఫతావుల్లా, సలీం, జోనల్ కమిషనర్ రమ్యకీర్తన, ప్రత్యేక అధికారి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛతపై విద్యార్థులకు అవగాహన



విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాల్లో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు స్వచ్ఛతపై ఈ నెల 17 నుంచి వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సింగ్ నగర్‌లోని ఆర్ ఆర్‌ఆర్(రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్) కేంద్రం ఆధ్వర్యంలో సింగ్‌నగర్ ఎంకే బేగ్ పాఠశాల విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సర్కిల్‌-1 కార్యాలయం వద్ద మెప్మా బజార్

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పరిధిలోని పొదుపు సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకం కోసం ఈ నెల 28, 29 తేదీల్లో సర్కిల్‌-1 కార్యాలయ ప్రాంగణంలో మెప్మా బజార్ నిర్వహిస్తున్నట్లు సామాజికాభివృద్ధి సంస్థ (యూసీడీ) ప్రాజెక్టు అధికారి వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా పొదుపు సంఘాల మహిళలు తమ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునేందుకు ఏర్పాటు చేస్తున్న మెప్మా బజార్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా తమ ఉత్పత్తులను విక్రయించుకొని తగిన లబ్ధి పొందాలని, తమ వ్యాపారాన్ని వృద్ధి చేసుకోవాలని ఆయన కోరారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అగ్రస్థానం సాధిద్దాం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరాన్ని స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అగ్రస్థానంలో నిలిపేందుకు అధికారులు, ఉద్యోగులు ప్రత్యేక కృషి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ కోరారు. మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అర్బన్ అఫైర్స్ ఆధ్వర్యంలో బుధవారం ప్రధాన కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ శాఖ సంయుక్త కార్యదర్శి రూప మిశ్రా అధికారులకు పలు సూచనలు చేశారు. స్థానిక సంస్థలు స్వచ్ఛ సర్వేక్షణ్, స్వచ్ఛత సేవ కార్యక్రమాల కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు, అనుసరించాల్సిన విధానాన్ని వివరించారు. కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నగరాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పలు విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్టీసీ ఛైర్మన్‌గా కొనకళ్ల నియామకంపై హర్షం

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఛైర్మన్‌గా బీసీ నాయకులు మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ నియామకంపై ఏపీఎస్‌ఆర్టీసీ బీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శేషగిరిరావు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఆర్టీసీలో 46 శాతం బీసీ ఉద్యోగులు పని చేస్తున్నారని, అనుభవజ్ఞుడైన నాయకుడిని ఛైర్మన్‌గా నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు అసోసియేషన్ తరఫున కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఆర్టీసీ ప్రగతి, ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

వరద బాధితులకు.. బ్యాంకుల భరోసా

ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా రుణాలు
సేవలు వినియోగించుకున్న ముంపు వాసులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

వరదలు ముంచెత్తడంతో నగరంలోని పలు ప్రాంతాల ప్రజలు విలవిల్లాడిపోయారు. ఆస్తి, వాహన ఇలా వివిధ రూపాల్లో వారికి తీవ్ర నష్టం వాటిల్లింది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బాధితులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. దీనికి ప్రభుత్వ జాతీయ బ్యాంకులు స్పందించాయి. తమ దగ్గర రుణాలు తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా భరోసా కల్పించేందుకు బ్యాంకు అధికారులు ముందుకొచ్చారు. ఈ క్రమంలో విజయవాడ సబ్‌కలెక్టరేట్ ప్రాంగణంలోని ఆడిటోరియంలో బ్యాంకింగ్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 13 బ్యాంకులు తమ శిబిరాలను ఏర్పాటు చేసి సేవలందించాయి. ఆయా బ్యాంకుల ప్రతినిధులు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న వారికి రుణాలు ఇవ్వడానికి దరఖాస్తులు స్వీకరించారు.



వివరాలు నమోదు చేస్తున్న బ్యాంకింగ్ సిబ్బంది

సేవలు సద్వినియోగం..

బ్యాంకింగ్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని వరద బాధితులు వినియోగించుకున్నారు. తమ బ్యాంక్‌లో రుణం తీసుకున్న వారికి ఆపద సమయంలో అండగా నిలవాలనే లక్ష్యంతో ఏడాది మారటోరియంతో రుణాలు రీ షెడ్యూల్ చేస్తున్నారు. ముంపు బారిన పడిన గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న కుటుంబాలకు రూ.50 వేలు.. ఆపై అంతస్తులో ఉన్న వారికి రూ.25 వేల చొప్పున రుణాలు మంజూరు చేస్తున్నారు. ఈ కేంద్రాన్ని నాలుగు రోజుల పాటు నిర్వహించారు. ఇప్పటి వరకు 3,136 ఖాతాలకు రూ.175.54 కోట్ల విలువైన బ్యాంకింగ్ సేవలు అందించారు. వాటిలో 2,145 రుణ ఖాతాలకు సంబంధించి రూ.164.95 కోట్లకు రీషెడ్యూలింగ్ చేశారు. కొత్తగా 991 ఖాతాలకు రూ.10.59 కోట్ల మేర రుణాలు మంజూరు చేశారు.

693 క్లెయిమ్‌ల పరిష్కారం..

వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న వాహనాలు, ఇళ్లు, దుకాణాలతో పాటు చిన్న, మధ్యతరహా వ్యాపార సముదాయాలకు సంబంధించిన బీమా క్లెయిమ్‌లు వేగంగా జరుగుతున్నాయి. మోటారు వాహనాలకు సంబంధించి 11,046 బీమా పరిహార దరఖాస్తులు రిజిస్టర్ కాగా 5,399 క్లెయిమ్‌లు పరిష్కరించారు. వాహనేతర విభాగానికి సంబంధించినవి 1,343 రిజిస్టర్ కాగా.. 693 పరిష్కారమయ్యాయి. మిగిలిన క్లెయిమ్‌లు త్వరలోనే పరిష్కారం అవుతాయని జిల్లా అధికారులు చెబుతున్నారు.

ఉపయుక్తంగా ఉంటుంది



వరదల వల్ల వివిధ రూపాల్లో ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. గృహోపకరణాలు, ద్విచక్ర వాహనాలకు మరమ్మతులు చేయించాలంటే చాలా ఖర్చవుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో అప్పు ఇవ్వడానికి కూడా ఆలోచిస్తారు. ఇచ్చిన అధిక వడ్డీలు వల్ల ఆర్థిక భారం పడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న వారికి రుణాలు రీషెడ్యూల్ చేయడం ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది.

- కె.వి.రమణ, రామకృష్ణాపురం

వెసులుబాటు కలుగుతోంది



కస్పేట్ల నుంచి ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాను. నాకు రెండు సొంత ఆటోలు ఉన్నాయి. యూనియన్ బ్యాంక్ నుంచి రుణం తీసుకున్నాను. వరదల కారణంగా రెండు వాహనాలు మరమ్మతులకు గురయ్యాయి. బయట రూ.60 వేల వరకు అప్పు తీసుకొని వాటి కోసం ఖర్చు చేశాను. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుతో వరద బాధితులకు బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయని సమాచారం తెలిసింది. వెళ్లి దరఖాస్తు చేశాను. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి వెసులుబాటు ఏర్పడుతుంది.

- ఎం.మన్మధరావు , రాజీవ్‌నగర్

దీన్‌దయాళ్ ఆశయ సాధనకు కృషి



చీరలు పంపిణీ చేస్తున్న భాజపా జిల్లా ఇన్‌ఛార్జి రామబ్రహ్మం, శ్రీరామ్, రాష్ట్ర నాయకులు పట్నాయక్

చిట్టినగర్, న్యూస్‌టుడే: దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయ స్థాపనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భాజపా జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్ అన్నారు. దీన్‌దయాళ్ నగర్‌లోని భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ప్రజలకు అందిస్తున్న సేవలను క్షేత్రస్థాయికి తీసుకు వెళ్లే విధంగా ప్రతి కార్యకర్త పని చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం మహిళలకు చీరలు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి రామబ్రహ్మం, ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి బి.శివకుమార్ పట్నాయక్, కోశాధికారి అవ్వారు బుల్లబ్బాయి, ఎర్ర సునీత, ఉమాకాంత్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్‌లో సమస్యలు పరిష్కరించండి



మాట్లాడుతున్న సీపీఎం ఫ్లోర్ లీడర్ సత్యబాబు వేదికపై అధికారులు

చిట్టినగర్, న్యూస్‌టుడే: వికసిత్ భారత్‌లో ప్రజా సమస్యలు పరిష్కరించడం ఉత్తమమని సీపీఎం ఫ్లోర్ లీడర్ బోయి సత్యబాబు అన్నారు. 50వ డివిజన్ 175వ సచివాలయం వద్ద వికసిత్ భారత్ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వికసిత్ భారత్ విజన్-2047 కార్యక్రమం దీర్ఘకాల ప్రయోజనాలు సాధించాలనే విజన్ కంటే ప్రస్తుత 5 ఏళ్ల కాలంలో చేపట్టాల్సిన తక్షణ సమస్యలపై స్పందించడం మంచిదన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసి ఉన్నత విద్యను ప్రోత్సహించాలని అన్నారు. షేక్ రాజా సాహెబ్ ఆసుపత్రిని 100 పడకలుగా అభివృద్ధి చేసి మెరుగైన వైద్య సదుపాయాలను అందుబాటులోకి తీసుకు రావాలని కోరారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఏఎంహెచ్‌వో డాక్టర్ సురేష్, పట్టణ ప్రణాళిక అధికారి బోసు తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

చాట్రాయి, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తున్న నిందితుడిని అరెస్టు చేసినట్లు నూజివీడు గ్రామీణ సీఐ కె.రామకృష్ణ తెలిపారు. చాట్రాయి పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏలూరు జిల్లా చాట్రాయి మండలం పోలవరం గ్రామానికి చెందిన కోట రవి ఇంటి వద్ద పలు ద్విచక్ర వాహనాలు ఉన్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి తనిఖీ చేశామన్నారు. అక్కడ 12 ద్విచక్ర వాహనాలు, ఒక మేకపోతును గుర్తించామన్నారు. దానిపై రవిని విచారించగా. . ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల పరిధిలో చోరీలు చేసినట్లు తెలిసిందన్నారు. తిరువూరు, ఏలూరు, చాట్రాయి పరిధిలోని వాహనాలుగా వాటిని గుర్తించామన్నారు. అనంతరం నిందితుడిని పట్టుకోవడంతో ప్రతిభ చూపిన ఎస్సై డి.రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ విజయభాస్కర్, కానిస్టేబుళ్లు విటి.విష్ణుకుమార్, కె.గిరిబాబులను అభినందిస్తూ పురస్కారాలను సీఐ అందించారు.

వరద ప్రాంతవాసులకు ఆపన్నహస్తాలు



బ్యాంకు ఉద్యోగులకు వంటపాత్రలు, వస్త్రాలు అందజేస్తున్న యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ శ్రీధర్, శంకరరావు, కొండలరావు, ఎల్లారావు



దుప్పట్లు, టవల్స్ ఇస్తున్న ఫెడరల్ బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ రీజనల్ సెక్రటరీ రమేష్‌బాబు, నాయకులు రాంబాబు, రామయ్య

విద్యాధరపురం, న్యూస్‌టుడే: వరదల్లో నష్టపోయిన బ్యాంకు ఉద్యోగులకు అండగా నిలిచిన ఆంధ్రబ్యాంక్ విశ్రాంత ఉద్యోగుల సేవలు అభినందనీయమని యూనియన్ బ్యాంక్ రీజనల్ హెడ్ శ్రీధర్ అన్నారు. ఒన్‌టౌన్ యూనియన్ బ్యాంక్ కార్యాలయం సమీపంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో వరదల్లో నష్టపోయిన చిరుద్యోగులకు వస్త్రాలు, వంటపాత్రలను విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు అందజేశారు. ఈసందర్భంగా రీజనల్ హెడ్ శ్రీధర్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు బాధిత వర్గాలకు అండగా నిలవాల్సిన స్ఫూర్తిని విశ్రాంత ఉద్యోగులు రగిలించారన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు శంకరరావు, కొండలరావు, ఎల్లారావు మాట్లాడుతూ.. ఉద్యోగుల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో డీజీఎం శారదా మూర్తి, విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు జగన్మోహనరావు, కృష్ణారావు, శివప్రసాద్, ఆంజనేయ రాజు పాల్గొన్నారు.

భరత్‌భూషణ్ ఎడ్యుకేషన్ ఛారిటబుల్ సంస్థ సౌజన్యంతో...

చిట్టినగర్, న్యూస్‌టుడే: వరద బాధితులను ఇతోధికంగా ఆదుకోవాలనే తలంపుతో ముందుకు వచ్చి సాయం అందించటం అభినందనీయమని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి కె.నాగుల్‌మీరా అన్నారు. బుధవారం కలరా ఆసుపత్రి సెంటర్‌లోని అప్పికట్ల జోసెఫ్ పాఠశాలలో ఐఆర్‌టీఎస్ విశ్రాంత ఉద్యోగి అప్పికట్ల భరత్ భూషణ్ ఎడ్యుకేషన్ ఛారిటబుల్ సంస్థ సౌజన్యంతో యునైటెడ్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు జవహర్ ఆధ్వర్యంలో వరద బాధితులకు దుస్తుల పంపిణీ చేశారు.



వృద్ధురాలికి వస్త్రాలు అందిస్తున్న తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి మీరా, ట్రస్టు అధ్యక్షుడు భరత్‌భూషణ్, జవహర్ తదితరులు

ఈ సందర్భంగా కె.నాగుల్‌మీరా మాట్లాడుతూ. . బాధితులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు. దీంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వచ్చి సహాయం చేయడం స్ఫూర్తిదాయకమని అన్నారు. భరత్ భూషణ్ సంస్థ ముందుకు వచ్చి 600 కుటుంబాలకు దుస్తులు అందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు నాయకులు గుర్రం కొండ, నాగోతి రామారావు, చంటి, కళ్యాణ్, పద్మకుమారి తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన వారికీ సేవా సంస్థల అండ

విద్యాధరపురం, న్యూస్‌టుడే: బుడమేరు వరద బాధితులకు సేవా సంస్థలు అండగా నిలవాలని ఫెడరల్ బ్యాంక్ ఎంప్లాయీస్ యూనియన్ రీజనల్ సెక్రటరీ రమేష్ బాబు అన్నారు. రామరాజ్య నగర్, కబేళా ప్రాంతాల్లో ముంపు బాధితులకు ఫెడరల్ బ్యాంకు ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో దుప్పట్లు, టవల్స్ బుధవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. కొవిడ్ సమయంలో సైతం ఉద్యోగులు సామాజిక బాధ్యతగా సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నామన్నారు. కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రటరీ రాంబాబు, రీజనల్ ఛైర్మన్ రామయ్య, ఏపీ, తెలంగాణ ఫెడరేషన్ నాయకులు శ్రీనివాసరావు, రాధాకృష్ణ, సురేష్ కుమార్ పాల్గొన్నారు.

దుప్పట్లు, సరకుల పంపిణీ

భవానీపురం, న్యూస్‌టుడే: భవానీపురంలోని వరద బాధితులకు అభ్యుదయ మహిళా మండలి ఆధ్వర్యంలో దుప్పట్లు, నిత్యావసర సరకులను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా అభ్యుదయ మహిళా మండలి అధ్యక్షురాలు వర్రె సుశీల మాట్లాడుతూ.. వరద బాధితులకు తమ వంతు సాయంగా వివిధ రూపాల్లో సహకారం అందిస్తున్నట్లుగా తెలిపారు. 2 వేల మందికి భోజనాలు అందజేసినట్లు పేర్కొన్నారు. పలువురికి సామగ్రి ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో జీవిత చౌదరి తదితరులు పాల్గొన్నారు.

మత్తుతో జీవితాలు చిత్తు



మాట్లాడుతున్న బాలభవన్ ప్రోగ్రామ్ మేనేజర్ శేఖర్‌బాబు

చిట్టినగర్, న్యూస్‌టుడే: మత్తు జీవితాలను చిత్తు చేస్తుందని నవజీవన్ బాలభవన్ ప్రోగ్రామ్ మేనేజర్ గోళ్లమూడి శేఖర్‌బాబు విద్యార్థులకు సూచించారు. చిట్టినగర్, టేనర్‌పేటలోని టీఎంహెచ్ స్కూల్లో నవజీవన్ బాలభవన్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు-దుర్వినియోగం అనే అంశంపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వల్ల బంగారు భవిష్యత్తు సర్వనాశనం అవుతుందని అన్నారు. ప్రాణాంతకమైన మత్తు పదార్థాలను సమాజం నుంచి తరిమి కొట్టాలని విద్యార్థులకు సూచించారు. ఎవరైనా వాటికి బానిసైతే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. నీతోడు మానసిక వికాస కేంద్రం కో-ఆర్డినేటర్ దేవమణి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేంద్రబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ మోసాలపై అప్రమత్తత అవసరం

మోసపోతున్న వారిలో విద్యావంతులే అధికం



మాట్లాడుతున్న పశ్చిమ ఏసీపీ దుర్గారావు, వేదికపై సీఐలు శ్రీనివాస్, దుర్గారావు, ఎస్సై పద్మ

చిట్టినగర్, న్యూస్‌టుడే: ఆన్‌లైన్ మోసాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని పశ్చిమ మండలం ఏసీపీ ఎన్ఎస్‌వికె దుర్గారావు అన్నారు. కొత్తపేట పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాలలో ఆన్‌లైన్ మోసాలపై అవగాహనా సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ.. ఆన్‌లైన్ మోసాలకు అత్యధికంగా ప్రజలు గురవుతూ రూ. లక్షలు పోగొట్టుకుంటున్నారని అన్నారు. ఆన్‌లైన్ మోసాలకు ఎక్కువగా విద్యావంతులే మోసపోతున్నారని వివరించారు. సైబర్ క్రైం సీఐ పి.శ్రీనివాస్ మాట్లాడుతూ.. విశ్రాంత ఉద్యోగులు, చదువుకున్న వారే, మోసాల పట్ల అనుభవం ఉన్న బ్యాంకు ఉద్యోగులు సైతం ఆన్‌లైన్ మోసాలకు గురికావడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందని అన్నారు. కార్యక్రమంలో కొత్తపేట సీఐ చిన కొండలరావు, సైబర్ క్రైం ఎస్సై పద్మ కళాశాల ప్రిన్సిపల్ పతంజలి శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్కూల్ గేమ్స్ సాఫ్ట్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక



ఎంపికైన క్రీడాకారులతో రవికాంత, కమిటీ సభ్యులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : స్థానిక పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జిల్లా స్కూల్ గేమ్స్ అండర్-19 బాలబాలికల సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ జట్ల ఎంపిక పోటీలు బుధవారం జరిగాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. పోటీల్లో సుమారు వంద మంది క్రీడాకారులు తలపడ్డారు. వారిలో ప్రతిభగల క్రీడాకారులను ఎంపిక చేశామని జిల్లా స్కూల్ గేమ్స్ అండర్-19 కార్యనిర్వాహక కార్యదర్శి వి.రవికాంత తెలిపారు. ఎంపిక కమిటీ సభ్యులుగా కైలా కిషోర్ (సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కృష్ణారావుపాలెం), వై.శ్యామల (సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కుంటముక్కల), రాయన సురేష్ (సాఫ్ట్‌బాల్ కోచ్, విజయవాడ), కె.మార్కండేయులు (పీడీ, పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల)లు వ్యవహరించగా.. సీనియర్ పీడీ కేవీ నారాయణరావు పర్యవేక్షించారు. ఎంపికైన జిల్లా సాఫ్ట్ బాల్ బాలబాలికల జట్లు వచ్చే నెల 2 నుంచి 4వ తేదీ వరకు పెదవేగిలోని రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో తలపడతాయన్నారు. రాష్ట్ర బేస్‌బాల్ పోటీల వేదిక, తేదీలు ఖరారు కాలేదన్నారు.

క్షయ నిర్మూలనకు కృషి

పటమట, న్యూస్‌టుడే : క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని డాక్టర్ ఆర్.స్వర్ణలత అన్నారు. బుధవారం వాసవ్య మహిళ మండలి ఆధ్వర్యంలో ప్రపంచ ఊపిరితిత్తుల దినోత్సవం సందర్భంగా ఆటోనగర్‌లోని 6వ రోడ్డులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని సందర్శించిన 8 మంది వద్ద నుంచి కళ్లె సేకరించామన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ కె.శ్రీనివాసరావు, ఫిరోజ్ బాషా, ఫార్మసిస్ట్ ఎం.అజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణకు చర్యలు



నులిపురుగుల మందు మింగిస్తున్న కార్పొరేటర్ విజయ్‌కుమార్, ప్రధానోపాధ్యాయుడు బసవేశ్వరావు, వైద్యురాలు అలేఖ్య

చిట్టినగర్, న్యూస్‌టుడే: పిల్లల ఆరోగ్యవంతులుగా ఎదగాలంటే నులి పురుగులను నలిపేద్దామని 49వ డివిజన్ భాజపా కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్ పిలుపు నిచ్చారు. చిట్టినగర్‌లోని మట్టా లాజరస్ నగరపాలక ప్రాథమిక పాఠశాలలో జాతీయ నులి పురుగుల నిర్మూలనా కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాల సీజన్‌లో కడుపులో నులిపురుగులు పెరగడం సహజంగా ఏర్పడుతుందన్నారు. విద్యార్థులు భోజనం చేసే ముందు చేతులు పరిశుభ్రం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఏఎన్ఎంలు విద్యార్థులను నులిపురుగుల మందులు మింగించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బసవేశ్వరరావు, డాక్టర్ అలేఖ్య, ఏఎన్ఎంలు సునీత, సుజాత పాల్గొన్నారు.

మరమ్మతులు చేయరు.. చెత్త తొలగించరు

ప్రబలుతున్న రోగాలు ★ పట్టించుకోవాలని ప్రజల నివేదన

చిట్టినగర్, న్యూస్‌టుడే

పాతరాజరాజేశ్వరీపేట ప్రధాన రహదారి వెంబడి కాలువలో మురుగు నీరు ప్రవహించే అవకాశం లేకుండా పోయింది. చెత్త, ఇతర వ్యర్థాలు పేరుకుపోయి తీవ్ర దుర్వాసన, దోమలు ప్రబలి వ్యాధుల బారిన పడుతున్నామని స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. కాలువలో చెత్త, చెదారం తీయక కొన్ని నెలలు గడుస్తుందని, అసలు కాలువ ఉన్న విషయాన్ని పారిశుద్ధ్య విభాగం సిబ్బంది పూర్తిగా మరిచిపోయారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారి వెంబడి సైకి మందుల దుకాణం నుంచి 6వ వీధి వరకు కాలువ ఉన్నప్పటికీ వర్షపునీరు తప్పితే ఇళ్లల్లో వాడే నీరు ఆ కాలువలోకి వచ్చే పరిస్థితి లేదు. ఆ ప్రాంతంలో అందరికీ భూగర్భ డ్రెయినేజీ కనెక్షన్లు ఉన్నాయి. దీంతో ఆ కాలువ విషయాన్ని పట్టించుకోకుండా వదిలేశారు. ఉన్న కాలువలోనైనా కనీసం చెత్త, చెదారం తీయాలని, అది కూడా చేయడం లేదని వాపోతున్నారు.



మురుగు కాలువ ఆక్రమించి ఇలా..



కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలు

కాలువ శుభ్రం చేయిస్తాం..

పాతరాజరాజేశ్వరీపేట ప్రధాన రహదారి వెంబడి కాలువను పూర్తిగా ఆక్రమించి మెట్లు, ల్యాడింగ్ నిర్మాణాలు చేశారు. కాలువ కూడా చాలా చిన్నదిగా ఉంది. పైగా భూగర్భ డ్రెయినేజీ కనెక్షన్ల వల్ల పెద్దగా కాలువ ఉపయోగం లేదు. కాలువను విస్తరించాల్సిన అవసరం ఉంది. ఇంజినీరింగ్ విభాగం అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి సమస్య పరిష్కరించే విధంగా చూస్తాం. ప్రస్తుతం ఆ కాలువలోని చెత్త, చెదారం తొలగించి పరిశుభ్రం చేస్తాం. - జి.రంగారావు, శానిటరీ అధికారి

? అజిత్‌సింగ్‌నగర్ దేవినేని గాంధీపురం రోడ్డులో చెత్త పేరుకుపోయింది. దోమలతో అంటు వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది.
- కె.గోపాలకృష్ణ, స్థానికుడు

✔ పరిశీలించి తొలగిస్తాం.
- వి.రామకోటేశ్వరరావు, ఏఎంవోహెచ్, వీఎంసీ
- న్యూస్‌టుడే, సీతారాంపురం



క్షయ నిర్మూలనకు కృషి

పటమట: క్షయ వ్యాధి నిర్మూలనలో భాగంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని డాక్టర్ ఆర్. స్వర్ణలత అన్నారు. బుధవారం వాసవ్య మహిళ మండలి ఆధ్వర్యంలో ప్రపంచ ఊపిరితిత్తుల దినోత్సవం సందర్భంగా ఆటోనగర్‌లోని 6వ రోడ్డులో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని సందర్శించిన 8 మంది వద్ద నుంచి కళ్లె సేకరించామన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ కె.శ్రీనివాసరావు, ఫిరోజ్ బాషా, పార్మసిస్ట్ ఎం.అజయ్ బాబు పాల్గొన్నారు.

విజయవాడ మధ్య

విద్యుత్తు సరఫరా నిలిపివేత నేడు

గాంధీనగర్, న్యూస్‌టుడే : విద్యుత్తు లైన్ల మరమ్మతుల దృష్ట్యా గురువారం ఉదయం 8 గంటల నుంచి 10 వరకు గాంధీనగర్ ఫీడరు పరిధిలో సరఫరా ఉండదని కార్యనిర్వాహక ఇంజినీర్ పి.రవీంద్రబాబు ఓ ప్రకటనలో తెలిపారు. ఆంధ్రరత్నరోడ్డు, ఎన్ఆర్‌పీ రోడ్డు, నార్ల వారి వీధి, గల్లా వీధి, హిందీ వీధి, జ్ఞానోలైవ్ వీధి, ఫిల్మ్ ఛాంబర్, అన్నపూర్ణ రోడ్డు, జమీందారు వీధి, సన్యాసిరాజు రోడ్డు, రైల్వేస్టేషన్ రోడ్డు, గాంధీనగర్, సాంబమూర్తి రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్తు నిలిపివేస్తామని ఆయన వివరించారు.





స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలపై అవగాహన పొందుతున్న విద్యార్థులు

స్వచ్ఛతపై అవగాహన

విజయవాడ నగరపాలక సంస్థ: స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో వివిధ కళాశాలలు, పాఠశాలల విద్యార్థులకు స్వచ్ఛతపై ఈ నెల 17 నుంచి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సింగ్ నగర్‌లోని ఆర్ఆర్ఆర్(రెడ్యూస్, రీయూజ్, రీసైకిల్) కేంద్రం ఆధ్వర్యంలో సింగ్‌నగర్ ఎంకే బేగ్ పాఠశాల విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

వరద బాధితులకు.. బ్యాంకుల భరోసా

ఫెసిలిటేషన్ కేంద్రం ద్వారా రుణాలు

సేవలు వినియోగించుకున్న ముంపు వాసులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే

వరదలు ముంచెత్తడంతో నగరంలోని పలు ప్రాంతాల ప్రజలు విలవిల్లాడిపోయారు. ఆస్తి, వాహన ఇలా వివిధ రూపాల్లో వారికి తీవ్ర నష్టం వాటిల్లింది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బాధితులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. దీనికి ప్రభుత్వ జాతీయ బ్యాంకులు స్పందించాయి. తమ దగ్గర రుణాలు తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా భరోసా కల్పించేందుకు బ్యాంకు అధికారులు ముందుకొచ్చారు. ఈ క్రమంలో విజయవాడ సబ్‌కలెక్టరేట్ ప్రాంగణంలోని ఆడిటోరియంలో బ్యాంకింగ్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. 13 బ్యాంకులు తమ శిబిరాలను ఏర్పాటు చేసి సేవలందించాయి. ఆయా బ్యాంకుల ప్రతినిధులు వరద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్న వారికి రుణాలు ఇవ్వడానికి దరఖాస్తులు స్వీకరించారు.

సేవలు సద్వినియోగం..

బ్యాంకింగ్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని వరద బాధితులు వినియోగించుకున్నారు. తమ బ్యాంక్‌లో రుణం తీసుకున్న వారికి ఆపద సమయంలో అండగా నిలవాలనే లక్ష్యంతో ఏడాది మారటోరియంతో రుణాలు రీ షెడ్యూల్ చేస్తున్నారు. ముంపు బారిన పడిన గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న



వివరాలు నమోదు చేస్తున్న బ్యాంకింగ్ సిబ్బంది

కుటుంబాలకు రూ.50 వేలు.. ఆపై అంతస్తులో ఉన్న వారికి రూ.25 వేల చొప్పున రుణాలు మంజూరు చేస్తున్నారు. ఈ కేంద్రాన్ని నాలుగు రోజుల పాటు నిర్వహించారు. ఇప్పటి వరకు 3,136 ఖాతాలకు రూ.175.54 కోట్ల విలువైన బ్యాంకింగ్ సేవలు అందించారు. వాటిలో 2,145 రుణ ఖాతాలకు సంబంధించి రూ.164.95 కోట్లకు రీషెడ్యూలింగ్ చేశారు. కొత్తగా 991 ఖాతాలకు రూ.10.59 కోట్ల మేర రుణాలు మంజూరు చేశారు.

693 క్లెయిమ్‌ల పరిష్కారం..

వర్షాలు, వరదల కారణంగా దెబ్బతిన్న వాహనాలు, ఇళ్లు, దుకాణాలతో పాటు చిన్న, మధ్యతరహా వ్యాపార సముదాయాలకు సంబంధించిన బీమా క్లెయిమ్‌లు వేగంగా జరుగుతున్నాయి. మోటారు వాహనాలకు సంబంధించి 11,046 బీమా పరిహార దరఖాస్తులు రిజిస్టర్ కాగా 5,399 క్లెయిమ్‌లు పరిష్కరించారు. వాహనేతర విభాగానికి సంబంధించినవి 1,343 రిజిస్టర్ కాగా.. 693 పరిష్కారమయ్యాయి. మిగిలిన క్లెయిమ్‌లు త్వరలోనే పరిష్కారం అవుతాయని జిల్లా అధికారులు చెబుతున్నారు.

ఉపయుక్తంగా ఉంటుంది



వరదల వల్ల వివిధ రూపాల్లో ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. గృహోపకరణాలు, ద్విచక్ర వాహనాలకు మరమ్మతులు చేయించాలంటే చాలా ఖర్చవుతోంది. ప్రస్తుత పరిస్థితుల్లో అప్పు ఇవ్వడానికి కూడా ఆలోచిస్తారు. ఇచ్చిన అధిక వడ్డీలు వల్ల ఆర్థిక భారం పడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న వారికి రుణాలు రీషెడ్యూల్ చేయడం ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది.
- కె.వి.రమణ, రామకృష్ణాపురం

వెసులుబాటు కలుగుతోంది



కొన్నేళ్ల నుంచి ఆటో నడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాను. నాకు రెండు సొంత ఆటోలు ఉన్నాయి. యూనియన్ బ్యాంక్ నుంచి రుణం తీసుకొన్నా. వరదల కారణంగా రెండు వాహనాలు మరమ్మతులకు గురయ్యాయి. బయట రూ.60 వేల వరకు అప్పు తీసుకొని వాటి కోసం ఖర్చు చేశాను. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుతో వరద బాధితులకు బ్యాంకులు రుణాలు ఇస్తున్నాయని సమాచారం తెలిసింది. వెళ్లి దరఖాస్తు చేశాను. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి వెసులుబాటు ఏర్పడుతుంది.
- ఎం.మన్మధరావు , రాజీవ్‌నగర్

సైబర్ నేరాలతో జాగ్రత్త



సూచనలిస్తున్న సీఐ బాలరాజాజీ

సత్యనారాయణపురం, న్యూస్‌టుడే : సైబర్ నేరగాళ్లు వివిధ రకాల మోసాలకు పాల్పడుతున్నారని, అప్రమత్తంగా ఉండాలని సీఐలు జానకిరామయ్య, బాలరాజాజీ అన్నారు. శారదా కళాశాలలో బుధవారం సైబర్ నేరాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి హాజరై వారు మాట్లాడారు. కొత్త యాప్‌లతో అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగేశ్వరరావు, కార్యదర్శి రామనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

28, 29 తేదీల్లో మెప్మా బజార్

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరపాలక సంస్థ పరిధిలోని పొదుపు సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకం కోసం ఈ నెల 28, 29 తేదీల్లో సర్కిల్-1 కార్యాలయ ప్రాంగణంలో మెప్మా బజార్ నిర్వహిస్తున్నట్లు సామాజికాభివృద్ధి సంస్థ (యూసీడీ) ప్రాజెక్టు అధికారి వెంకటేశ్వర్లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా పొదుపు సంఘాల మహిళలు తమ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునేందుకు ఏర్పాటు చేస్తున్న మెప్మా బజారును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా తమ ఉత్పత్తులను విక్రయించుకుని తగిన లబ్ధి పొందాలని, తమ వ్యాపారాన్ని వృద్ధి చేసుకోవాలని ఆయన కోరారు.

క్యాన్సర్ లక్షణాలుంటే నిర్లక్ష్యం వద్దు

మొగల్రాజపురం (విజయవాడ సిటీ): సిద్ధార్థ ఫార్మసీ కళాశాల ఫార్మాస్యూటికల్ ఎనాలసిస్ విభాగం ఆధ్వర్యంలో గర్భకోశ క్యాన్సర్‌పై బుధవారం విద్యార్థులు అవగాహన కల్పించారు. మొగల్రాజపురంలోని మదర్‌థెరెసా, సిద్ధార్థ జంక్షన్, డీవీ మానర్ హోటల్ కూడళ్ల వద్ద విద్యార్థులు ప్లకార్డులు ప్రదర్శించారు. క్యాన్సర్‌కు కారణాలు, లక్షణాలు గురించి మహిళలకు వివరించారు. సదరు లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయవద్దని, వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆచంటి సునీత, కార్యక్రమం సమన్వయకర్త పి.శ్వేత పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

సత్యనారాయణపురం, న్యూస్‌టుడే : ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని 33వ డివిజన్ కార్పొరేటర్ శర్మా జీమూర్తి అన్నారు. ఇటీవల వరదల్లో పుస్తకాలు, బ్యాగులు తడిసి పాడైపోయాయి. సదరు విద్యార్థులకు సత్యనారాయణపురం ఏపీటీపీఎం పాఠశాలలో బుధవారం రాత పుస్తకాలు, బ్యాగులు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పాయకాపురం, అజిత్‌సింగ్‌నగర్, కండ్రిక తదితర ప్రాంతాల్లోని తమ పాఠశాల విద్యార్థులు 250మంది పుస్తకాలు కోల్పోయారని వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ ఛైర్మన్ ఉద్దంటి వేదవతి, సభ్యులు పాల్గొన్నారు.



ఎంకే బేగ్ పాఠశాలకు చేరిన పుస్తకాలు

అజిత్‌సింగ్‌నగర్ (మధురానగర్), న్యూస్‌టుడే : బుడమేరు వరదల కారణంగా నగరంలో 7 ఉన్నత పాఠశాలలు, 15 ప్రాథమిక పాఠశాలల్లో పుస్తకాలు పాడైపోయాయి. మరికొన్ని పాఠశాలల్లో పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఆయా పాఠశాలలకు కొత్త పుస్తకాల పంపిణీకి అధికారులు చర్యలు తీసుకున్నారు. ఎంఈవో బి.వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో బుధవారం అజిత్‌సింగ్‌నగర్‌లోని ఎంకే బేగ్ పాఠశాలకు సెమిస్టర్-1 పాఠ్య పుస్తకాలు వచ్చాయి. ఇక్కడి నుంచి వీటిని అజిత్‌సింగ్‌నగర్, పాయకాపురం తదితర ప్రాంతాల్లోని పాఠశాలలకు పంపిస్తారు.

పరిశుభ్రత పాటిద్దాం




విద్యార్థులకు మందులు వేస్తున్న బాలస్వామి

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని.. భోజనం చేసే ముందు చేతులను శుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలని తెదేపా ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ బాలస్వామి పేర్కొన్నారు. బుధవారం గవర్నర్‌పేటలోని సీవీఆర్ స్కూలులో నులి పురుగుల నిర్మూలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందులు వేశారు. ఆయన మాట్లాడుతూ.. వేళ్ల గోళ్లను ఎప్పటికప్పుడు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రామింగ్ ఆఫీసర్ నిహారిక, డాక్టర్ మాధవి, ప్రధానోపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

బాయిలర్ల నిర్వహణలో అప్రమత్తత అవసరం

గాంధీనగర్, న్యూస్‌టుడే : పరిశ్రమల్లో బాయిలర్ల నిర్వహణలో యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ డైరెక్టరేట్ ఆఫ్ బాయిలర్స్ డైరెక్టర్ బి.ఉమామహేశ్వరరావు కోరారు. బుధవారం గాంధీనగర్‌లోని ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీస్‌లో నిర్వహించిన కార్యశాలలో ఆయన మాట్లాడారు. బాయిలర్ ఆపరేషన్, నిర్వహణలో అత్యాధునిక పద్ధతులను వివరించారు. బాయిలర్ పరికరాలు దెబ్బతినే తుప్పు, స్కేలింగ్ నివారణ చర్యలు తెలియజేశారు. నీటి శుద్ధి, సాధారణ బ్లోడౌన్ విధానాలు అవలంబించాలని సూచించారు. ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ డిప్యూటీ డైరెక్టర్లు పి.ఆర్.రాజ్‌కమల్, పి.వినోద్‌కుమార్ తెలియజేశారు.

వరద బాధితులకు ఉచిత సేవలు



మాట్లాడుతున్న అబ్దుల్ జమీల్ ఖాద్రి. పక్కన సంఘ ప్రతినిధులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పిలుపు మేరకు వరద ముంపు ప్రాంతాల్లో పాడైపోయిన ఫ్రిడ్జ్‌లు, వాషింగ్‌మెషిన్లకు ఉచితంగా మరమ్మతులు చేయనున్నట్లు ఏపీ రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ టెక్నీషియన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పేర్కొంది. బుధవారం గాంధీనగర్‌లోని సంఘ కార్యాలయంలో అధ్యక్షుడు అబ్దుల్ జమీల్ ఖాద్రి విలేకర్లతో మాట్లాడారు. ప్రజల నుంచి ఫిర్యాదు అందగానే ఇంటికి వెళ్లి మరమ్మతులు చేస్తామని తెలిపారు. వరద ముంపు ప్రాంతాల్లో అనేక స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి సహాయక చర్యలు చేపట్టాయని గుర్తు చేశారు. తమ వంతు బాధ్యతగా ఉచితంగా సేవలు అందించాలని నిర్ణయించామని వివరించారు. విడిభాగాలకు 50 శాతం రాయితీతో ఇవ్వనున్నారు. ప్రభుత్వం ఏ పిలుపు ఇచ్చినా సంఘం తరఫున సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఖాద్రి తెలిపారు.

అడిగితే.. దూషణే

మందుబాబుల ఆగడాలు

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే

నగరంలో నడిరోడ్డుపై కొందరు మద్యం తాగుతూ పాదచారులు, వాహన చోదకులను బెంబేలెత్తిస్తున్నారు. దుకాణాల్లో కొనుగోలు చేసి.. ఆ పక్కనే తాగేస్తున్నారు. రోడ్డు మీద నడిచి వెళుతున్న మహిళలు, పిల్లలపైనే కాకుండా ప్రశ్నించిన పురుషులనూ దుర్భాషలాడుతున్నారు. నగరంలోని ముఖ్యమైన ప్రాంతాల్లోని మద్యం దుకాణాల వద్ద ఈ పరిస్థితి నెలకొంది.

గవర్నర్‌పేటలో...

గవర్నర్‌పేట దుర్గయ్యవీధి, పెద్దిబొట్ల వారి వీధుల్లో రెండు మద్యం దుకాణాలు ఉన్నాయి. వీటికి సమీపంలోనే ఇళ్ల గుమ్మాల మీద కూర్చుని మందుబాబులు మద్యం తాగుతున్నారు. చిల్లర కొట్టులో ప్లాస్టిక్ గ్లాసులు, వాటర్ ప్యాకెట్లు కొనుగోలు చేసి బహిరంగంగా సేవిస్తున్నారు.



దుర్గయ్యవీధిలో ఇలా..

స్థానికులు ప్రశ్నిస్తే.. ఎదురు తిరిగి దుర్భాషలాడుతున్నారు. పెద్దిబొట్ల వారి వీధిలోని దుకాణం మెట్లపైనే తాగుతున్నారు. పరిసరాల్లో ప్లాస్టిక్ గ్లాసులు, వాటర్ ప్యాకెట్లతో నిండిపోతోంది.

సాంబమూర్తి రోడ్డులో..

దుర్గాపురం సాంబమూర్తిరోడ్డులో మద్యం దుకాణం ఉంది. ఇక్కడ మద్యం కొనుగోలు చేసిన వారు.. దానికి ఎదురుగా ఉన్న చెట్ల కింద, గోడపై కూర్చుని తాగుతున్నారు. గతంలో సత్యనారాయణపురం పోలీసులు హెచ్చరికలు జారీ చేయటంతో కొంత తగ్గింది. మళ్లీ షరా మామూలే అన్నట్లు ఉంది పరిస్థితి. పోలీసులు వచ్చినపుడు ఏమీ తెలియనట్లు జారుకుంటున్నారు. ఇలా రోడ్డుపైనే మద్యం తాగుతున్న వారిని పోలీసులు కట్టడి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

స్వచ్ఛంద సేవ

అజిత్‌సింగ్‌నగర్ (మధురానగర్), న్యూస్‌టుడే : బుడమేరు వరదల్లో నష్టపోయిన వారిని ఆదుకునేందుకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు వస్తున్నాయి. అజిత్‌సింగ్‌నగర్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ అభ్యుదయ సేవాసమితి ప్రతినిధులు అరవిందు, అగస్టీన్, విజేత తదితరుల ఆధ్వర్యంలో పిల్లలకు పుస్తకాలు అందించారు. కారుణ్య హెల్పింగ్ హ్యాండ్స్ గడ్డం విజయరాజు ఆధ్వర్యంలో రాజీవ్‌నగర్, న్యూఆర్ఆర్‌పేటల్లో ఇంటింటికి వెళ్లి ఒక్కో కుటుంబానికి రూ.500 నగదు, రూ.1000ల విలువైన నిత్యావసరాలు అందించారు.



పుస్తకాలతో సమితి ప్రతినిధులు



నగదు, నిత్యావసరాలు అందిస్తున్న విజయరాజు తదితరులు

'ఉప ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి'

గాంధీనగర్, న్యూస్‌టుడే : సనాతన ధర్మం పేరుతో హిందువులు, క్రైస్తవులు, ముస్లింల మధ్య చిచ్చుపెడుతున్న ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ తన పదవికి రాజీనామా చేయాలని జైభీమ్ రావు భారత్ పార్టీ వ్యవస్థాపకుడు జడ శ్రావణ్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విజయవాడలో విలేకరులతో మాట్లాడారు. కాకినాడలో ఒక దళిత డాక్టర్‌పై జనసేన పార్టీ ఎమ్మెల్యే దాడి చేస్తే ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. వరద బాధితుల దగ్గరకు వెళ్లేందుకు సమయం లేని పవన్ కల్యాణ్.. తిరుమల లడ్డూ విషయంలో రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. తితిదే రాజకీయ పునరావాసంగా మారిందన్నారు. దళితుల పథకాలను ఎందుకు పునరుద్ధరించడం లేదని ఆయన ప్రశ్నించారు.

కంప్యూటర్ రంగంలో సమగ్రాభివృద్ధికి తోడ్పాటు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే : నూతన సాంకేతికతలను అందిపుచ్చుకొని సమగ్ర అభివృద్ధికి పాటుపడాలని కంప్యూటర్ రంగ నిపుణుడు గురుప్రసాద్ అన్నారు. ఆంధ్రా లయోల ఇంజినీరింగ్ కళాశాల ఐటీ, సీఎస్ఈ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో 'బీట్ ఫర్ బిజినెస్ ఇంటెలిజెన్స్' అంశంపై మూడు రోజుల కార్యశాల బుధవారంతో ముగిసింది. కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ సేవలు, యాప్‌లు, క్లౌడ్ ఆధారిత దత్తాంశ సేకరణలు, వాటిని దృశ్యమాలికలో విపులీకరించారు. కళాశాల ఐక్యూఏసీ సమన్వయకర్త సిస్టర్ క్యాండీ డికొజా, ఐటీ విభాగాధిపతి వి.విద్యా సాగర్, సీఎస్ఈ విభాగాధిపతి ఎల్.కన్యాకుమారి పర్యవేక్షించారు.



గురుప్రసాద్‌ను సన్మానిస్తున్న సిస్టర్ క్యాండీ తదితరులు

రూ.లక్ష జమ చేయండి

పిటిషనర్‌కు హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: విజయవాడ గుణదల పరిధిలోని కార్మెల్‌నగర్‌లో ఓ అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్లకు నిబంధనలకు విరుద్ధంగా ఆక్యుపెన్సీ ధ్రువపత్రం ఇచ్చారని, బాధ్యులైన విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ పిల్ దాఖలు చేసిన పిటిషనర్‌ను రిజిస్ట్రీ వద్ద రూ.లక్ష జమచేయాలని హైకోర్టు ఆదేశించింది. పిల్ దాఖలు చేయడం వెనుక సదుద్దేశం ఉందా? లేదా? అనే విషయాన్ని తేల్చేందుకు ముందుగా రూ.లక్ష జమకు ఆదేశిస్తున్నట్లు వెల్లడించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం బుధవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీచేసింది.

★ గుణదల పరిధిలోని కార్మెల్‌నగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన 90 ఫ్లాట్లకు ఆక్యుపెన్సీ ధ్రువపత్రం ఇచ్చిన విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏపీ యునైటెడ్ ఫోరం ఫర్ ఆర్‌టీఐ క్యాంపెయిన్ అధ్యక్షుడు ఎన్.సత్యనారాయణ హైకోర్టులో పిల్ వేశారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. వ్యవసాయ భూమిని కన్వర్షన్ చేయకుండా ఫ్లాట్లు నిర్మించారన్నారు. అన్ని అనుమతులు ఉన్నాయా లేవా అనే విషయాన్ని పరిశీలించకుండా అధికారులు ఆక్యుపెన్సీ ధ్రువపత్రం ఇచ్చారన్నారు. బిల్డర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. నిబంధనల మేరకు అనుమతులు పొందామన్నారు. పిటిషనర్ సతీమణి ఫ్లాట్ కొనుగోలు చేసేందుకు ప్రయత్నించారన్నారు. విక్రయించకపోవడంతో పిల్ వేశారని ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. దీంతో పిటిషనర్‌ను రూ.లక్ష జమచేయాలని ధర్మాసనం ఆదేశించింది. విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.

సాఫ్ట్‌బాల్ జిల్లా జట్టు ఎంపిక



ఎంపికైన క్రీడాకారులతో రవికాంత, కమిటీ సభ్యులు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : స్థానిక పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జిల్లా స్కూల్ గేమ్స్ అండర్-19 బాలబాలికల సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్ జట్ల ఎంపిక పోటీలు బుధవారం జరిగాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. పోటీల్లో సుమారు వంద మంది క్రీడాకారులు తలపడ్డారు. వారిలో ప్రతిభగల క్రీడాకారులను ఎంపిక చేశామని జిల్లా స్కూల్ గేమ్స్ అండర్-19 కార్యనిర్వాహక కార్యదర్శి వి.రవికాంత తెలిపారు. ఎంపిక కమిటీ సభ్యులుగా కైలా కిషోర్ (సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కృష్ణారావుపాలెం), వై.శ్యామల (సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కుంటముక్కల), రాయన సురేష్ (సాఫ్ట్‌బాల్ కోచ్, విజయవాడ), కె.మార్కండేయులు (పీడీ, పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల)లు వ్యవహరించగా.. సీనియర్ పీడీ కేవీ నారాయణరావు పర్యవేక్షించారు. ఎంపికైన జిల్లా సాఫ్ట్‌బాల్ బాలబాలికల జట్లు వచ్చే నెల 2 నుంచి 4వ తేదీ వరకు పెదవేగిలోని రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో తలపడతాయన్నారు. రాష్ట్ర బేస్‌బాల్ పోటీల వేదిక, తేదీలు ఖరారు కాలేదన్నారు.

విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై పోరాటం

గాంధీనగర్, న్యూస్‌టుడే : విశాఖ ఉక్కు కర్మాగారాన్ని అమ్ముకోవడానికి తిరుమల లడ్డూ వివాదాన్ని తెరపైకి తీసుకొచ్చారని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కె.ఎ.పాల్ విమర్శించారు. బుధవారం ఆయన గాంధీనగర్‌లోని ఓ హోటల్‌లో విలేకరులతో మాట్లాడారు. స్టీల్ ప్లాంట్‌పై తాను కోర్టులో పోరాడుతున్నానని చెప్పారు. విలువైన భూములను కార్పొరేట్ సంస్థలకు కారుచౌకగా కట్టబెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రత్యేక హోదాపై అన్ని పార్టీలు వెనుకడుగు వేశాయన్నారు. తిరుపతిని యూనియన్ టెరిటరీగా చేయాలని ఆయన కోరారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అగ్రస్థానం సాధిద్దాం

విజయవాడ నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగరాన్ని స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అగ్రస్థానంలో నిలిపేందుకు అధికారులు, ఉద్యోగులు ప్రత్యేక కృషి చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ కోరారు. మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అర్బన్ అఫైర్సు ఆధ్వర్యంలో బుధవారం ప్రధాన కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ శాఖ సంయుక్త కార్యదర్శి రూప మిశ్రా అధికారులకు పలు సూచనలు చేశారు. స్థానిక సంస్థలు స్వచ్ఛ సర్వేక్షణ్, స్వచ్ఛతే సేవ కార్యక్రమాల కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలు, అనుసరించాల్సిన విధానాన్ని వివరించారు. కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నగరాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పలు విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

చాట్రాయి, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తున్న నిందితుడిని అరెస్టు చేసినట్లు నూజివీడు గ్రామీణ సీఐ కె.రామకృష్ణ తెలిపారు. చాట్రాయి పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఏలూరు జిల్లా చాట్రాయి మండలం పోలవరం గ్రామానికి చెందిన కోట రవి ఇంటి వద్ద పలు ద్విచక్ర వాహనాలు ఉన్నట్లు సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి తనిఖీ చేశామన్నారు. అక్కడ 12 ద్విచక్ర వాహనాలు, ఒక మేకపోతును గుర్తించామన్నారు. దానిపై రవిని విచారించగా.. ఏలూరు, ఎన్టీఆర్ జిల్లాల పరిధిలో చోరీలు చేసినట్లు తెలిసిందన్నారు. తిరువూరు, ఏలూరు, చాట్రాయి పరిధిలోని వాహనాలుగా వాటిని గుర్తించామన్నారు. అనంతరం నిందితుడిని పట్టుకోవడంతో ప్రతిభ చూపిన ఎస్సై డి.రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ విజయభాస్కర్, కానిస్టేబుళ్లు విటి.విష్ణుకుమార్, కె.గిరిబాబులను అభినందిస్తూ పురస్కారాలను సీఐ అందించారు.

ఫుట్‌బాల్ జట్టులో స్థానం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : నగరంలోని ఎస్టీవీఆర్ పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ (ఎస్‌జీఎఫ్) ఫుట్‌బాల్ పోటీలకు అర్హత సాధించారని ప్రధానోపాధ్యాయిని ఎం.సూర్యప్రభ తెలిపారు. ఇటీవల గన్నవరంలో అండర్-14, 17 బాలబాలికల జిల్లా ఫుట్‌బాల్ జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారు. ఇందులో సంకిలి కుమార్ సాయి, కురిటి వర్షినిలు ఎంపికయ్యారు. ఐజీఎంసీ స్టేడియంలో నిర్వహించిన అండర్-19 బాలికల జిల్లా జట్టులో బెజ్జిపోరపు కృష్ణవేణి, తుంగం నాగ తనిష్క, రాయలపాటి చరణ్య దీక్షిత, సంచన రాజేశ్వరిలు స్థానం సాధించినట్లు వివరించారు. వీరంతా త్వరలో నిర్వహించబోయే రాష్ట్ర పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. బుధవారం వారిని ఉపాధ్యాయులు అభినందించారు. ఉపాధ్యాయిని కొయ్యలమూరి రాణి, పీడీ జలసూత్రం వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారులతో రాణి, సూర్యప్రభ, వెంకట్రావు

కళతప్పి.. తుప్పుపట్టి..!



తుప్పు పట్టిన మనిషి బొమ్మ


తలలేని కోడి బొమ్మ

పాడైపోయిన ఇనుప తుక్కుతో అందమైన కళాకృతులను తీర్చిదిద్దారు. కానీ వాటి నిర్వహణను గత వైకాపా ప్రభుత్వం గాలికి వదిలేయడంతో రంగులు లేక తుప్పు పట్టి కళావిహీనంగా మారాయి. కోడి బొమ్మకు తలకాయ లేక..రంగులు మార్చే ఊసరవెల్లి సైతం వెలవెలబోతూ కనిపిస్తోంది. మరోవైపు సిటీ బస్టాండ్ దగ్గర పోలీసు కంట్రోల్ పాయింట్ కూడలిలో ఏర్పాటు చేసిన ఉద్యానవనంలో ఇనుప తుక్కుతో చేసిన కళాకృతులు రంగులతో ఎంత అందంగా కనిపిస్తున్నాయో చూడండి. కానీ రామవరప్పాడు రింగ్ నుంచి మహానాడు కూడలి వరకూ ఉన్న ఉద్యానవనం మాత్రం వెలవెలబోతోంది.

- ఈనాడు, అమరావతి


రంగులు లేని ఊసరవెల్లి..


పులి ఇలా..


పోలీసు కంట్రోల్ పాయింట్ దగ్గర పార్కులో రంగులతో కళకళలాడుతున్న బొమ్మలు..

శుభాకాంక్షల వెల్లువ


కొనకళ్ల నారాయణకు మొక్క ఇస్తున్న రాష్ట్ర నాయకులు

విజయవాడ బస్‌స్టేషన్, న్యూస్‌టుడే: ఏపీఎస్‌ఆర్టీసీ నూతన ఛైర్మన్‌గా నియమితులైన కొనకళ్ల నారాయణను బుధవారం సచివాలయంలో కార్మిక పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్వీ శేషగిరి, ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావు, కోశాధికారి సురేంద్ర మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు ఆర్టీసీ కార్మిక పరిషత్ జిల్లా కార్యదర్శి వై.రమేష్ తెలిపారు.


సీఎం కార్యక్రమం..
ఆకస్మికంగా వైద్యుల రాక
☛ ఎన్టీఆర్ కలెక్టరేట్ వద్ద ఉత్కంఠ


మ్యూజియం రోడ్డులో బైఠాయించిన ప్రభుత్వ వైద్యులు

విజయవాడ (గవర్నర్‌పేట), న్యూస్‌టుడే : ఎన్టీఆర్ కలెక్టరేట్‌లో బుధవారం ఉదయం.. వరద బాధితులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఇతర మంత్రులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సమయంలో.. ఒక్కసారిగా ప్రభుత్వ వైద్యులు అధిక సంఖ్యలో కలెక్టరేట్ వద్దకు తరలిరావడంతో ఉత్కంఠ నెలకొంది. పోలీసులు కంగుతిన్నారు. బారికేడ్లు అడ్డుపెట్టి వారిని అడ్డుకున్నారు. పీజీ కోర్సుల ప్రవేశాల్లో తాము ఎదుర్కొంటున్న సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి వివరిస్తామని వైద్యులు పేర్కొన్నారు. రోడ్డుపై బైఠాయించి ముఖ్యమంత్రి గారు... మా సమస్యలు చూడండి' అనే ప్లకార్డులు ప్రదర్శించారు. పలువురు వైద్యులు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న తమకు పీజీ కోర్సుల్లో ప్రవేశానికి గతంలో 30 శాతం రిజర్వేషన్ ఉండేదని చెప్పారు. ఇపుడు దీన్ని తగ్గించారని వాపోయారు. 19 రకాల స్పెషలైజేషన్ కోర్సుల ప్రవేశానికి ప్రాధాన్యం ఇచ్చేవారని.. ఇపుడు వాటిని అయిదింటికి కుదించారన్నారు. గతంలో 5 సంవత్సరాలు పాటు ప్రభుత్వ వైద్యశాలల్లో పని చేస్తామని బాండ్ ఇచ్చేవారమని.. ఇపుడు దాన్ని పదేళ్లకు పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. బాండ్ నిబంధనలు ఉల్లంఘిస్తే రూ.25లక్షలు పెనాల్టీ కట్టేవారమని, ఇపుడు దాన్ని రూ.50లక్షలకు పెంచారని పేర్కొన్నారు. గతంలో ఉన్న నిబంధనలు మార్చి తమకు అన్యాయం చేస్తున్నారని వాపోయారు. వీటిని పరిష్కరించాలని నినాదాలు చేశారు. పోలీసులు.. కొంత మంది నిరసనకారులను ముఖ్యమంత్రి వద్దకు తీసుకువెళ్లగా.. సమస్యలను సీఎంకు వివరించారు. వాటిని పరిశీలించి తగిన నిర్ణయం తీసుకుంటామని చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారని ప్రభుత్వ వైద్యాధికారుల ప్రతినిధులు వెల్లడించారు.

చంద్రబాబు నిర్ణయమే శిరోధార్యం

విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని


వీరవల్లి యూనిట్‌లో సమావేశమైన పాలకవర్గ సభ్యులు

హనుమాన్ జంక్షన్, న్యూస్‌టుడే : విజయ డెయిరీ ఛైర్మన్‌గా తాను కొనసాగాలా, వద్దా అనే విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయమే తనకు శిరోధార్యమని డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు అన్నారు. బుధవారం కృష్ణా జిల్లా వీరవల్లి యూనిట్‌లో పాలకవర్గ సభ్యుల అత్యవసర సమావేశం జరిగింది. అనంతరం చలసాని విలేకరులతో మాట్లాడారు. తనను రాజీనామా చేయాల్సిందిగా పార్టీ పెద్దల నుంచి సమాచారం వచ్చిన విషయం వాస్తవమేనని చెప్పారు. 2019లో చంద్రబాబు కారణంగానే తనకు ఛైర్మన్ పదవి వచ్చిందని, ఆయనకు వ్యతిరేకంగా ఎప్పుడూ వ్యవహరించలేదన్నారు. తాజా పరిణామాల్లోనూ ఆయన మాటే తనకు శిరోధార్యమని పేర్కొన్నారు. అయిదేళ్ల నాలుగు నెలలు ఛైర్మన్‌గా ఉన్న తాను సంస్థ అభివృద్ధికి శ్రమించానని, ఉమ్మడి జిల్లాలో ఉన్న పాడి రైతులందరికీ ఈ విషయం తెలుసు అన్నారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ కొత్త ఫ్యాక్టరీ నిర్మించామని, ఇటీవల వరదల్లో పాత ఫ్యాక్టరీ మునిగిపోతే ఇదే ఆపద్బాంధవిగా నిలిచిందన్నారు. తెదేపా ఆవిర్భావం నుంచి తాను పార్టీలో క్రియాశీలకంగా ఉన్నానన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఆ పార్టీకి చెందిన ఎవరితోనూ తాను అంట కాగలేదని, రాజకీయాలకతీతంగా విజయ డెయిరీ నడుస్తున్నందునే తాను ప్రత్యక్షంగా తెదేపా తరపున రాజకీయాల్లో క్రియాశీలకంగా వ్యవహరించలేదన్నారు. డైరెక్టర్లంతా చంద్రబాబుని కలిసిన తర్వాతే నిర్ణయం తీసుకుందామని చెప్పారని, ఆ మేరకే తన కార్యాచరణ ఉంటుందని తెలిపారు.


✤ సీఎంతో భేటీకి నిర్ణయం

పార్టీ ఆదేశాల నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం వీరవల్లి యూనిట్‌లో పాలకవర్గ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఛైర్మన్‌తో పాటు, మాజీ ఎమ్మెల్యే, డైరెక్టర్లలో ఒకరైన దాసరి బాలవర్ధనరావు, మరో పది మంది డైరెక్టర్లు హాజరయ్యారు. ముగ్గురు మాత్రం పలు కారణాలతో గైర్హాజరయ్యారు. తనను రాజీనామా చేయాల్సిందిగా పార్టీ నుంచి వచ్చిన ఆదేశాలను చలసాని డైరెక్టర్లకు వివరించారు. దీనిపై కొద్దిసేపు చర్చ జరిపారు. ఒక దశలో సమావేశం నుంచి బయటకు వచ్చిన చలసాని తాను రాజీనామా చేసేస్తానని, మీడియాను పిలవాలంటూ భావోద్వేగానికి గురయ్యారు. సముదాయించిన సభ్యులు తొందరపాటు నిర్ణయం వద్దని, అందరం కలిసి సీఎం చంద్రబాబుని కలిసి మాట్లాడి, ఆ తర్వాత నిర్ణయం తీసుకుందామని సర్ది చెప్పారు.

✤ బోనస్ ప్రకటన

దసరా పండగ సందర్భంగా ఏటా మాదిరిగానే ఉద్యోగులు, పాల సంఘాల కార్యదర్శులకు విజయ డెయిరీ తరపున బోనస్ ప్రకటించారు. ఉద్యోగులకు రూ.5.30 కోట్లు, పాల సంఘాల కార్యదర్శులకు రూ.1.32 కోట్లు చొప్పున ఇవ్వాలని నిర్ణయించినట్లు ఛైర్మన్ ప్రకటించారు.

పలు రైళ్లు పాక్షికంగా రద్దు.. దారి మళ్లింపు



విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: విజయవాడ డివిజన్‌లో నిర్వహణ పనుల దృష్ట్యా పలు రైళ్లను పాక్షికంగా రద్దు చేయడంతో పాటు దారి మళ్లిస్తున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

✤ పాక్షికంగా రద్దయినవి: (రామవరప్పాడు-విజయవాడ) ఈ నెల 30వ తేదీ నుంచి అక్టోబరు 27 వరకు 07896 మచిలీపట్నం-విజయవాడ, 07769 విజయవాడ-మచిలీపట్నం, 07863 నర్సాపూర్-విజయవాడ, 07866 విజయవాడ-మచిలీపట్నం, 0770 మచిలీపట్నం-విజయవాడ, 07283 విజయవాడ-భీమవరం జంక్షన్, 07870 మచిలీపట్నం-విజయవాడ, 07861 విజయవాడ-నర్సాపూర్.

✤ దారి మళ్లించిన రైళ్లు: (వయా విజయవాడ, గుడివాడ, నిడదవోలు మీదుగా) 22643 ఎర్నాకుళం, పాట్నా (ఈ నెల 30, అక్టోబరు 7, 14, 21 తేదీల్లో), 12756 భావనగర్-కాకినాడ పోర్ట్ (అక్టోబరు 6, 12, 19, 26 తేదీల్లో), 12509 బెంగళూరు-భువనేశ్వర్ (అక్టోబరు 2, 4, 9, 11, 16, 18, 23, 25), 11019 ఛత్రపతి శివాజీ టెర్మినల్-భువనేశ్వర్ (ఈనెల 30, అక్టోబరు 2, 4, 5, 7, 9, 11, 12, 14, 16, 18, 19, 21, 23, 25, 26), 13351 ధన్‌బాద్-అల్లపూజ (ఈ నెల 30 నుంచి అక్టోబరు 27వరకు), 18111 టాటా-యశ్వంత్‌పూర్ (అక్టోబరు 3, 10, 17, 24 తేదీల్లో) దారి మళ్లించినట్లు తెలిపారు.

ప్రతిష్ఠాత్మకంగా దసరా ఉత్సవాలు


అధికారులతో చర్చిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, కామినేని శ్రీనివాస్

ఇంద్రకీలాద్రి న్యూస్‌టుడే: దసరా ఉత్సవాలను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని ఎమ్మెల్యే సుజనాచౌదరి అన్నారు. తాడిగడపలోని ఎమ్మెల్యే కార్యాలయంలో దసరా ఏర్పాట్లపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో బుధవారం నిర్వహించిన సమావేశంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, గద్దె రామ్మోహన్‌రావులతో కలిసి చర్చించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ.. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత నిర్వహిస్తున్న దసరా ఉత్సవాలు భక్తుల మదిలో నిలిచే విధంగా ఏర్పాట్లు ఉండాలన్నారు. భక్తులకు తాగునీరు, ప్రసాదాలు, దర్శనం విషయాల్లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. రాష్ట్రం నలుమూలల నుంచి వేలాది భక్తులు, ప్రముఖులు అమ్మవారి దర్శనానికి వస్తారని తెలిపారు. భద్రత, పారిశుద్ధ్యం, పార్కింగ్ తదితర విషయాల్లో అలసత్వం వద్దని పేర్కొన్నారు. ప్రసాదం తయారీలో పరిశుభ్రత, నాణ్యత ఉండాలని సూచించారు. డీసీపీ హరికృష్ణ, ఏడీసీపీ రామకృష్ణ, పశ్చిమ ఏసీపీ దుర్గారావు, దుర్గగుడి ఈఈలు కోటేశ్వరరావు రమాదేవి, వైకుంఠరావు పాల్గొన్నారు.

29న టెట్ హిందీ మోడల్ పరీక్ష

సీతారాంపురం, న్యూస్‌టుడే : నగరంలోని హిందీ సేవాసదన్ ఆధ్వర్యంలో ఈ నెల 29వ తేదీన ఏపీ టెట్ హిందీ ఆన్‌లైన్ మోడల్ పరీక్ష నిర్వహిస్తున్నామని ప్రధాన కార్యదర్శి ఎస్.గైబువల్లి తెలిపారు. హిందీ సేవాసదన్ యాప్‌లో మధ్యాహ్నం 2 నుంచి 4.30 గంటల వరకు రాష్ట్ర స్థాయిలో పరీక్ష నిర్వహిస్తామన్నారు. మరిన్ని వివరాలకు 95813 86150, 95536 77119 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

డీసీపీ క్రైమ్స్‌గా తిరుమలేశ్వరరెడ్డి

విజయవాడ నేరవార్తలు, న్యూస్‌టుడే : రాష్ట్రంలో పలువురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా వెయిటింగ్‌లో ఉన్న కె.తిరుమలేశ్వరరెడ్డిని ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్‌లో డీసీపీ క్రైమ్స్‌గా నియమించారు.

తిరుమల ప్రక్షాళన అత్యవసరం

✤ రౌండ్ టేబుల్ సమావేశంలో స్వామీజీలు



సమావేశంలో కమలానంద భారతీ స్వామి, శివస్వామి, మాతాజీ శివచైతన్య, హాజరత్తయ్య గుప్తా, భక్తిచైతన్యానంద స్వామి, సీతారామాంజనేయస్వామి, సత్యానందయోగి తదితరులు

విజయవాడ(గాంధీనగర్), న్యూస్‌టుడే : పవిత్ర తిరుమలను సమూలంగా ప్రక్షాళన చేయాలని స్వామీజీలు డిమాండ్ చేశారు. లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి ఘటనపై విచారణ జరపాలని కోరారు. బుధవారం హిందూ ఐకాస ఆధ్వర్యంలో విజయవాడలోని ఓ హోటల్‌లో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. తాళ్లాయపాలెం శైవక్షేత్రం పీఠాధిపతి శివస్వామి మాట్లాడుతూ.. తితిదే ఆధ్వర్యంలో గోశాల ఏర్పాటు చేసి, స్వచ్ఛమైన నెయ్యిని పవిత్ర లడ్డూ తయారీకి వాడాలని కోరారు. తితిదేతోపాటు ఇతర దేవస్థానాల కమిటీల సభ్యులుగా పరిపూర్ణ హిందువులను మాత్రమే నియమించాలని సూచించారు. సనాతన బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తిరుపతి, తిరుమలలో అన్యమత, ఆక్రమిత కట్టడాలను తొలగించాలని డిమాండ్ చేశారు. ధర్మపరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో అక్టోబరు 6వ తేదీన హైదరాబాద్‌లో దాదాపు రెండు వేల మందితో సదస్సు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఆధ్యాత్మికవేత్త వేముల హజరత్తయ్య గుప్తా మాట్లాడుతూ.. విశ్వాంతరాలలోని సర్వజనులు వేంకటేశ్వరస్వామి కృపా కటాక్షానికి.. స్వామి ప్రసాదం అయిన లడ్డూని మహాప్రసాదంగా స్వీకరిస్తున్నారని చెప్పారు. అలాంటి ప్రసాదాన్ని కలుషితం చేయడం క్షమించరాని నేరమన్నారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సిట్ పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. భువనేశ్వరీ మఠం పీఠాధిపతి కమలానంద భారతీ స్వామి మాట్లాడుతూ.. దేవాలయ ఆస్తులు ఆక్రమణకు గురికాకుండా కమిటీలను నియంచాలని సూచించారు. ఏ దేవాలయానికి ఎన్ని ఆస్తులు ఉన్నాయి? అవి ఎక్కడెక్కడ ఉన్నాయో.. ఆన్‌లైన్‌లో ప్రజలముందుంచాలని కోరారు. తిరుమల లడ్డూ కల్తీ ఘటనపై సకాలంలో స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లను స్వామీజీలు అభినందించారు. ఈ కార్యక్రమంలో చైతన్య తపోవన్ మాతాజీ శివచైతన్య, సత్యానందయోగి, భక్తి చైతన్యానంద స్వామి, సుందర్ మొంగళ్, లంకా సీతారామాంజనేయస్వామి, శివాజీ, కె.దిలీప్ కుమార్, పి.మురళీకృష్ణ, రమేష్, త్రిమూర్తులు, ప్రభాకర్, భగవాన్ తదితరులు పాల్గొన్నారు.

'డోర్ డెలివరీ పేరుతో నల్ల బజారుకు తరలింపు'


మాట్లాడుతున్న బిశ్వంబర్ బసు. పక్కన సంఘ నాయకులు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో డోర్ డెలివరీ పేరుతో బ్లాక్ మార్కెట్టుకు రేషన్ తరలించారని రేషన్ డీలర్ల సమాఖ్య జాతీయ ప్రధాన కార్యదర్శి బిస్వంబర్ బసు అన్నారు. రేషన్ డీలర్ల సమస్యలపై తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 'ఎండీయూ వాహనాల పేరుతో ప్రజాధనాన్ని గత ప్రభుత్వం రూ.కోట్లలో వృథా చేసిందన్నారు. రేషను డీలర్ల సమస్యలపై తెలంగాణ, దిల్లీ, పశ్చిమ బెంగాల్‌లో తమ సమాఖ్య పోరాటం చేసి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేసిందన్నారు. ఏపీలో సైతం డీలర్ల సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా ఉన్నారని' పేర్కొన్నారు. తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యులు తొండపు జనార్దన్ మాట్లాడుతూ.. పేదలకు పట్టెడు అన్నం పెట్టేందుకు రేషన్ విధానాన్ని తీసుకు వచ్చింది తెదేపా వ్యవస్థాపకులు ఎన్టీఆర్ అని.. ఆయన కలలు సాకారం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు రేషన్ విధానంలో అనేక సంస్కరణలు తీసుకు వచ్చారన్నారు. ఎమ్మెల్సీ శ్రీకాంత్ మాట్లాడుతూ.. రేషన్ డీలర్ల సమస్యలను చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. రేషన్ డీలర్ల సమాఖ్య ఆంధ్రా, తెలంగాణ అధ్యక్షులు లీలా మాధవరావు, రాజు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు వెంకటరమణ, వెంకటరామిరెడ్డి, నరసింహారావు, నాని పాల్గొన్నారు.

హోరా.. హోరీగా ఫుట్‌బాల్

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే : రాష్ట్ర స్థాయి సీనియర్ మహిళా ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో పలు జట్లు హోరా.. హోరీగా తలపడ్డాయి. కానూరులోని అనుమోలు ప్రభాకర్ మైదానంలో బుధవారం జరిగిన మ్యాచ్‌ల్లో క్రీడాకారిణులు ఉత్సాహంగా తలపడ్డారు. పూల్ 'ఎ'లో అనంతపురం, పూల్ 'బి'లో శ్రీసత్యసాయి, పూల్ 'సి'లో కడప, పూల్ 'డి'లో కర్నూలు జట్లు విజేతగా నిలిచి సెమీ ఫైనల్స్‌లో ప్రవేశించాయి. మధ్యాహ్నం జరిగిన తొలి సెమీ ఫైనల్స్ మ్యాచ్‌లో అనంతపురం జట్టు 3-0 గోల్స్ తేడాతో కడప జట్టుపై విజయం సాధించి ఫైనల్ బెర్త్ ఖరారు చేసుకుంది. చివరి రోజైన గురువారం రెండో సెమీస్‌లో శ్రీసత్యసాయి, కర్నూలు జట్లు తలపడనున్నాయి. అనంతరం మూడో స్థానం కోసం, ఫైనల్ మ్యాచ్‌లు జరుగుతాయని ఎన్టీఆర్ జిల్లా ఫుట్‌బాల్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు వై.శేషగిరిరావు, బి.చక్రవర్తి తెలిపారు.


మ్యాచ్‌లో తలపడుతున్న కర్నూలు, ఎన్టీఆర్ జిల్లాల క్రీడాకారిణులు

సర్పంచి భార్య ఆత్మహత్యాయత్నం


బాధితురాలు కవితను విజయవాడ తరలిస్తున్న కుటుంబ సభ్యులు

తిరువూరు, న్యూస్‌టుడే: తన పట్ల ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు చేసిన అసభ్యపదజాలం కారణంగానే తన భార్య కవిత నిద్రమాత్రలు మింగిందని మండలంలోని చిట్టేల తెదేపా సర్పంచి తుమ్మలపల్లి శ్రీనివాసరావు ఆరోపించారు. స్థానిక ఆస్పత్రి వద్ద బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. మంగళవారం స్థానిక రాజస్థాన్ సెంటర్‌లోని అడ్డాకూలీ వద్ద భవన నిర్మాణ కార్మికుల సమస్యలు తెలుసుకోవడానికి వచ్చిన ఎమ్మెల్యే పరుషపదజాలంతో హెచ్చరించడంతో ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలు జీర్ణించుకోలేని నా భార్య ఆత్మహత్యకు ప్రయత్నించిందన్నారు. తిరువూరులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించామని..పరిస్థితి విషమంగా ఉండడంతో విజయవాడ తరలించామని వాపోయారు. ఇంతే కాక బెదిరింపులకు పాల్పడ్డారని..బుధవారం 20 మంది రౌడీలతో చిట్టేల వచ్చిన ఆయన యువకుల ముందు దూషించడమే కాకుండా, పొలానికి వెళ్తున్న తనపై దాడికి యత్నించారని ఆరోపించారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -121 రిటైల్ ధర 143 చికెన్ విత్ స్కిన్ - 207, చికెన్ స్కిన్‌లెస్ - 236. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 137, 148 చికెన్ విత్ స్కిన్ - 250 చికెన్ స్కిన్‌లెస్ - 260.

నెక్ సూచించిన కోడిగ్రుడ్డు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 555 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.86/-.

ఖైదీలను బేషరతుగా విడుదల చేయాలి


మాట్లాడుతున్న ఆంజనేయులు. చిత్రంలో అరసవిల్లి కృష్ణ, శ్రీనివాస్, సుబ్బారావు, సురేష్‌కుమార్ తదితరులు

గాంధీనగర్, న్యూస్‌టుడే : చిలకలూరిపేట బస్సు దహనం కేసులో 32 సంవత్సరాలుగా జైల్లో ఉన్న చలపతి, విజయవర్ధన్‌లను ప్రభుత్వం బేషరతుగా విడుదల చేయాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు టి.ఆంజనేయులు కోరారు. బుధవారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. చేసిన తప్పునకు మూడు జీవిత ఖైదీలు అనుభవిస్తున్నారని.. ఇంత శిక్ష అనుభవించినా విడుదల చేయకపోవడం సరికాదన్నారు. వారిద్దరూ దళిత కుటుంబాలకు చెందిన పేదవారని, వారిలో మార్పు వచ్చిందని, విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. 1999లో పరిటాల రవిని లక్ష్యంగా చేసుకొని హైదరాబాద్‌లో మద్దెలచెరువు సూరి ఏర్పాటు చేసిన ల్యాండ్‌మైన్ పేలి 26 మంది చనిపోయారని చెప్పారు. ఆ కేసులోని నిందితులంతా పదేళ్ల జైలు శిక్ష పూర్తి చేసుకొని విడుదలయ్యారని గుర్తు చేశారు. బస్సు దహనం కేసు నిందితులు దళితులు అవ్వడం వల్లే జైల్లో మగ్గిపోవాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని వివిధ జైళ్లలో 60ఏళ్లు నిండి, 14 సంవత్సరాల జైలు శిక్ష పూర్తి చేసుకున్న ఖైదీలను విడుదల చేయాలని విరసం అధ్యక్షుడు అరసవిల్లి కృష్ణ కోరారు. దీనిపై అక్టోబరు 2న గాంధీ జయంతి సందర్భంగా గుంటూరులో బహిరంగ సభ నిర్వహించాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో న్యాయవాది పిచ్చుక శ్రీనివాస్, దుర్గం సుబ్బారావు, సురేష్‌కుమార్, రోహిత్, భరద్వాజ్ తదితరులు పాల్గొన్నారు.